THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

## OFFICIAL REPORT

Fourth Day of the Third Session of the
Andhra Pradesh Legislative Assembly

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Friday The 16th August, 1985

The House met at Half - Past Eight of the clock
(Mr. Speaker In The Chair)

## ORAL ANSWERS TO QUESTIONS

### ELECTRIFICATION OF KAZIPET - HYDERABAD RAILWAY LINE

31 —

* 13-Q— Smt. P. Manamma (Penugonda) and Sri. N. Indrasena Reddy (Malakpet) :—Will the Minister for Transport, Roads and Buildings be pleased to state.

(a) Whether it is a fact that the Central Government have dropped the proposal of clarification of Raliway line from Kaizpet to Hyderabad : and

(b) if so the reasons therefor and the steps taken by the Government to impress on the Government of India to take up the said work ?

రవాణా, రోడ్లు, భవనాల శాఖామంత్రి (శ్రీ కె. జానారెడ్డి) -

ఎ) లేదండీ.

బి) వనరులపై నిర్బంధం ఉండడంవల్ల కాజీపేట - హైదరాబాదు సెక్షనుకు తక్కువ ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. ఈ పనిని చేపట్టి, దానిని త్వరగా పూర్తి చేయవలసిందిగా కేంద్ర రైల్వేశాఖ మంత్రిగారిని కోరడం జరిగింది.

* An asterisk before the name indicates Confirmation by the member.

శ్రీమతి పి. మణెమ్మ :- దీనిని గురించి వెంటనే చర్య తీసుకొనడానికి ప్రయత్నం చేస్తారా ?

శ్రీ కె. జానారెడ్డి :- గతములో అనేకసార్లు ఈ విషయమై ముఖ్యమంత్రిగారు అనేకసార్లు లెటర్సు వ్రాయడం జరిగింది. నేను కూడా ఈ మధ్య రైల్వేశాఖా మంత్రి శ్రీ బన్సీలాల్‌గారిని కలిసి మన ఆంధ్ర రాష్ట్రంలో రైల్వే లైన్ల విషయాల గురించి ఒక మెమోరాండం సబ్‌మిట్ చేయడం జరిగింది. మెమోరాండం సబ్‌మిట్ చేయడమే కాకుండా అన్ని విషయాలు చర్చించాను. దానికి వారు వివరంగా అన్న విషయాలతోను ఉత్తరం కూడా వ్రాసారు. దీనికి ప్రయారిటీ బేసిస్ ఉంది? మీ రైల్వే లైన్లు 8 వ పంచవర్ష ప్రణాళికలో రావడం సంభవించవచ్చుననే సమాధానం ఇచ్చారు. అయినా మా ప్రయత్నాలు కొనసాగిస్తూ ఉంటామని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- ఈ హైదరాబాద్-ఖాజీపేట మధ్యలో ఉన్నటువంటి స్టేషన్సు చాలా రద్దీతో కూడిన స్టేషన్సు. హైదరాబాదు సిటీలో ఉద్యోగాలకు ఎక్కువ అవకాశాలు ఉండడం వల్ల ఖాజీపేట, మిగిలినచోట్ల నుంచి వచ్చిపోయేవారు ఎక్కువ మంది ఉంటున్నారు. బాంబే సిటీకి ఆ చుట్టుప్రక్కల నుంచి ఎలక్ట్రిక్ ట్రెయిన్సు ఉండడం వల్ల అయా చుట్టుప్రక్కల వారంతా ప్రతిరోజు వచ్చి పోవుటకు ఎంతో అవకాశం ఉన్నది. అందుచేత అదేవిధంగా హైదరాబాద్-ఖాజీపేట రైల్వే లైనును చేస్తే కొంత ఉపయోగపడుతుంది. ఇది 8 వ పంచవర్ష ప్రణాళికలో చేబట్టబడవచ్చునని కేంద్ర రైల్వే మంత్రిగారు వ్రాసినట్లు మంత్రిగారు చెబుతున్నారు. మన రాష్ట్రానికి అన్ని రకాలుగా నష్టం జరుగుతూ ఉన్నది. అటువంటప్పుడు లెటర్సు వ్రాయడంవల్ల ఏమి లాభం ? ఖాజీపేట నుంచి బెలహర్షాకు రు. 2 కోట్లు తగ్గించారు. ఆ రు. 2 కోట్లు అయినా ఇక్కడకు డైవర్టు చేయడానికి, ఈ లైనును 7 వ పంచవర్ష ప్రణాళికలో ఇన్‌క్లూడ్ చేయడానికి ఏమి చర్య తీసుకున్నారు ?

శ్రీ కె. జానారెడ్డి:- ఉత్తరాలు వ్రాసి ఊరుకుంటే ఎలాగని గౌరవసభ్యులు అంటున్నారు. ప్రజాస్వామిక పద్ధతిలో చేయవలసినవిధంగా చేస్తున్నాము. అంతకుముందునుంచి ముఖ్యమంత్రిగారు ఢిల్లీ పోయినప్పుడల్లా వారితోమాట్లాడడం మేముపోయినప్పుడల్లా వారితో మాట్లాడటంజరుగుతున్నది. ఇంకా పర్స్యూచేయడంజరుగుతున్నది. దీనికి కొన్నిరయార్డ్‌స్టిక్సు ఉన్నాయని తెలుస్తున్నది. సుమారు 15 లక్షల మిలియన్ టన్నుల ట్రాఫిక్ కలిగి ఉన్నటువంటి రూట్‌ను ముందు తీసుకొనడానికి ప్రయత్నం చేస్తారు. ఢిల్లీ టు కలకత్తా, ఢిల్లీ టు బొంబాయి మొదలైనవి తీసుకొంటున్నారు, మనది మొదటి ప్రయారిటీలో లేదు. తరువాత ప్రయారిటీలో ఉంది. 8 వ పంచవర్ష ప్రణాళికలో వీలు అవుతుంది. పూర్తిగా తీసివేయబడలేదు. ఆ కార్యక్రమం కొనసాగుతున్నదని చెప్పారు. 2 కోట్ల రూపాయలు తగ్గించారని గౌరవసభ్యులు చెప్పారు. పేపర్లలో వార్తలు చూసి వెంటనే విజయవాడనుంచి

బెలహర్షా లైను ఏదైతే ఉందో దానికి ఎలాట్‌మెంటు రు. 2 కోట్లు తగ్గించారు. ఆ రు. 2 కోట్లు ఎలోకేషన్ చేసి ఈ సంవత్సరం నుంచి పని జరిగేట్లు చూడాలని కోరాను. దానికి వారు సమాధానం ఇచ్చారు. అది గౌరవ సభ్యులు కావాలని అంటే చదివి వినిపిస్తాను.

శ్రీ ఎస్. ఇంద్రసేనారెడ్డి :- ఆ రు. 2 కోట్లు డైవర్ట్ చేయాలని అంటే ఏమి చెప్పారు ?

Sri K. Jana Reddy : "The Budget allotment for Vijayawada-Balharshah Sections not been reduced in the Ministry for Railways for the year 1985-86 by Rs. 2 crores as alleged in the Memo. In fact, only spending limit has been fixed for the current year. As such the question of allotment of additional fund of Rs. 2 crores to Kazipet-Hyderabad line does not arise. As a matter of fact, the elctrification of Kazipet-Hyderabad has been put at low priority and priority for electrification to the trunk routes, i.e.. Delhi to Bombay, Delhi to Calcutta and Delhi to Madras is given. Under these circumstances, this Section, i.e. Kazipet-Hyderabad has been referred to 8 th Five Year Plan."

ఇది సమాధానం వచ్చింది. ఈ రాష్ట్రానికి సంబంధించిన విషయాలలో కేంద్రం అశ్రద్ధ చేస్తున్నదని గౌరవసభ్యులు చెబుతున్నారు. వారు ఇచ్చిన సూచనలతో రాష్ట్ర ప్రభుత్వం ఏకీభవిస్తూ కేంద్ర ప్రభుత్వంతో ఇంకా పర్స్యూ చేయడానికి సిద్ధంగా ఉన్నది,

## Nutritious Food to Pregnant Women

32—

* 94—Q : — Sri K. Nageswara Rao (Kothagudem) :- Will the Minister for Social Welfare and Tourism be pleased to state:

(a) whether it is a fact that a new scheme han been undertaken by the State Government to provide nutritious food (eggs) to pregnant women in villages; and

(b) if so, the details of the arrangements ?

సాంఘిక సంక్షేమ, పర్యటనశాఖ మంత్రి (శ్రీమతి కె. ప్రతిభాభారతి) :-

(ఎ) గ్రామాల్లోని గర్భిణీస్త్రీలకు పోషకాహారాన్ని (గ్రుడ్లను) ఇచ్చేవి కొత్త పథకాన్ని రాష్ట్రప్రభుత్వం చేపట్టలేదు. అయితే 1984-85 సంవత్సరంలో 20 రోజుల పాటు రాష్ట్రంలో అనావృష్టికి గురిఅయిన 19 జిల్లాల్లో ఒక కొత్త పోషకాహార కార్యక్రమాన్ని అమలు జేయడం జరిగింది. ఈ పథకంక్రింద 19 జిల్లాలకుగాను నాలుగు జిల్లాలలో అంటే నిజామాబాద్, గుంటూరు, రంగారెడ్డి, నల్గొండ జిల్లాల్లో గుడ్లను సరఫరా చేశారు. మిగిలిన జిల్లాల్లో ప్రాసెసు చేసిన ఆహారం, స్థానికంగా తయారుచేసిన ఆహారం సరఫరా చేశారు.

(బి) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ కె. నాగేశ్వరరావు :- అధ్యక్షా. మంత్రిగారు సమాధానం చెబుతూ లేదని చెప్పారు. అటువంటి పథకమును చేబట్టే ఆలోచన ఉందా ?

శ్రీమతి కె. ప్రతిభాభారతి :- 1984-85లో 19 జిల్లాలలో 20 రోజులు ఈ కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగింది. ప్రత్యేకంగా కోడిగ్రుడ్లు ఇచ్చే పథకం ప్రభుత్వం దృష్టిలో లేదని మనవి చేస్తున్నాను.

## Misappropriation of Funds in Jawahar Bharathi College, Kavali

33 —

* 410-Q—Sarvasri Ch. Vidyasagar Rao (Metpalli) and A. Narendra (Himayatnagar) — Will the Minister for Education be pleased to state :

whether it is a fact that the mannagement of Jawahar Bharathi College, Kavali, Nellore District has misapporopriated huge ammounts to the tune of over Rs. 25 Lakhs, if so, the action taken by the Government ?

విద్యాశాఖా మంత్రి (శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు) :-

(ఎ, బి) కావలిలోని జవహర్ భారతి కళాశాల మేనేజిమెంటువారు నిధులను దుర్వినియోగపరుస్తున్నట్లు ఆరోపిస్తూ కొన్ని విజ్ఞప్తులు అందాయి. వాటిపై గుంటూరులోని ఉన్నత విద్యాశాఖకు చెందిన అప్పటి ప్రాంతీయ జాయింటు డైరెక్టరు విచారణ జరిపి, ప్రభుత్వానికి నివేదిక సమర్పించారు. విచారణ అధికారి, ఉన్నత విద్యాశాఖ డైరెక్టరు చేసిన సిఫారసులను ప్రభుత్వం ఆమోదించింది. ఆ కళాశాల పాలకమండలి ఆమోదం పొంది, సమాధానాలను పంపటానికిగాను ఆ కళాశాల రెక్టారు, కరస్పాండెంటుకు విచారణ

నివేదిక సంక్షిప్తులను పంపించవలసిందిగా ఉన్నతవిద్యాశాఖ డైరెక్టరును కోరడమయినది. విచారణ నివేదికపై రెక్టారు, కరస్పాండెంటు సమాధానాలను సమర్పించాడు. రెక్టారు, కరస్పాండెంటు ఇచ్చిన సమానాధాలపైన వ్యాఖ్యానిస్తూ మేనేజిమెంటు నుండి కొంత మొత్తాలు రాబట్టవలసి వుందని ఉన్నత విద్యాశాఖ డైరెక్టరు తెలియజేశారు. 1982, ఆంధ్రప్రదేశ్ విద్యాచట్టంలోని 24 (3) విభాగం క్రింద మేనేజిమెంటుపై చర్య కూడ తీసుకోవచ్చని అంటే మేనేజ్‌మెంట్ సంస్పెండు చేసి, ప్రత్యేకాధికారిని నియమించవచ్చని కూడ ఉన్నత విద్యాశాఖ డైరెక్టరు సూచించారు. ఉన్నత విద్యాశాఖ డైరెక్టరు సిఫారసులు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి.

శ్రీ సి హెచ్. విద్యాసాగరరావు :- దీనికి బాధ్యులైనవారిమీద చర్య తీసుకుంటారా ? ఎంత డబ్బు అప్రాప్రియేట్ అయింది ? పోలీసుకేసు ఏమన్నా ఫైల్ చేశారా ?

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు :- రు. 16,71,783 మిస్అప్రాప్రియేట్ అయినట్లు నిర్ధారణ అయింది. దీనిమీద తప్పకుండా చర్య తీసుకుంటాము. కరస్పాండెంట్‌ను తీసివేసి, చట్టపరంగా క్రిమినల్ సివిల్ కేసులు వేసి చర్య తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ సి హెచ్. విద్యాసాగర్‌రావు :- లీగల్‌గా క్రిమినల్‌చర్య తీసుకోకపోవడానికి కారణం ఏమిటి ?

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు :- రిపోర్టు వచ్చింది-చర్య త్వరలోనే తీసుకుంటున్నాము-వెనక్కుపోయే ప్రశ్న లేదు. లీగల్‌చర్యకు డైరక్షన్ ఇవ్వడం జరిగింది. ముందు కరస్పాండెంట్‌ను తీసివేసి స్పెషల్ ఆఫీసర్‌ను వేస్తున్నాము. సివిల్, క్రిమినల్ చర్యలు తీసుకుని డబ్బు రాబట్టడానికి చర్యలు తీసుకుంటున్నాము.

శ్రీ ఎ. నరేంద్ర :- సుమారు 16 లక్షలు మిస్అప్రొప్రియేషన్ అని మంత్రి అంటున్నారు - రు. 23,60,655 అని మాకు తెలిసింది. ఆ వివరాలుకూడా ఉన్నాయి. ఆ కమిటీలో ఉన్నవారు ఎవరెవరు ? పూర్తిగా ఎంక్వయిరీ చేయాల్సిన అవసరం ఉంది. రు. 23 లక్షలంటే సామాన్య విషయంకాదు. వాస్తవంగా ఎంత మిస్అప్రాప్రియేట్ అయింది అని తెలుసుకోవడం మంచిది - కరక్టు ఫిగర్ తేల్చాలి.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు :- రు. 25 లక్షలు మిస్అప్రాప్రియేట్ అయిందని ఫిర్యాదులు వచ్చాయి. జాయింట్ డైరక్టర్, గుంటూరు విచారణ చేశారు. అందులో రు. 15 లక్షలు అని తెలిసింది. ఎవరైనా ఇంకా సమాచారం ఇస్తే చర్య తీసుకుంటాము. ఇంకా ఫర్దర్‌గా ఉంటే, తెలిపితే ఎంక్వయిరీ చేయిస్తాను. శ్రీరామచంద్రారెడ్డి కరస్పాడెంట్ దానికి బాధ్యులు.

శ్రీ జె. వెంకయ్య (ఆలూర్) :- దీనిపై మేనేజిమెంట్ సమాధానం తీసుకున్నారా. ఆ సమాధానం ప్రభుత్వం పరిశీలించిందా ? ఒకప్పుడు డెప్యూటీ డైరక్టర్‌గా ఉన్నవారే ఇప్పుడు జాయింట్ డైరక్టర్‌గా ఉండి ఎంక్వయిరీ చేసినవారు. ఆయనవల్ల న్యాయం ఎలా జరుగుతుంది ? ఏఏ అంశాలమీద మిస్‌ప్రాప్రియేషన్ జరిగింది ? ఆ రిపోర్టు, కమిటీవారు ఇచ్చిన సమాధానాలు టేబిల్‌మీద పెడతారా ? ఆ కరస్పాండెంట్ త్యాగశీలురు, ఎవరు వేలెత్తి చూపడానికి వీలులేనటువంటి రామచంద్రారెడ్డిగారు - ఆయన డబ్బే సంస్థకు చాలా ఖర్చుపెట్టినారు. ఆయనకు మిస్‌ప్రాప్రియేషన్ చేయవలసిన అవసరం లేదు, ఎవరైనా సీట్లు రానివారు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా చేసుకుని ఎంక్వయిరీ చేయించారా ? ఆ కంప్లయింట్ వివరాలు ఏమిటి ? ఎంక్వయిరీ రిపోర్టు వివరాలు ఏమిటి ? ఈ విషయాలన్నీ చూడకుండా చర్య తీసుకోడం సబబా ?

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు :- అన్నీ పరిశీలించాము - పరిశీలించిన తర్వాతే చర్య తీసుకుంటున్నాము.

శ్రీ జె. వెంకయ్య :- అన్ని టేబిల్‌మీద పెట్టి చర్చకు అవకాశం ఇవ్వాలి.

శ్రీ బి. సంజీవరావు :- ఆడిటు రిపోర్ట్సులో ఏమన్నా కామెంట్స్ ఉన్నాయా ? దానికి వారు ఏమి సమాధానం చెప్పారు ?

ఒక గౌరవ సభ్యుడు :- మిస్‌ప్రోప్రియేషన్ అయిన డబ్బు ఎక్కడనుంచి వచ్చింది ? ప్రతి సంవత్సరం ఆడిట్ జరుగుతూ ఉంటుంది కదా - అప్పుడే ఈ ఫాల్ట్సు ఎందుకు తెలుసుకోలేదు ?

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు :- ఏఏ ఎకౌంటు క్రింద మిస్‌ప్రాప్రియేషన్ జరిగింది. క్లియర్‌గా ఉంది.

All the details are available here and if the Hon'ble Members want, I can place them on the Table of the House. The details are in regard to expenditure on U. G. C. Staff quarters ; the Bank draft which is not reflected in the Cash Book ; the amount shown as charges not reflected in the cash book ; The amount withdrawn from over draft and not brought to the account ; the amounts diverted from college funds ; the promisory notes wirtten and amounts adjusted inexcess through Sri D. Ramachandra Reddy and his family members which are not tallied ; the amounts need to be recovered from the college funds and from Sri D. Ramachandra Reddy and others. If yuo want, I can place all the details on the Table.

శ్రీ బి. సంజీవరావు (గజ్వేల్) :- ఈ విషయాలు ఇదివరకు కౌన్సిల్‌లోను, రాజ్యసభలోను కూడా చర్చకు వచ్చింది - అక్కడి అబ్జర్వేషన్స్ ఏమిటి ?

Mr. SPEAKER :- What is discussed in the Lok Sabha and Rajya Sabha is not necessary here. Any discussion that took place in the Rajya Sabha and Lok Sabha need not be refereed here.

శ్రీ బి. సంజీవరావు :- ఎంక్వయిరీ జరిపిన వారి రిపోర్టు మాకు టేబిల్‌మీద పెడతారా ?

(No reply)

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- ఏ చర్య తీసుకుంటారో చెప్పమనండి. డైవర్షన్ అవసరం యేమి ఉంది ?

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నక్రికల్) :- ఇప్పుడు బిల్డింగ్స్‌కు పెట్టే ఖర్చు విషయంలో కొంత పోయిందని అంటున్నారు. మిగతా దానిలో ఏదో ఉందని అంటున్నారు. ఈ బిల్డింగ్స్ దానికి తక్కువయినట్లుగా యెవరు అంచనా వేసినారు ? ఇంజనీర్ యెవరయినా దీనిని విచారించినారా ? ఏ రకంగా యీ బిల్డింగులో తక్కువయిందని చెప్పగల్గుతున్నారు ? ఎందుచేతనంటే యిప్పుడున్నటువంటి డైరెక్టరుగారికి, వీరికి పడకుండా, యిదివరకు ఉన్న రీజనల్ డైరెక్టరుగారు చేసినటువంటిది అని ఒక వైపు నుంచి వస్తున్నది. దీనికి దయచేసి యెవరినయినా ఇంజనీర్‌ను కాని ఎకౌంటెంట్‌ను కాని పంపించి దీనిని పూర్తిగా సరియైన ఎంక్వయిరీ చేయిస్తారా ? ఆ విధంగా చేయించి ఆ నివేదికను యీ సభా సమావేశం ముగిసే లోపల పెట్టండి. ఏంటీకరప్షన్‌కు పెట్టండి. ఏ రకంగా చేసిన అభ్యంతరం లేదు. ఏంటీకరప్షన్‌కు పెట్టి సంపూర్ణ ఎంక్వయిరీ చేయించండి.

ముఖ్యమంత్రి (శ్రీ ఎన్. టి. రామారావు) :- ఒక రకమైన పరిపాలన ప్రజలకు అందించాలని అనుకుంటున్నాము. ఎంక్వయిరీ జరిపించినామని, అది కావాలంటే తమ టేబిల్‌మీద పెడతామని గౌరవనీయులైన మంత్రిగారు చెబుతున్నారు. వారిని పరిశీలించమనండి. ఏదైన అవకతవకలు అంటే ఆలోచించడం సబబు కాని, ఆ ఎంక్వయిరీ తప్పు కాదు. మరల దీనిని ఎంక్వయిరీకి పెట్టండి అంటే ఎంక్వయిరీకి యెంత ఖర్చు అవుతుందో మీకందరికీ తెలిసినదే. తను టేబుల్ మీద ఉంచుతున్నటువంటి దానిని పరిశీలించమని తమరు ఆదేశించవలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :- రైట్.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- గమనించవలసింది యేమిటంటే దీనిని ఎడ్యుకేషను డైరెక్టర్ విచారించడానికి యిది ఎడ్యుకేషన్ సైడ్ కాదు. ఇంజనీర్ విచారించవలసి ఉంటుంది. అందువల్ల దీనిని యాంటీ కరప్షన్‌కు యివ్వాలంటున్నాము. దీనికి వెనుకాడ వలసిన అవసరం లేదు,

మిస్టర్ స్పీకర్ :- మీరు పేపరు పరిశీలించండి పేపరు చూడకుండా మాట్లాడితే ఎట్లా ?

గౌరవ సభ్యులు :- సప్లిమెంటరీకి అవకాశం యివ్వాలి ?

మిస్టర్ స్పీకర్ :- కన్సరెండ్ పేపర్స్ టేబుల్ మీద పెడతామన్నారు కదా ఇంక డిస్కషన్ యెందుకు ?

శ్రీ సి. నర్సిరెడ్డి (మక్తల్) :- నేను అడిగే సప్లిమెంటరీ వేరు. గవర్నమెంటు జరిపినటువంటి ఎంక్వయిరీలో అక్కడ రూ. 15 లక్షలకు పైగా ఎంబెజల్‌మెంటు జరిగినట్లు వారి దృష్టికి వచ్చిందా ? ఆ మేనేజ్‌మెంట్‌ను వెంటనే సస్పెండు చేయకుండా యెందుకు ఆపినారు ? ప్రాసిక్యూషన్ కోసం పోలీసుకు వెంటనే యెందుకు రిఫర్ చేయలేదు ? ఒకవేళ జాప్యం జరిగితే యీనాడు లేక రేపు చేయగల్గుతారు ?

మిస్టర్ స్పీకర్ : మినిస్టరుగారు చెప్పినారు కదా.

శ్రీ సి. నర్సిరెడ్డి : ఆలస్యం ఎందుకు జరిగింది ? ఇప్పుడయినా వెంటనే చేయిస్తారా ? ఏ తేదీ లోపల చేయిస్తారు ?

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు : తప్పకుండా త్వరలోనే చర్య తీసుకుంటాము.

శ్రీ సి. నర్సిరెడ్డి : ఆడిట్ రిపోర్టు పరిశీలించినారా ?

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు : అన్ని రిపోర్టులు పరిశీలించి అన్ని ఎంక్వయిరీలు తేలిన తర్వాతనే చర్య తీసుకుంటామని చెబుతున్నాను. ప్రభుత్వ ఆఫీసర్స్ మీద నమ్మకం ఉండాలి. ప్రభుత్వ ఆఫీసర్స్ ద్వారా ఎంక్వయిరీ చేయించినాము. 1980లో యీ మేనేజ్‌మెంటులో ఉండే కొంతమంది సభ్యులే రిపోర్టు చేసినారు. దాని ఆధారంగా యీ ఎంక్వయిరీ జరిగింది. ఈ ఎంక్వయిరీ మీద చర్య తీసుకోవడం జరుగుతుంది.

## Printing of Text Books in Private Presses.

34 —

* 691-Q-Sri P. Janardhan Reddy (Khairtabad) :- will the Minister for Education be pleased to state :

a) whether it is a fact that the Government placed orders with private Presses for printing of text books, and if so, the reasons therefor; and

b) the expenditure incurred therefor ?

ఎ) అవును డి. 1వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులకు కావలసిన పాఠ్య పుస్తకాలు ముద్రించడానికి ప్రభుత్వ టెక్స్టు బుక్ ప్రెస్‌లో తగిన శక్తి లేనందువల్లను వేసవి సెలవుల తర్వాత పాఠశాలలు తిరిగి తెరవడానికి ముందే విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు లభ్యంగా ఉంచే ఉద్దేశంతోను ప్రైవేట్ ప్రెస్సులలో పాఠ్యపుస్తకాలు ముద్రించడానికి ఆర్డరు ఇవ్వడం జరిగింది.

బి) రూ. 57 లక్షలు ఖర్చుకాగలదని అంచనా. కాగా 8-8-1985 తేదీనాటికి రూ. 25,00,543-30 ఖర్చు అయింది.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :- మంత్రిగారు చెప్పిన జవాబులో బయట ప్రెస్‌కు ఆర్డరు యిచ్చినామని అన్నారు. ఏ ప్రెస్‌కు ఆర్డరు యిచ్చినారు ? తర్వాత గవర్నమెంటు టెక్స్టు బుక్ ప్రెస్ యేదైతే ఉందో ఆ మెషినరీ కెపాసిటి ఎంత ? ఎన్ని పుస్తకాలు ప్రింట్ చేయగల్గుతుంది ? అక్కడ యెన్ని మెషిన్స్ ఐడిల్‌గా ఉన్నాయి ? ఎన్ని మెషిన్స్ రిపైర్‌కు ఉన్నాయి ? మినిస్టరుగారు కొద్ది రోజులు ముందు ఒక ప్రెస్ స్టేట్‌మెంట్ యిచ్చినారు. ఈ బుక్స్ బయటకు పోకుండా 1985-1986 లో యిక్కడనే ప్రింట్ చేస్తామని చెప్పినారు. వారు చెప్పినట్లు బయటకు పోకుండా చూస్తారా' అని అడుగుతున్నాను. దీనికి జవాబు రావాలి.

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు :- 72 ప్రయివేటు ప్రెస్‌లకు యీ ప్రింటింగ్ అప్పగించడం జరిగింది. 90 లక్షల 93 వేలు బుక్స్ ప్రింట్ చేయాలని ఆర్డరు యివ్వడం జరిగింది. జనార్ధనరెడ్డిగారు చెప్పినట్లు డి.జి.ఆర్. జర్మనీ నుంచి క్రొత్తగా లేటెస్ట్ మిషన్స్ కూడా తెప్పించుకున్నాము. అది జూన్ నాటికి ఎరెక్ట్ అయి ఉంది. అవి కూడా ఫంక్షన్‌లో ఉన్నాయి. 30 మంది ఎంప్లాయీస్ కూడా ట్రయినింగులో ఉన్నారు. మనకు మామూలుగా రెండున్నర కోట్లు టెక్స్ట్ బుక్స్ అవసరం అవుతాయి. ఈ రెండున్నర కోట్లలో ఒక కోటి పుస్తకాలు ప్రింట్ అవుతున్నాయి. ఈ సంవత్సరం 1.5 కోట్లు ప్రింట్ అయినాయి. తర్వాత సంవత్సరానికి 2 కోట్లకు మేము చేరుకుంటాము. 1986-87 కు ఫుల్ టార్గెట్ 2.5 కోట్లు మన టెక్స్ట్‌బుక్స్ ప్రింటింగ్ ప్రెస్ ప్రింట్ చేసే పరిస్థితి వస్తుందని తెలియజేసినాను. మొన్న ప్రెస్ స్టేట్‌మెంటులో యేమి చెప్పినాను అంటే కొంత మిషినరీ ఐడిల్‌గా ఉంది. అది యూజ్ చేయమని అంటే దానిని ఎరెక్ట్ చేయడం జరిగింది. అవి పనిలోకి వచ్చినాయి. మన ఉద్యోగులు ట్రయినింగ్ కాలేదు కాబట్టి దీనికి కొంత టైము పడుతుందని ప్రెస్ కాన్ఫరెన్స్‌లో క్లారిఫై చేయడం జరిగింది. దీనిలో అను

మానం లేదు. ఈ సంవత్సరం అయిపోయింది. లాస్ట్ యియర్‌కు యిచ్చినాము కాబట్టి తర్వాత సంవత్సరానికి కొంత ప్రయివేటు ప్రెస్‌కు యిచ్చేది తగ్గుతుంది. ఆ వచ్చే సంవత్సరానికి పూర్తిగా తగ్గుతుంది.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :- ఆ 72 ప్రెస్‌లకు టెండర్స్ పిలిచి ఆర్డర్స్ యిచ్చినారా? టెండర్స్ పిలవకుండా ఆర్డర్స్ యిచ్చినారా? వాటికి ప్రింట్ చేయగలిగే కెపాసిటీ ఉన్నదా? లేదా? ఇంతకు ముందు మంత్రిగారు ప్రెస్ కాన్ఫరెన్స్‌లో 1985-86 లో 2.5 కోట్ల పుస్తకాలు ప్రింట్ చేస్తామని స్టేట్‌మెంటు ఉంది. కావాలంటే చూపిస్తాను. అసెంబ్లీలో యింకొకటి చెబుతారు. గవర్నమెంటు ప్రింటింగ్ ప్రెస్ 2 కోట్లు పుస్తకాలు ప్రింట్ చేసే కెపాసిటీ ఉండగా బయటకు యెందుకు యిచ్చినారు ? కొన్ని ప్రయివేటు ప్రెస్‌లకు ప్రింటింగ్ మెషీన్స్ లేకపోయిన కూడా యిటువంటి బుక్స్ యివ్వడం జరిగింది ఆఫ్‌సెట్, లెటర్ ప్రెస్ అని రెండు డిఫరెన్స్ ప్రెస్‌లు ఉన్నాయి. ఆఫ్‌సెట్ మిషన్ లేనివారికి లెటర్ ప్రెస్ ప్రింట్ యిచ్చినారు. యీ అవకతవకల గురించి మంత్రిగారు కాని, వారి అధికారులు కాని ఆ ప్రెస్‌లను విజిట్ చేసినారా ?

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు :- 8-3-1985లో ఒక జి. ఓ. యిచ్చినాము. దాని ప్రకారం ఒక కమిటీని కూడా శాంక్షన్ చేసినాము. డైరెక్టర్ ఆఫ్ స్కూలు ఎడ్యుకేషన్, ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ, ఎడ్యుకేషన్ జాయింట్ సెక్రటరీ టు గవర్నమెంటు, డిప్యూటీ సెక్రటరీ టు గవర్నమెంటు, ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు. డైరెక్టర్ ఎ.పి గవర్నమెంటు టెక్స్ట్‌బుక్ ప్రెస్, టూ రిప్రజంటేటివ్స్ ఒన్ యీాజ్ ఫ్రమ్ ఎ.పి. ప్రింటింగ్ అసోసియేషన్ ఆఫ్ హైదరాబాద్ సిటీ, ఈ కమిటీలో వున్నారు. ఈ కమిటీవారు 72 ప్రయివేటు ప్రెస్‌లు సెలక్ట్ చేసినారు.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :- వీరు ఆ ప్రెస్‌లు విజిట్ చేసినారా ?

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు :- ఈ కమిటీవారు విజిట్ చేసిన తర్వాతనే ఈ కమిటీ కూర్చుని నిర్ధారణ చేసింది.

శ్రీ పి. జనార్ధనరెడ్డి : మంత్రిగారు చెప్పేది నేను చెప్పేది తేడాగా ఉంది. కనుక తమరు ఎంక్వయిరీకి వేసి యేవైతే బయట ప్రెస్‌లకు డైరెక్టరు యిచ్చినారో దాని వెనుక పెద్ద కుంభకోణం ఉంది. అది మంత్రిగారికి కూడా తెలుసు. ఎందుకు చెప్పడం లేదో తెలియడంలేదు. అందులో కోట్లకొలది రూపాయలు విలువగల మెషినరీ రిపైర్‌లో 3 సంవత్సరములనుండి ఉంది. ఈ ప్రభుత్వం వచ్చినప్పటినుంచి ఆ మెషిన్స్ రిపైర్‌లో వున్నాయి. కాదంటే నా ఎం.ఎల్.ఏ. పదవికి రాజీనామా యిస్తాను. అందుకు మంత్రిగారు సిద్ధంగా వున్నారా ?

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు :- అధ్యక్షా, రిపైర్ కాదు. 1982 లో తెచ్చిన యంత్రాంగం మొన్న జూన్‌కు ఎరెక్ట్ అయిందని చెబుతున్నాను. వారు రాజీనామా చేస్తా మంటున్నారు. నేను చెప్పేది యేమి ఉంది. రాజీనామా పెడితే తెలిసిపోతుంది. నేను యిక్కడ యేమీ ఛాలెంజ్ చేయలేదు. మేము 1982 లో డి.జి.ఆర్ నుంచి తెప్పించిన యంత్రాంగం మొన్ననే 1985 జూన్‌లో ఎరెక్ట్ చేసినామని చెబుతూనే ఉన్నాము. మేము మిస్‌లీడ్ చేయడం లేదు. ఈ కమిటీవారే 72 ప్రింటింగ్ ప్రెస్‌లను సెలక్ట్ చేసినారు. అంతకన్నా మించి జరగలేదు. కుంభకోణాలు చేసింది లేదు. కుంభకోణాలు ఉండవలసిన అవసరంకూడా లేదు.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :- మంత్రిగారికి మెషిన్స్ రిపైర్ సంగతి, ఐడిల్‌గా వున్న సంగతి తెలియదు. నేను అడిగిన ప్రశ్నకు జవాబు రాలేదు. మెషిన్స్ యెన్ని సంవత్సర ములనుంచి రిపైర్‌లో ఉన్నాయో చెప్పడం లేదు.

శ్రీ యన్. టి. రామారావు :- సభ్యులు రాజీనామా చేస్తామని అంటున్నారు. కుంభ కోణాల విషయములో తమరు ఎంక్వైరీ చేయించి ఆ కుంభకోణాలు ఋజువు కాకపోతే సభ్యులను రాజీనామా చేయవలసిందిగా కోరుతున్నాను. 9-30 a.m.

శ్రీ పి. జనార్ధనరెడ్డి : ఋజువు కాకపోతే నేను రాజీనామా చేస్తాను. ఋజువు ఐతే ముఖ్యమంత్రిగారు రాజీనామా చేయాలి. అక్కడ మెషిన్స్ ఐడిల్‌గా పడి వున్నాయి. అవి టు కలర్స్ ప్రింట్ అయ్యే మెషిన్స్. ఒక కలరే ప్రింటు అవుతున్నది.

శ్రీ యం. బాగారెడ్డి (జహీరాబాద్) :- ఇక్కడ సమస్య ఒకటి ఉన్నది. గవర్న మెంటు ప్రింటింగు ప్రెస్ ప్రభుత్వ ఖర్చుతో ఏర్పాటు చేసినది. ఉద్యోగులకు సరియైన పని దొరికేటట్లు చూడాలని, అవి ఐడిల్‌గా పడి ఉండకూడదని జనార్ధనరెడ్డిగారి ఉద్దేశ్యం. మెషినరీ గనుక చెడిపోయి వుంటే దానిని బాగు చేయించవలసిన బాధ్యత ప్రభుత్వానికి వుంది. మినిష్టరుగారు జర్మనీనుంచి మెషినరీ తెప్పించినట్లు చెప్పారు. మినిష్టరుగారు మెషిన్ చెడిపోయిందని అన్నారు, మెషిన్ చెడిపోతే దానిని బాగుచేసి ప్రయివేటు వారికి యివ్వకుండా ప్రభుత్వమే ముద్రించాలని కోరుతున్నాను.

(ఇంటరప్షన్స్)

## SURVEY OF THUMMALURU PROJECT

35—

* 439 — Q. — Sarvasri M. V. Mysoora Reddy (Kamala puram), G. Pratap Reddy (Allagadda), M. Rami Reddy

(Tirupathi) and R. Chenga Reddy (Nagari) — Will the Minister for Major and Medium Irrigation be pleased to state :

(a) The time by which the survey of the scheme to construct Thummaluru Project on Papaghni river and extend the Srisailam right canal from Ouda to Buggavanka Via Mylavaram Project, will be completed; and

(b) The time by which the scheme will be taken up after completing the survey ;

పెద్దతరహా, మధ్యతరహా నీటిపారుదల శాఖామాత్యులు (శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి):- (ఎ) ఆ పథకాన్ని చేపట్టడానికిగల అవకాశాలు గురించిన నివేదికను తయారు చేసే నిమిత్తం ప్రాథమిక దర్యాప్తు చేపట్టడం జరిగింది. అది 1985 నవంబరు నాటికి పూర్తి కావచ్చు.

(బి) సవివరమయిన దర్యాప్తు పూర్తి అయినమీదట, నిధుల లభ్యతనుబట్టి, ఆ పథకపు పని చేపట్టే ముందు సాంకేతిక ఆమోదం కోసం ప్రాజెక్టు నివేదికను కేంద్ర జల సంఘానికి పంపించాల్సి ఉంటుంది.

శ్రీ ఎం. వి. మైసూరారెడ్డి :- సర్వే మాసము కాలములో పూర్తి చేస్తామని 1984 సంవత్సరములో జరిగిన అఖిలపక్ష కమిటీ సమావేశములో హామీ యిచ్చారు. అఖిలపక్ష కమిటీ సమావేశము జరిగి ఎన్ని మాసాలైంది ?

Sri K. E. Krishna Murthy : In pursuance of all-Party meeting, we have formed an investigation division in July, 1984.

అప్పట్లో ఇన్వెస్టిగేషను అక్కడ ఉన్న ఆఫీసర్స్‌తో చేయించాలంటే ఆలస్యమవు తుందని ఎడిషనల్ చార్జి పెట్టి పని కొనసాగించడం జరిగింది, సంవత్సరములో ఇస్తామని చెప్పడం జరిగింది. నవంబరు నాటికి పూర్తి చేస్తారు.

శ్రీ ఎం. వి. మైసూరారెడ్డి :- సర్వే అయిన తరువాత ప్రాజెక్టుకు నీరు ఎక్కడ నుంచి కేటాయిస్తారు ?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :- శ్రీశైలం రైట్ కెనాల్ నుంచి 19 టి .యం. సి. వాటరు లభ్యము అవుతుంది. అదనంగా వచ్చే ఫ్లడ్ వాటరు ఉపయోగించుకో వచ్చునని ఎన్నో ప్రాజెక్టులు కడుతున్నాడు. ఈ ప్రాజెక్టుకు కూడా అదే విధంగా చేయాలనే ఉద్దేశ్యముతో కట్టబోతున్నారని మనవి చేస్తున్నాను.

శ్రీ ఆర్. చెంగారెడ్డి :- శ్రీశైలం రైట్ కెనాల్ జొౌదా వరకు 19 టి.యం.సిల నీరు యిస్తామన్నారు బుగ్గవంక వరకు లోతుచేసి వెడల్పుచేసి ఎన్ని టి. యం. సిల నీరు యిస్తున్నారు.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :- జొౌదా రిజర్వాయరు నుండి వారు అడుగుతున్న తుమ్మలేరు ప్రాంతముతో రిజర్వాయరు కట్టి దాదాపు 5, 6 టి.యం. సి వాటరు లభ్యము అయ్యేటట్లు చేయాలని, దానిగుండా 38,5000 ఎకరాలు లభ్యము అవుతుంది, ఈ చానల్‌ను మైలవరం దాకా తీసుకుని వెళ్ళితే సాగుబడికి లభ్యము అవుతుంది. ప్రపోజ్డ్ రిజర్వాయరు కట్టిన తరువాత 36,000 ఎకరాలకు నీరు లభ్యము అవుతుంది.

శ్రీ ఆర్. చెంగారెడ్డి :- బుగ్గవంక వరకు లోతుచేసి వెడల్పు చేయించుతున్నారా లేదా ?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :- ప్రస్తుతం ఇన్వెస్టిగేషన్‌లో ఉంది. ఇన్వెస్టిగేషన్ పరిశీలించిన తరువాత సభ్యులు అడిగిన దాని గురించి ఏమిచేయవచ్చునని ఆలోచించాలి.

శ్రీ ఎం. వి. మైసూరారెడ్డి :- శ్రీశైలం కుడి కాలువ గురించి టెండర్సు పిలిపిస్తున్నారు. తుమ్మలూరు వరకు - మైలవరం వరకు తీసుకుని వచ్చిన తరువాత అదనంగా నీరు ఎట్లాగు లభ్యమవుతుందో మంత్రిగారు వివరించాలి..

శ్రీ కె. ఇ కృష్ణమూర్తి :- సభ్యులు శ్రీశైలం కుడి కాలువ కంట్రాక్టర్సుకు సంబంధించిన టెండర్సు గురించి అడుగుతున్నారు. వారు దీని గురించి వేరే ప్రశ్న వేయాలి.

శ్రీ ఎం.వి. మైసూరారెడ్డి :- ఈ సప్లిమెంటరీ కూడా దీనికి సంబంధించినదే. ఈ కాలువకు కావలసినటువంటి నీరు ఎట్లాగు లభ్యమవుతుందో మంత్రిగారు సమాధానం చెప్పాలి. ఇదికూడా తుమ్మలేరు ప్రాజెక్టుకు సంబంధించినదే.

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి :- జొౌదా నుండి క్రష్టర్సుద్వారా మైలవరం డామ్ నుంచి హై లెవల్ కెనాల్ తీసుకొనిపోయి పాపాగ్నిమీద రిజర్వాయరు కట్టిన తరువాత పాపాగ్ని నుంచి బుగ్గవంక వరకు నీరు యిస్తారు. దర్యాప్తు చేస్తున్నారు.

శ్రీ ఎం.వి. మైసూరారెడ్డి :- శ్రీశైలం కుడి కాలువ లోతు వెడల్పు చేయడానికి ఏదైనా ఆలోచన చేస్తున్నారా ? దీని గురించి మంత్రిగారు ఖచ్చితంగా సమాధానం చెప్పాలి.

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి :- వారు చెప్పేది క్యారీయింగ్ కెపాసిటీ ఎక్కువ చేయటానికి కాలువ లోతు చేయడం, వెడల్పు చేయడం చేసి, అదనపు నీటిని తీసుకొని పోవ

డానికి సదుపాయాలు చేయాలని అడుగుతున్నారు. అది తప్పకుండా పరిశీలన చేయిస్తాను.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :- తుమ్మలేరు ప్రాజెక్టుకు అదనంగా నీరు అవసర మవుతుందని ప్రాథమిక దర్యాప్తు పూర్తి చేయకముందే మనము తెలుసుకోవలసిన విషయం. అదనపు వరద నీటిని ఏమాత్రం క్రిందకు తీసుకొనిపోవాలన్నా, ఆ కెనాల్ కెపాసిటీని పెంచాలనే దృష్టితో ఇప్పటినుండే ప్రత్యేకం చేసేటప్పుడు దానిని దృష్టిలో వుంచుకోవడం అవసరం. ఈ ప్రాజెక్టు కొరకు ఇప్పటివరకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు రాలేదు. మొన్న వెళ్ళారని అన్నారు. అక్టోబరు 1985 లోపల సర్వే పూర్తి చేయా లన్నచో చాలా కష్టమవుతుంది. ఆయనకు జీపు లేదు. ఇంజనీర్లు లేరు. స్టాపు లేదు. సర్వే ఏర్పాట్లు చేసి, కెనాల్ కెపాసిటీ తగిన విధంగా పెంచేటందుకు సమగ్ర చర్యలు తీసు కుంటారా ?

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి :- ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు చార్జి తీసుకొన్నారు. అక్కడ కావలసిన వెహికిల్‌ను యివ్వడం జరుగుతుంది. పరిశీలనకూడా ఫైనల్ స్టేజీలో వుంది. ఈ ప్రాజెక్టుకు 4 నుండి 6 టి.ఎం.సి.ల వాటర్ కావలెను. ఫ్లడ్‌ఫోర్స్ నుండి వచ్చే వాట ర్‌ను యూజ్ చేస్తామని అన్నాము. ఫ్లడ్‌ఫోర్స్ ద్వారా కాకపోయినా, కాలువలో వాటర్ సోర్స్ ఎక్కువ చేసుకొని, ఇటువంటి చిన్న ప్రాజెక్టులకు నీరు లభ్యం అయ్యేటట్లు చేసు కోవచ్చునని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎ. రామనారాయణరెడ్డి (రాపూర్) :- బుగ్గవంక ప్రాజెక్టు ఏ తరగతికి చెందింది? మైనరా లేక మీడియం ఇరిగేషనా ? మొత్తం ప్రాజెక్టు ఎస్టిమేటెడ్ కాస్ట్ ఎంత? గత సంవత్సరము, ఈ సంవత్సరం ఎలొకేషన్ ఎంత ?

శ్రీ కె ఇ. కృష్ణమూర్తి :- వారి ప్రశ్న ఈ ప్రశ్నకు సంబంధం లేకపోయినా చెబుతున్నాను. అది మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టు. ఈ కోటి రూపాయలు కేటాయిం చాము. ఇది కడప దగ్గర వుంది. కడపకు త్రాగు నీటికి కూడా ఇది పనికి వస్తుంది.

డా॥ వై. ఎస్. రాజశేఖరరెడ్డి :- ఇపుడున్న పరిస్థితుల్లో కృష్ణా సర్‌ప్లస్ వాట రును ఏ బేస్ చేసుకొని పరిశీలన పూర్తిగా జరిపి, తరువాత సెంట్రల్ వాటరు కమీషన్‌కు పంపాలి ? ఎపుడు ఈ ప్రాజెక్టు చేపట్టబడుతుంది ? ఇపుడున్న పరిస్థితుల్లో,

Are you going to get the Central Water Commission's clearance and take up the project with the available funds ?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :- సి. డబ్ల్యుసి నుండి మాకు క్లియరెన్స్ వస్తుందని నమ్మకం వుంది. సభ్యులు అన్నట్లుగా సెంట్రల్ వాటర్ కమీషన్ నుండి క్లియరెన్స్

ఆలస్యం అయినా కూడా ఈ ప్రాజెక్టును ఎట్టి పరిస్థితుల్లోనూ నిలుపదలచుకోలేదు. తప్పని సరిగా చేపడతాము.

Sri K. Vidhyadhar Rao (chintalapudi) : I would like to know whether the Forest Department and the Government of India will give clearance to the land to be set apart for the Buggavanka Project ?

Sri K. E. Krishnamurthy : This question does not arise here.

## TELUGU GANGA PROJECT

36—

* 8 — Sarvasri V. Rambhupal Choudary (Kurnool), M. V. Mysoora Reddy, R. Chenga Reddy, M. Rami Reddy (Tirupthi) Y. S. Rajasekhara Reddy (Pulivendala) and G. Mallesh (Asipabad) — Will the Minister for Major and Medium Irrigation be pleased to state :

a) What is the progress of work in different regions on Telugu Ganga Project ;

b) The expenditure incurred on the project during 1983-84 and 1984-85 by State Government ; and

c) The amounts received from Tamil Nadu Government during 1983-84 and 1984-85 ?

పెద్దతరహా, మధ్యతరహా నీటిపారుదల శాఖమంత్రి (శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి) :-

ఎ), బి), సి) వివరణను సభాసమక్షంలో ఉంచడమయింది.

సభా సమక్షంలో ఉంచిన సమాధానం :-

ఎ) తెలుగుగంగ ప్రాజెక్టు వివిధ ప్రాంతాలలో జరిగిన పని :

కర్నూలు జిల్లా : పోతిరెడ్డిపాడు వద్ద అప్రోచ్ చానల్, హెడ్ రెగ్యులేటర్ యొక్క సివిల్ పనులు పూర్తి అయినాయి. గేట్లు తయారుచేసి, అమర్చే పని జరుగుతున్నది. హెడ్ రెగ్యులేటర్ నుండి బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్ వరకు అంటే కి. మీ. 16.2 వరకు కాలువ తవ్వకం పని రూ. 46 కోట్ల వ్యయంతో జరుగుతున్నది. వెలుగోడు రిజర్వాయర్ లింక్ చానల్ పనులు కి. మీ. 3.00 వరకు జరుగుతున్నాయి. కి.మీ. 3.00 వరకు 12 1/2 శాతం మేరకు అంటే మొత్తం 25, 500 ఘనపు మీటర్ల పరిమాణపు

పని పూర్తి అయింది. వెలుగోడు రిజర్వాయర్ మట్టి ఆనకట్ట దర్యాప్తు పని పూర్తి అయింది. అడవుల క్రిందకురాని ప్రాంతంలో పనులు చేపట్టి సుమారు 7,500 ఘనపు మీటర్ల మట్టి పని పూర్తి అయింది. వెలుగోడు రిజర్వాయర్ నుండి ఆఫ్‌టేక్ పాయింట్ కి. మీ. 0.00 నుండి 106.00 వరకు తెలుగుగంగకాలువ దర్యాప్తు పని పూర్తి అయింది. పైలట్ ప్రాజెక్టు క్రింద కి. మీ. 2.00 నుండి కి. మీ. 4.70 వరకుగల రీచ్‌లోని పనులు ప్రారంభించి త్రవ్వకాలు, గట్ల ఏర్పాట్లు పూర్తి అయినాయి. కి. మీ. 36.00 నుండి 44.80 వరకు గల రీచ్‌లో తదుపరి త్రవ్వకం పని చేపట్టడం జరిగింది. ఆరు క్రాస్ మేసనరీ, క్రాస్ డ్రెయినేజ్ పనులు మంజూరు కాగా వీటిలో నాలుగు పనులు ప్రారంభించారు.

కడప జిల్లా : మే ఆఖరు నాటికి ఆఫ్‌టేక్ పాయింట్ నుండి శ్రీ బ్రహ్మంగారి మఠం రిజర్వాయర్ వరకు కాలువపైన మొత్తం 59,10,800 ఘనపు మీటర్ల పనికిగాను సుమారు 2,80,400 ఘనపు మీటర్ల మట్టి పని పూర్తి అయింది. శ్రీ బ్రహ్మంగారి మఠం రిజర్వాయర్ పని జరుగుతోంది. ఆఫ్‌టేక్‌పాయింటు నుండి చెన్నముక్కపల్లి వరకు, చెన్నముక్కపల్లి నుండి పెన్నార్ నది వరకు గల కాలువ సవివరమయిన దర్యాప్తు పని జరుగుతున్నది.

నెల్లూరు జిల్లా : సోమశిల కుడిప్రక్క హెడ్ రెగ్యులేటర్ సివిల్ పనులు పూర్తి అయినాయి. గేట్లు, హాయిస్టులు ఏర్పాటు చేసే పనులు జరుగుతున్నాయి. కుడిగట్టుపైన మట్టి పనులు జరుగుతున్నాయి. సోమశిల రిజర్వాయర్ నుండి కందలేరు రిజర్వాయర్ వరకు 14.500 కి. మీ. పొడవు కాలువ పని ప్రారంభించడం జరిగింది. కందలేరు రిజర్వాయర్ పైన మట్టి ఆనకట్ట పనులు కి. మీ. 0.600 నుండి 6.850 వరకు, కి. మీ. 10.00 నుండి కి. మీ. 10.752 వరకు పని జరుగుతోంది. ఫిల్టర్‌లు, రాక్‌టో పనులు జరుగుతున్నాయి.

చిత్తూరు జిల్లా : కందలేరు రిజర్వాయర్ నుండి తమిళనాడు సరిహద్దు వరకు 31 కి. మీ. లలో కాలువ త్రవ్వకం పనులు, 40 క్రాస్ డ్రెయినేజి, క్రాస్ మేసనరీ పనులు కూడా చేపట్టడం జరిగింది.

బి) 1983-84, 1984-85 కాలంలో ప్రాజెక్టుపై అయిన వ్యయం :

| | | |
|---|---|---|
| 1983-84 | రూ. 926.19 లక్షలు | సోమశిల రెండో దశ, ఎస్. ఆర్. బి. సి. |
| 1984-85 | రూ. 4081.81 " | కామన్ పనులతో సహా తెలుగుగంగ పనులు. |

సి) 1983-84, 1984-85 కాలంలో తమిళనాడు ప్రభుత్వం నుండి అందిన మొత్తాలు :

తమిళనాడు ప్రభుత్వం ఇంతవరకు మొత్తం రూ. 47 కోట్లను విడుదల చేసింది, అవి ఈ క్రింది విధంగా ఉన్నాయి.

1983, మేలో రూ. 30 కోట్లు.

1985, మార్చిలో రూ. 5 కోట్లు,

1985 జూలైలో రూ. 12 కోట్లు.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి :- ఇది రాయలసీమకు సంబంధించిన ప్రశ్న. ప్రశ్న ఉత్పన్నమైనప్పుడు ముఖ్యమంత్రిగారు వుంటే బాగుండేది. రాయలసీమ ప్రజల ప్రయోజనం కోసము ఈ ప్రాజెక్టు చేపట్టబడింది. ఈ తెలుగుగంగ ప్రాజెక్టు అస్యూర్డ్ వాటరుతో చేపట్టబడిందా ? లేక ఎక్సెస్ వాటరుతో చేపట్టబడిందా? తెలుగు గంగ ప్రాజెక్టుకు సెంట్రల్ వాటరు కమీషన్ క్లియరెన్స్ యిచ్చిందా ? తెలుగు గంగ ప్రాజెక్టుపై కర్నాటక, మహారాష్ట్ర ప్రభుత్వాలు అభ్యంతరాలు తెలిపాయా ? మన రాష్ట్రము యొక్క స్టాండు ఏమి? వివిధ సెక్టార్ల క్రింద ఈ ప్రాజెక్టుపై కర్నూలు, కడప, చిత్తూరు, మరియు నెల్లూరు జిల్లాలకు ఎంత ఎమౌంటు కేటాయించారు ? ఎంత ఖర్చు అయింది ? జిల్లాల వారీగా చెప్పండి ?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :- అస్యూర్డ్ వాటరు గురించి సభ్యులు ప్రశ్న వేశారు. దీనికి సంబంధించిన రెండు ప్రశ్నలు 20 వ తేదీన రాబోతున్నాయి. మెయిన్ ప్రశ్న వాటరు ఎలోకేషన్‌కు సంబంధించింది కాదు. తెలుగుగంగ ప్రాజెక్టులో వివిధ పనుల క్రింద జిల్లాలవారీగా ఎంత కేటాయించారని అడిగారు. కర్నూలు జిల్లాకు ఒకటవ పనికి గాను రు. 239 లక్షలు ఇప్పటి వరకు ఖర్చు చేశాము. అది మెయిన్‌గా శ్రీశైలం ప్రాజెక్టు పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటరు సివిల్ వర్క్స్ క్రింద 227 లక్షల రూపాయలు ఇంతకు ముందే ఖర్చుచేశాము. అంతేకాకుండా లైన్డ్ కెనాల్ పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటరు నుండి బనకచెర్ల క్రాస్ రెగ్యులేటరు వరకు రు. 475 లక్షలు ఖర్చుచేశాము. బనకచెర్ల రెగ్యులేటరు దగ్గర డిజైన్స్ అప్రూవ్ చేసి పంపాము. అక్కడ వర్కు ఇంకనూ టేకప్ చేయలేదు. ఇంకను కొంతవరకు వెలుగోడు రిజర్వాయరు దగ్గర చేపట్టడం జరిగింది. వెలుగోడు రిజర్వాయరు దగ్గర కొంత మంది రైతులు తమ భూములకు అబ్జెక్షన్స్ పెట్టినందువల్ల వర్కు ఆలస్యం అయింది. ఇపుడా ఆటంకము పోయింది. ఇపుడు భూములు వాళ్ళు యివ్వడానికి ఒప్పుకున్నారు. అక్కడున్న స్పెషల్ కలెక్టరు ల్యాండు అక్విజిషన్ కొరకు రు. 150 లక్షలు ఇచ్చి వారికి బట్వాడా చేయడం జరుగుతుంది. ఆ పని త్వరలో మొదలు పెడతాము: వెలుగోడు రిజర్వాయిరు నుండి ఆఫ్‌టేక్ పాయింట్ వరకు వివిధ

పనుల క్రింద రు. 824 లక్షలు ఖర్చు చేశాము. కడప జిల్లా వీరబ్రహ్మంస్వామి గారి మఠం రిజర్వాయర్ క్రింద రు. 402 లక్షలు ఖర్చు చేయడం జరుగుతుంది. నెల్లూరుజిల్లా కండలేరు రిజర్వాయరు క్రింద రు. 562 లక్షల ఖర్చు చేశాము. ఇలా వివిధ పనుల క్రింద-డిటెయిల్స్ చదవడం కష్టం కాబట్టి, నేను ఆ డిటెయిల్స్‌ను సభ ముందు వుంచుతాను.

శ్రీ ఎం. వి. మైసూరారెడ్డి :- సోమశిల ప్రాజెక్టుమీద ఎంత ఖర్చు పెట్టినారు: కండలేరు రిజర్వాయరుమీద ఎంత ఖర్చుపెట్టినది ఎస్టాబ్లిష్‌మెంటుమీద జరిగినదా, వర్క్సుమీద జరిగినదా ?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :- సోమశిల స్టేజి 1 సెపరేటుగా చేపట్టడం జరిగింది. స్టేజి 2 క్రింద దాదాపు రు. 7 కోట్లు ఖర్చుపెట్టడం జరిగింది. తెలుగు గంగ ప్రాజెక్టు క్రింద. స్టేజి 1 దీనికి సంబంధం లేదు. ఆ వివరాలు కావలసివస్తే తరువాత ఇస్తాము.

శ్రీ ఎం. వి. మైసూరారెడ్డి :- బిల్డింగ్సుకి, ఎస్టాబ్లిష్‌మెంట్సుకి ఎంత ఖర్చు పెట్టినారు ? వర్క్సుకి ఎంత ఖర్చుపెట్టారు ?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :- తెలుగుగంగకు మొత్తంమీద దాదాపు ఇప్పటికి రు. 67 కోట్లు ఖర్చుపెట్టడం జరిగింది. దానిలో లాండు ఎక్విజిషన్‌కి గాను రు. 11 కోట్లు. రాయలసీమలో దాదాపు రు. 333 లక్షలు సోమశిలక్రింద లాండు ఎక్విజిషన్ క్రింద ఖర్చుపెట్టడం జరిగింది. వర్క్సుకి రు. 57 కోట్లు ఇప్పటివరకు ఖర్చు అయిన సంగతి ఇంతకుముందే మనవిచేశాను. అంటే మొత్తం 67 కోట్లరూపాయలు ఇప్పటివరకు ఈ తెలుగుగంగ ప్రాజెక్టుపైన ఖర్చుపెట్టడం జరిగింది.

మిస్టర్ స్పీకర్ :- వర్క్సుమీద ఎంతఖర్చు అయింది అని అడుగుతున్నారు.

| | |
|---|---|
| Sri K. E. Krishna Murthy :- Expenditure on works and establishment, upto the end of 31st July, on Telugu Ganga Project. | Rs. lakhs) 5208.50 |
| Payments made by DOP, Srisailam Project | 557.00 |
| Land Acquisition | 160.81 |
| Works on Somasila Project | 327.00 |
| Land Acquisition and establishment | 333.64 |

శ్రీ ఎం.వి. మైసూరారెడ్డి :- మీరు డివిజన్‌వైజు ఎమౌంట్సు ఇచ్చారు. ఆ ఎమౌంటులో ఎస్టాబ్లిష్‌మెంటు కోసము రు. 4,119 లక్షలు ఖర్చుపెట్టడం జరిగింది. అంతేనా ?

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి :- అంటే శ్రీశైలం ప్రాజెక్టుమీది వర్క్సుకూడా కంప్లీటు అయ్యాయి కాబట్టి అవికూడా ఏడ్ చేయడం జరిగింది.

శ్రీ ఆర్. చెంగారెడ్డి :- కన్‌ట్రాక్టరు తెలుగుగంగ ఖర్చులో పనిచేస్తున్నారు. చాల మందికి బిల్లులు రాలేదు అని కంప్లయింట్స్ ఏమైనా ప్రభుత్వానికి వచ్చినాయా? ప్రభుత్వము వారి బిల్లులు పే చేసినారా? మద్రాసు రాష్ట్రము రు. 47 కోట్లు ఇచ్చినారు అన్నారు, దానికి సమానంగా మన ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు కూడా ఖర్చు పెట్టడానికి నిర్ణయం ఏమయినా తీసుకున్నారా? ఇప్పుడు ఎస్టాబ్లిష్‌మెంటుమీదనే ఎక్కువ ఖర్చు పెట్టారు. వర్క్సుమీద తక్కువ ఖర్చు పెట్టారు.

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి :- తమిళనాడు ఇచ్చిన 47 కోట్ల రూపాయలు కాక మన ప్రభుత్వమువారు దాదాపు 20 కోట్ల రూపాయలు దీనిపైన ఖర్చుపెట్టడం జరిగింది. ఇంత వరకు మాకు కంట్రాక్టర్సునుంచి కంప్లయింట్సు ఏమీ రాలేదు. ఇటువంటి బృహత్తరమైనటువంటి పథకాన్ని ఎటువంటి ఆటంకాలు ఉన్నా ఇది యథావిధిగా కొనసాగడానికి ఇంకా బడ్జెట్ నుంచి ఎడ్జస్టు చేసి ఇవ్వడానికి కూడా మేము తయారుగా ఉన్నామని మనవి చేస్తున్నాను.

డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి :- మాకు గుర్తున్నంతవరకు తమిళనాడు ప్రభుత్వం ప్రతి ఆరు నెలలకు 30 కోట్ల రూపాయలు ఈ బడ్జెట్‌కి ఇస్తామని మొట్టమొదట ఒప్పుకున్నారు, దానికి అనుగుణంగా దానికి అయ్యే ఖర్చుకుగాను అంటే మొత్తము ఖర్చు వెయ్యి కోట్లు అయితే 1/3 ఖర్చు తమిళనాడు వాళ్ళు 2/3 మనం పెట్టుకోవాలి. దీని ప్రకారం చూస్తే వాళ్ళు పెట్టిన దానికన్న మనం ఎక్కువ ఖర్చుపెట్టాలి. కాని మంత్రి గారు మనకు ఇక్కడ ఇచ్చిన లెక్కలనుబట్టి చూస్తే మొత్తం రు. 50 కోట్లు ఖర్చు పెట్టారు. ఇప్పుడు రు. 67 కోట్లు అయింది అన్నారు. అంటే ఏప్రిల్‌నుంచి అగస్టు వరకు అయిందేమో. అయినప్పటికి కూడా దాంట్లో 47 కోట్ల రూపాయలు తమిళనాడు గవర్నమెంటు ఇచ్చింది పోతే రు. 20 కోట్లు మనం పెట్టింది. పోతిరెడ్డిపాలెం హెడ్ రెగ్యులేటర్‌కి కూడ అయింది అంటున్నారు. అసలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తమిళనాడు ప్రభుత్వం ఇచ్చింది కాకుండా ఎంత ఖర్చు పెట్టింది? అసలు ఈ ప్రశ్న వేసిన ఉద్దేశం ఏమిటంటే తెలుగుగంగ పేరు చెప్పి నెల్లూరుకి నీరు ఇచ్చి రాయలసీమకు లేకుండా చేస్తారేమోననే భయము రాయలసీమ వాసులకు కలుగుతున్నది. ఇది రాయలసీమవాసులయొక్క ప్రయోజనంకోసం ఉద్దేశించబడింది అని చెప్పవలసిన అవసరం ఈ ప్రభుత్వానికి ఎంతైనా ఉంది. నెల్లూరుకి నీరు తీసుకుపోయేదానికి ఎంత ఖర్చు పెట్టబడింది, నిజంగా కడప జిల్లాకు ఎంత ఖర్చు పెట్టబడింది.

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి :- అధ్యక్షా, ఒక్క కర్నూలుజిల్లాలో వెలుగోడు రిజర్వాయరుకి రైతులనుండి ఆటంకాలు వచ్చినవి. మొత్తం 30 కోట్ల రూపాయలు తమిళనాడు ప్రభుత్వం ఇచ్చినా ఆ సంవత్సరం కేవలం రు. 8 కోట్లు మాత్రమే కర్నూలు జిల్లాలో

ఖర్చు చేయమని పెట్టారు. పనులు అన్నీ కూడా త్వరగా చేపట్టడానికి ఆటంకం జరిగింది. అప్పుడు మాత్రం పని తక్కువ జరిగింది.

కానీ గత 3 నెలలనుంచీ పనులుచాలా చురుకుగాచేపట్టడం జరిగింది, సభ్యులుకోరిన విధంగా డిస్ట్రిక్‌వైజ్ డిటెయిల్సు తయారు చేసి వారిముందు వుంచడానికి నాకు అభ్యంతరం లేదు. త్వరలోనే యిస్తాను. సభ్యులు "ఇది కేవలం నెల్లూరు జిల్లాకు మాత్రమే ఉపయోగించే పథకంగా తయారు చేశారు. రాయలసీమవాసులకు ఏ మాత్రం ప్రయోజనం కలుగలేదు" అంటూ ప్రశ్నించారు. ఇది అపోహ మాత్రమేనని తమ ద్వారా మనవి చేసుకుంటున్నాను. ఎందుకంటే ఈ ఎలైన్‌మెంట్ జరిగినప్పుడు రాయలసీమలోని ప్రతి సెంట్ భూమికి నీటిపారుదల జరుగుతుందని చెప్పడం జరిగింది. మరి ఆఫ్‌టేక్ గురించి, ఈరోజుసోమశిలనుండి పెన్నలో కలిపే ఛానల్‌లో లైనింగ్ ద్వారా 1500 క్యూసెక్సుతప్ప ఎక్కువ నీరు తీసుకుపోయే కెపాసిటీ లేదని, కనుక సభ్యులు అపోహ చెందవలసిన అవసరం లేదనీ, కృష్ణ నీరు అక్కడకు తీసుకు వెడతారని మనవి. సభ్యులు ఎన్నో వివరాలు కోరారు. తెలుగుగంగ వివరణలతో పుస్తకాలు కూడా యిచ్చాము.

డా॥ వై. ఎస్. రాజశేఖరరెడ్డి :- అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గడిచిన రెండు సంవత్సరాలో ప్రాజెక్టు మీద ఖర్చు చేసిన డబ్బు ఎంత ? తమిళనాడు ప్రభుత్వం యిచ్చిన రూ. 47 కోట్లు కాకుండా.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :- అధ్యక్షా, తమిళనాడు వారు యిచ్చిన రు. 47 కోట్లు కాకుండా మేము దాదాపు రు. 20 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. మొత్తం రు. 67కోట్లు ఇప్పటివరకు ఖర్చు చేశాము.

డా॥ వై. ఎస్. రాజశేఖరరెడ్డి :- గడిచిన 5-6 సంవత్సరాల్లో పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ దగ్గర ఖర్చు చేసింది మాత్రమే కాకుండా స్పెసిఫిక్‌గా 1983-84, 1984-85 సంవత్సరాల్లో తమిళనాడు ప్రభుత్వం యిచ్చింది కాకుండా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ స్కీమ్ మీద ఎంత ఖర్చు చేసింది ?

శ్రీ పి. జనార్థనరెడ్డి :- అధ్యక్షా, మంత్రిగారు టేబుల్ మీద పెట్టిన వివరాలలో తమిళనాడు నుండి వచ్చిన డబ్బు, ఖర్చు వివరాలు స్పష్టంగా వున్నాయి. ఉదాహరణకు యిప్పటివరకు 1983-84, 1984-85లో వ్యయం చేసింది రు. 50 కోట్ల 8 లక్షల రూపాయలు. తమిళనాడు నుండి వచ్చింది రు. 47 కోట్లు, టేబుల్ మీద పెట్టిన లెక్కల ప్రకారం మొత్తం మన ప్రభుత్వం చేసిన ఖర్చు రు. 3 కోట్ల 8 లక్షల రూపాయలు. ఇది వాస్తవమా ? కాదా ?

శ్రీ కె. కృష్ణమూర్తి : అధ్యక్షా, నేను ఇదివరికే మనవి చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వం ఈనాటి వరకు ఖర్చు చేసింది. 20 కోట్లు. తమిళనాడు ప్రభుత్వం ఇచ్చిన

రూ. 47 కోట్లు కాకుండా ఈ రూ. 20 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. పర్కింగ్ డిటెయిల్సు కావాలంటే మళ్ళీ టేబుల్ మీద పెడతాను.

శ్రీ జి. మల్లేష్ : వారు ఎందుకు తప్పుడు లెక్కలు యిచ్చారు ? చెప్పిన ప్రకారం ఇందులో రూ. 20 కోట్లు వేసి పెడితే బాగుండేది కదా ? వారు టేబుల్ మీద పెట్టింది తప్పు అన్నమాట.

మిస్టర్ స్పీకర్ : టేబుల్ మీద పెట్టింది కేవలం వర్క్సు పాయింట్ ఆఫ్ వ్యూలో ఏమో. ఎస్టాబ్లిష్‌మెంట్, ల్యాండ్ అక్విజిషన్ మొదలయినవి వుంటాయి కదా. అవి చూసి వుండలేదేమో. మీకు కావలసిన ఫిగర్స్ (బ్రేక్ ఆఫ్ ఫిగర్స్) ఇప్పించుతాను

శ్రీ జి. మల్లేష్ : ఖర్చు ఎక్కడ పెట్టారు అధ్యక్షా, ఎస్టాబ్లిష్‌మెంటు కాకుండా రూ. 50 కోట్ల ఖర్చా ? దీనిమీద ఎక్కడెక్కడ ఎంతెంత ఖర్చు చేశారో హాఫ్‌యాన్ అవర్ డిస్కషన్ ఎలా చేయాలి. పూర్తిగా మాకు అనుమాన నివృత్తి చేయవలసిన అవసరం ప్రభుత్వానికి వుంది.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్ : ముఖ్యమంత్రిగారు సమాధానం ఇస్తాను. నిశ్శబ్దంగా వుండండి.

ముఖ్యమంత్రి (శ్రీ యన్. టి. రామారావు) : అధ్యక్షా ఇప్పుడు చేసిన ఖర్చు రూ. 20 కోట్లలో రూ. 4.6 కోట్లు రెగ్యులేటర్ మీద ఖర్చు చెయడం, మిగతా రూ. 15 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. ఆయినా ఈనాడు ఎంత ఖర్చు చేశాము అనేది పెద్ద ప్రసక్తి కాదని గౌరవ సభ్యులకు సవినయంగా మనవి చేస్తున్నాను. ఎందుకంటే తమిళ నాడు ప్రభుత్వంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేసుకున్న అగ్రిమెంటు ప్రకారం 3 సంవత్సరాలు మనం ఏ మాత్రం ఖర్చు చేయవలసిన అవసవం లేదు. వారు ప్రతి సంవత్సరం రూ. 60 కోట్ల చొప్పున 3 సంవత్సరాలు యివ్వవలసి వుంటుంది అధ్యక్షా. మా ప్రభుత్వానికి తగినటువంటి ఆర్థిక వనరులు లేవు కనుక ఈ మూడు సంవత్సరాలు మీరే మాకు ముందు రూ, 60 కోట్లు చొప్పున యిస్తేనే ఇది సాధ్యం అవుతుందని నిష్కర్షగా చెప్పడం జరిగింది. ఆ ప్రకారం మనము ఎంత ఖర్చు చేస్తున్నాము, వారు ఎంత ఖర్చు చేస్తున్నారు అనే విచక్షణ లేకుండా వారు మనకు సంవత్సరానికి రూ. 60 కోట్లు ఇవ్వవలసిన బాధ్యత వున్నదని తమ ద్వారా సవినయంగా మనవి చేస్తున్నాను. ఈనాడు మనం ఎంత ఖర్చు చేశాము, ఎంత ఖర్చు చేస్తున్నాము అనేది లేకుండా, ఖర్చు చేయలేకపోయినా సరే అనుకున్నమాట ప్రకారం సంవత్సరానికి రూ. 60 కోట్లు యివ్వవలసిన బాధ్యత వారికి వుందని మనవి. కాబట్టి ఈనాడు ప్రభుత్వం ఎంత ఖర్చు చేసిందనే విషయం పెద్ద ప్రసక్తి కాదు. మనలో మనం లేనిపోని విషయాల కోసం అనవసరంగా తర్జనభర్జనలు

చేయవలసిన అవసరం లేదు. ప్రభుత్వం ముఖ్యంగా ఏదైనా అవసరం వున్నప్పుడు సుస్పష్టంగా వారికి తెలియజేయడం జరుగుతూ వుంది. వారు మాకు ఇవ్వవలసిన డబ్బు విషయంలో ఎప్పటికప్పుడు పంపించవలసిందిగా కోరడం జరుగుతోంది. ఈ విధంగా ప్రభుత్వం ఎంత ఖర్చు చేసింది, ఏమి చేసింది అని లేనిపోని విషయాలు బజారులో పెట్టడం మంచిదికాదు. 3 సంవత్సరాలు వాళ్ళే మాకు 60 కోట్ల రూపాయల చొప్పున ఇవ్వవలసి వుంటుంది.

(ఇంట్రప్షన్సు)

డా॥ వై. యస్. రాజశేఖరరెడ్డి : కావాలనే ఈ ఇస్యూ డైవర్టు చేస్తున్నారు. రూ. 60 కోట్లు వాళ్ళు ఇవ్వలేదు. దానిగురించి మాట్లాడకుండా బుద్ధిపుట్టినట్లు బజార్‌లో పెట్టడం అంటే ఎలా ? ఇది బజారా ? పాయింట్ ఆఫ్ ఆర్డర్ అధ్యక్షా, బజారులో పెట్టడం అంటారా ఏమిటండీ? ఇది రోడ్డు అయిపోయిందా? దిస్ ఈజ్ మై పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్.

Mr. Speaker : No Point of Order during question hour Please sit down, whatever is spoken without my permission will not go on record.

శ్రీ యన్. టి. రామారావు :- అధ్యక్షా, ప్రజలకోసం ప్రభుత్వం చేస్తున్నటువంటి ప్రభుత్వం పరిరక్షించుకుంటున్న హక్కులను గౌరవనీయమైన సభవారు సభ్యులుకూడా పరిరక్షించాలని కోరుతున్నాను. లేనివాటికోసం ఏవో అపోహలు కల్పించడం, వారు మనలను ప్రశ్నించే అవకాశాన్ని మనం కల్పించడం మంచిదికాదని సవినయంగా మనవి చేస్తున్నాను. ఈ విషయంలో తమిళనాడు ప్రభుత్వం వారు మీరు ఎంత ఖర్చుపెట్టారు? మేము దానికి ప్రత్యామ్నాయంగా ఎంత ఖర్చుచేయాలి. అని అడిగే హక్కులేదని స్పష్టిగా మనవి చేస్తున్నాను. ఏమయినా సరే వారు లెక్కలు అడగకుండానే రూ: 60 కోట్లు ప్రతి సంవత్సరం మాకు ఇవ్వవలసిన బాధ్యత వున్నది. వారు ఆ అగ్రిమెంటును గుర్తించి, ఆ విధంగా ఆర్థిక సహాయం చేయాలి. అప్పుడే 5 సంవత్సరాల కాలంలో అనుకున్న విధంగా ప్రాజెక్టు పూర్తి అవుతుంది. ఒకవేళ వారు ఆర్థికంగా ప్రభుత్వానికి డబ్బు ఇవ్వ లేకపోతే వారే దానికి అడ్డు చెప్పినట్లు అవుతుందని. సకాలంలో నిర్వర్తించలేని విధానం కల్పించినట్లు అవుతుందని మనవి.

శ్రీ యం. బాగారెడ్డి :- ముఖ్యమంత్రిగారు చెప్పారు బాగానే ఉంది. కాని ఒక్క విషయం ఏమిటంటే మన రాష్ట్ర ప్రభుత్వం 20 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టిలేదని మంత్రిగారు అన్నారు. కాని ఇక్కడ లిఖిత పూర్వకంగా ఇచ్చిన సమాధానంలో ప్రభుత్వం 1983-84 వ సంవత్సరంలో 3 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడం జరిగింది అని వారే పేర్కొన్నారు తప్ప ఈ సభలోని గౌరవ సభ్యులెవరూ ప్రభుత్వం రు. 3 కోట్లు

ఖర్చుపెట్టిందని నేరం మోపలేదు. ప్రభుత్వం నుంచి వచ్చిన ఫ్యాక్ట్ అండ్ ఫిగర్స్ చెపుతూ ముఖ్యమంత్రిగారు 'బజారులో పెట్టడం' అన్నారు. శాసన సభలో వచ్చే ఏ విషయమైనా ప్రెస్‌కు పోతుంది. అలాంటప్పుడు దీనిని బజారు అనడం, ఇక్కడ మాట్లాడే విషయాలు బజారులో పెట్టడం అని అనడం సమంజసం కాదని మనవి చేస్తున్నాను.

డా॥ వై. ఎస్. రాజశేఖర్‌రెడ్డి :- ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ 'ఇది బజారులో పెట్టడం' అని అన్నారు.

(అంతరాయము)

అసలు మేము మాట్లాడడానికి అవకాశం ఇచ్చే హౌస్ ఇదేనా ?

Let me be clear about it.

అసలు ఈ హౌస్‌ను సక్రమంగా రన్ చేసుకొనే ఉద్దేశం తెలుగుదేశం పార్టీకిగాని. వారి నాయకులుకుగానీ ఉందా లేదా ? వారికి లేకపోతే మాకూ ఉండవలసిన పని లేదు.

[ అంతరాయము ]

మిస్టర్ స్పీకర్ :- మీరు చెప్పవలసింది చెప్పండి.

Dr. Y. S. Rajashekhar Reddy : These are derogatory remarks made by the Chief Minister. He has referred this august House as 'bazar'.

ఇదేదో 'బజారులో పెట్టడం' అనే మాటను ఈ ఆగస్టు హౌస్‌కు ఉపయోగించారు. ఇది పూర్తిగా అన్ పార్లమెంటరీ, దయచేసి దీనిని రికార్డులోనుంచి తొలగించాలని కోరుతున్నాను. ఇక రెండవ విషయం ప్రతి సంవత్సరం తమిళనాడు ప్రభుత్వం వారు మనకు 30 కోట్ల రూపాయలు ఇవ్వాలికదా. ఎందుకు ఈ డబ్బును తీసుకురాలేకపోయారు? ఇది ప్రభుత్వ లోపమా కాదా ?

శ్రీ ఎన్. టి. రామారావు :- కొన్ని విషయాలు బయటపెడితే ఇంకొకరికి లేనటువంటి హక్కులు కల్పించినట్లు అవుతుందనే భావంతో నేను చెప్పాను. మనం ఎంత ఖర్చు పెడుతున్నామనే విచక్షణ లేకుండా. ఆ విషయం అడగకుండా 60 కోట్ల రూపాయల చొప్పున ఇవ్వవలసిన బాధ్యత తమిళనాడు ప్రభుత్వానికి ఉందని మనవిచేశాను. అందువల్ల ఈ విషయంలో మనం తర్జనభర్జనలు చేసుకుంటూ ఉంటే అది వారికి అలుసుగా వుంటుందేమో అని చెప్పాను.

శ్రీ పి. జనార్దన్‌రెడ్డి :- "బజారు" అని అన్న సంగతి చెప్పండి.

(అంతరాయము)

శ్రీ పి. జనార్దన్‌రెడ్డి, డా॥ వై. ఎస్. రాజశేఖరరెడ్డిగారలు లేచి నిలబడ్డారు.

శ్రీ ఎన్. నరసింహారెడ్డి :- ఎంతసేపూ కాంగ్రెస్-ఐ వాళ్ళనూ, తెలుగుదేశం వాళ్ళనూ అలా చేస్తున్నారు. మిగతా పార్టీలవారికి మీరు సమయం ఇవ్వరు.

1. Rs. 4 lakhs deposit in the joint account of institution and Director of Employment and Training.

2. Institute in which hostel facilities are not proposed to be provided for the trainees—3 acres. In addition to accommodation, equipment. tools and staff etc., should be provided as per norms prescribed by the Director-General of Employment and Training.

CATEGORY IV :

(501 to 1000 Seats)

1. Rs. 5 lakhs deposit in joint account of Industrial Training Institute and Director of Employment and Training.

2. Institute in which hostel facilities are not proposed to be provided for the trainees—5 acres. In addition to accommodation, equipment, tools and staff etc,, should be provided as per norms prescribed by the Director General of Employment and Training.

For every additional Unit / Trade in the existing Industrial Training Institutes :

1. Rs. 25,000/- for every additional unit in the existing trade should be credited in Bank deposit in the joint account of Industrial Training Institute and Director of Employment and Training. In addition to accommodation, equipment, tools and staff etc., should be provided as per norms of the Director-General of Employment and Training.

2, Rs. 50,000/- for every newtrade per unit should be deposited in the joint account of Industrial Training Institute and Director of Employment and Training in bank- In addition to accommodation, equipment. tools and staff etc. should be provided as per norms of the Director-General of Employment and Training.

The amount so credited in a bank in a joint account of Industrial Training Institute and Director of Employment and Training will be released in appropriate instalments after ins-

pection from the date of starting the institute, to fulfill the deficiencies in Equipments/Buildings if any.

2. The institute shall adopt the standards laid down by the National Council for Vocational Training in the matter of syllabi, scale of tools and equipment, shop layout, methods of training and trade testing, in force from time to time.

3. Institute shall not be eligible for any financial assistance what-soever either towards recurring or non-recurring expenditure of the institution.

4. Each institute shall be registered as society under the Society Registration Act in force.

5. Each institute shall have a governing Council with Director of Employment and Training, Andhra Pradesh or his nominee as a member there of representing the State Government.

6. The requisite number of instructional and supervisory staff as per norms should be provided. They should be qualified and possess experience for their posts, as laid down by Government.

7. There shall be a staff selection committee for each institute for recruitment of staff to various categorie of posts with the Director of Employment and Training, Andhra Pradesh or his nominee as member thereof.

8. The intake into each institution shall be as prescribed by the norms of the National Council for Training in Vocational Trades, New Delhi and by the State Government from time to time.

9. The staff selection committee shall also include a member representing the State Council for Training in Vocational Trades,

10. The institute shall provide facilities for regular inspection by the officers of the state and Central Government and implement any recommendations made by them for improvement of Training standards.

The Director of Employment and Training, Andhra Pradesh, Hyderabad and Director-General of Employment and Training New Delhi, shall have the right to send the Inspection team every year to assess the academic standards of the institution and examine the adequacy of the facilities available in the institution. The advice tendered by the inspection team shall be binding on the management of the institution.

The Director of Employment and Training, Andhra Pradesh, Hyderabad and Director-General of Employment and Training, New Delhi, shall have the right to inspect the institution with regard to the administration of the institution and submita report to Government.

11. The admissions shall be made as per the norms and conditions prescribed by the Director-General of Employment and Training, New Delhi, and the State Government from time tó time.
12. Training session shall have to confirm to the All India dates for starting sessions.
13. The age limit, minimum educational qualifications for admission to the institution shall be as prescribed by the National Council for Vocational Training, New Delhi and State Government as the case may be.
14. Admission into the institutions shall be made in accordance with the provisions of the Andhra Pradesh Educational Institutions (Regulation of admissions and prohibition of capitation fee) Act, 1983 (Act No. 5 of 1983) and the rules made thereunder.
15. Trainees have to be put up for trade tests in the All India Trade Tests to be conducted by the National Council for Vocational Training.
16. Trade Test shall be conducted in the institute premises or in any centre or place as allotted by the Director of Employment and Training in accordance with the procedure to be prescribed by the National Council for Vocational Training.
17. The Government shall have the right to alter the percentage of stats reserved for various categories.
18. All the amounts collected by the institutions by way of fees etc., shall be duly accounted for. Accounts should be maintained as prescribed by the Director of Employment and Training/State Government.

19. In case it is found that the institute fails to maintain the prescribed standards or in any way refuses to adopt the standards prescribed by the National Council for Vocational Training, the recognisation will be withdrawn. The institute will be affiliated to the National Council for Vocational Training through the State Council for Vocational Training to whom it should look for guidance and instructions in all matters relating to training.

20. The Government shall reserve the right to take over the management with all the assets at any time without payment of any compensation to the Society running the institutions.

21. It shall also be open to Government to take over the institution with all the assets without payment of any compensation, if the institution is mismanaged or the conditions laid down are not complied with.

22. The maximum tution fee inclusive of other special fees that shall be collected by the Private Industrial Training Institutes will be as notified in G. O. Ms. No. 235, Labour, Employment, Nutrition and Technical Education Department, dated : 8-8-1984 in exercise of the powers conferred by Section 7 (1) of Andhra Pradesh Educational Institutions (Regulation of Admissions and prohibition of capitation fee) Act, 1983 and other orders issued from time to time.

23. The establishment of any Private Industrial Training Institute or introducing of new Trade / new Units in any existing private Industrial Training Institute shall be in accordance with the provisions of the Andhra Pradesh Education Act, 1982 or the rules made thereunder.

24. New Industrial Training Institutes or new trade / new units in the existing Industrial Training Institutes shall be started only after getting the approval of the Director of Employment and Training.

25. The discretionary powers to permit or to reject the applications for starting new I. T. I. or new trade / additional units in the existing I. T. Is. are vested with the Director of Employment and Training.

## Noise Menace from Religious Places

19—

241 Q. — Sri Koneru Nageswara Rao : Will the Minister for Endowments and Housing be pleased to state.

(a) whether it is a fact that the State Government are contamplating to convene a meeting with all the religious Heads to discuss about the various methods to curtail noise menace from religious places ;

(b) if so, the time by which it is likely to take place ; and

(c) if not, the reasons therefor ?

19—

21 A. — (a) No, Sir.

(b) Does not arise.

(c) Does not arise.

## Acquisition of Lands at Mogalkanala

20—

56 Q. — Sri Baddam Bal Reddy : Will the Minister for Municipal Administration be pleased to state :

(a) whether Hyderabad Urban Development Authority has acquired land at Mogalkanala in Hyderabad city ; and

(b) if so, when it will take up development works ?

20—

56 A. — (a) & (b) There are no proposals of Hyderabad Urban Development Authority to acquire the land at Mogalkanala in Hyderabad city so far.

# CALLING ATTENTION MATTERS

Re : Forcible Eviction of 10 of miles of Bhaskara Rao pet Colony at Vijayawada by the Commissioner of Municipal Corporation.

మునిసిపల్ పరిపాలన శాఖ మంత్రి (శ్రీ కె. కళా వెంకటరావు) :- విజయవాడలో 23 ఎకరాల 53 సెంట్లు విజయవాడలోని భాస్కరరావుపేట మురికివాడ విస్తీర్ణం 28 ఎకరాల 53 సెంట్లు. అది ప్రభుత్వ భూమి 1978 వ సంవత్సరంలో ఆ స్థలంలో ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణాసంస్థ బస్సు కాంప్లెక్సు నిర్మించాలని నిర్ణయించడ

మైంది. దానికి బదులుగా మురికివాడలో నివసిస్తున్న వారికి పునరావాసం కల్పించడానికిగాను 59 ఎకరాల 69 సెంట్ల భూమిని రోడ్డురవాణా సంస్థ కేటాయించింది. ఆ భూమిని విజయవాడ-గుంటూరు-తెనాలి పట్టణాభివృద్ధి సంస్థ అధీనంలో వుంచగా ఆ సంస్థ 1979 సర్వే జరిపి, రాణిగారి తోటలో ఒక్కొక్కరికి 40 చదరపు గజాలు కేటాయించి పునరావాసం కల్పించడానికి 2424 మందిని అర్హమైన ప్రయోజన దారులుగా గుర్తించింది అనుమతించిన లే అవుట్ ప్రకారం ఉండే మొత్తం ప్లాట్లు 2070, 1740 ప్లాట్లకు ప్రయోజన దార్లకము కేటాయించారు. ఇందులో పట్టణాభివృద్ధి సంస్థవారు 1513 ప్లాట్లను విజయవాడ మునిసిపల్ కార్పొరేషనువారు 227 ప్లాట్లను కేటాయించారు. 1176 ప్లాట్లలో ఈ నిర్మాణాన్ని పట్టణాభివృద్ధి సంస్థ చేపట్టింది.

2. ఆక్రమణదారులు ఖాళీచేసి యిచ్చిన కొంతభాగం భూమిని మాత్రమే ఆంధ్ర ప్రదేశ్ రోడ్డు రవాణాసంస్థ పరం చేయగా వారు మొత్తం విస్తీర్ణం భూమిని ఒకే పర్యాయము తమకు ఇస్తేనే తప్ప బస్సు కాంప్లెక్సు నిర్మాణం పనిని చేపట్టడానికి వీలుపడదని తెలియజేశారు, 13-6-1984 తేదీన ఒక పర్యాయం 20-6-1984 తేదీన మరో పర్యాయం మొత్తం రెండుసార్లు ఆక్రమణల తొలగింపు పనిని పూర్తి చేయడానికి ప్రయత్నించగా స్థానిక నాయకులు కల్పించుకున్నందువల్ల ఆ పనిపూర్తికాలేదు.

విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ చేపట్టిన వివిధ అభివృద్ధి, కార్యక్రమాలు చర్చించడానికి కృష్ణాజిల్లా కలెక్టరు అధ్యక్షతన 1-4-85 తేదీన జరిగిన సమావేశానికి మేయరు, ఇద్దరు మాజీ మేయర్లు, ఒక స్థానిక సభ్యుడు, ఇద్దరు కార్పొరేషను సభ్యులు హాజరైనారు. ఆ సమావేశంలో భాస్కరరావు పేటలోని అక్రమ ఆక్రమణదారులను సాధ్యమైనంత తొందరగా ఖాళీ చేయించాలని. ఈ పని అంచలవారీగా కాకుండా ఒకేసారి చేయించాలని నిర్ణయించడం జరిగింది. ఆ వివరాలను ఖరారు చేయడానికిగాను మేయరు, కమీషనరు. సబ్ కలెక్టరు, విజయవాడ-గుంటూరు-తెనాలి పట్టణాభివృద్ధి సంస్థ వైస్ చైర్మనుతో కూడిన ఒక ఉపసంఘాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఆ ఉపసంఘం వారు 19-4-85 తేదీన సమావేశమై అక్రమ ఆక్రమణదారు లందరిని ఖాళీ చేయించే రెవిన్యూ శాఖ సమకూర్చిన భూములలో శాశ్వత, తాత్కాలిక పునరావాసం కల్పించాలని నిర్ణయించారు. 27-4-1985 తేదీన కమీషనరు, సబ్-కలెక్టరు విలేఖరుల సమావేశాన్ని ఏర్పాటుచేసి 28-4-85 తేదీన ఆక్రమణదారులను ఖాళీ చేయించి వారికి ప్రత్యామ్నాయ స్థలాలలో పునరావాసం కల్పించే కార్యక్రమాన్నిగూర్చి వివరించారు. ఈ విషయం స్థానిక నాయకులకుకూడ తెలియజేశారు. 28-4-85 ఉదయం 8-30 గంటలకు ఖాళీ చేయించే పని జరుగుతూ వుండగా, మేయరు, స్థానిక కార్పొరేటరు, స్థానిక నాయకుడు అక్కడకు వచ్చి ఖాళీ చేయించే కార్యక్రమానికి అభ్యంతరం తెలియజేసి, కొన్ని అంశాలను చర్చించడానికిగాను ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని పట్టుబట్టారు. ఖాళీ చేయించే పనిని తాత్కాలికంగా ఆపుచేసి, కమీషనరు క్యాంపు ఆఫీసులో అత్యవసర సమావేశం జరిపారు. ఖాళీ చేసేవారికి ఇచ్చే ఒక్కొక్క ప్లాటు విస్తీర్ణాన్ని 60 చ॥ గ॥ లకు పెంచాలని

తాము గుర్తించిన మరో 414 కుటుంబాల వారికికూడా స్థలాలను కేటాయించాలని అధికారులు కోరారు.

ఈ పని జరుగుతున్నప్పుడు పోలీసు సిబ్బందిని దూరంగా ఉంచాలని అక్రమ ఆక్రమణదారులను ఖాళీ చేయించే బాధ్యత తాము వహిస్తామని అనధికారులు తెలియజేశారు. 1983 ఓటర్ల జాబితాలో వారిపేర్లు ఉన్నట్లయితే ఆ కొత్త కుటుంబాలవారి విషయాన్ని పరిశీలించడానికి విజయవాడ కమీషనరు, సబ్-కలెక్టరు హామీ ఇచ్చారు. ఆ ప్రాంతంలో పోలీసు బలగాన్ని చాలవరకు తొలగించి కొంతమంది పోలీసులను మాత్రమే అక్కడ ఉంచడం జరిగింది. ప్రారంభంలో ఖాళీ చేయించే పని మందకొడిగా సాగింది. ఆ ప్రాంతములోని శాశ్వత కట్టడాలకు పడగొట్టడం తమవల్ల కావటంలేదని పనివాళ్ళు తెలియజేశారు. అందువల్ల 29-4-85 తేదీన అక్కడకు ఒక బుల్ డోజరును తెప్పించి, తమ తమ గృహోపయోగ వస్తువులను తీసివుంచుకోవడంలో మురికివాడ నివాసులకు సహాయం కల్పించిన తరువాత పక్కా ఇళ్ళను పడగొట్టడం ప్రారంభించారు. నిర్వాసిత కుటుంబాలవారికి తాత్కాలిక ప్రత్యామ్నాయ స్థలాలను ఇచ్చారు.

5. శాశ్వత కట్టడాలను పడగొట్టి పనిపూర్తి అయిన తరువాత, నిర్వాసితులైన కుటుంబాలవారికి కొత్తగా కేటాయించిన ప్రాంతాలకు వారి ఇంటి సామాగ్రిని రవాణా చేయడానికిగాను సంస్థ ఏర్పాట్లు చేసింది. నిర్వాసిత కుటుంబాలకు త్రాగడానికి మంచినీరు, షామియానాలు, లైట్లు తదితర ఏర్పాట్లు చేయడంకూడా జరిగింది. 1985. ఏప్రిల్ 28, 29 తేదీలలో అన్నం పొట్లాలు, 200 క్వింటాళ్ళ బియ్యం, 18 క్వింటాళ్ళ పప్పుధాన్యంకూడా పంపిణీ చేశారు. ఇందుకుగాను రూ. 33,686/- లు ఖర్చు అయింది.

6. ఖాళీ చేయించే పని పూర్తి అయిన తరువాత సబ్-కలెక్టరు ఒక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఆ సమావేశానికి మేయరు, మాజీ మేయర్లు...స్థానిక శాసన సభ్యునితో కలుపుకొని స్థానిక నాయకులు హాజరయ్యారు. ఖాళీ చేయించే సమయంలో చేసిన ఏర్పాట్లకు వారు సంతృప్తిని ప్రకటించారు. భూసేకరణ పూర్తి అయినమీదట ఖాళీ చేయించిన కుటుంబాలవారికి వివిధ ప్రాంతాలలో శాశ్వత పునరావాసం ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవడం జరుగుతున్నది.

7. అందువల్ల, స్వయంగా మేయరు కార్పొరేటర్లు పలుసార్లు కోరినప్పటికీ కమీషనరు ప్రత్యక్ష పర్యవేక్షణలో ఇండ్లను పడగొట్టారనడం వాస్తవం కాదు. వివిధ సమావేశాలలో తీసుకొన్న నిర్ణయాల కనుగుణంగా కమీషనర్ తన విధ్యుక్త ధర్మాన్ని నిర్వర్తించారు.

శ్రీ యు. రామచంద్రరాజు :- అధ్యక్షా, సమావేశములో తీసుకున్న నిర్ణయాల ప్రకారం కమీషనర్ తమ బాధ్యతను నిర్వరిస్తారని అని చెప్పడం జరిగింది. బుల్ డోజ

గ్లను ఉపయోగించాలని ఆ సమావేశంలో నిర్ణయం తీసుకోలేదు. కలెక్టరు, సబ్‌కలెక్టరు ఇతరులతో జరిగిన సమావేశంలో నెలరోజుల వ్యవధిలో భవానీపురంలో వారికి ప్రత్యామ్నాయంగా సైట్ ఎక్వైర్ చేసి ఇవ్వబడుతుందని రాణీతోటవారి దగ్గర ఏర్పాటు చేస్తామని చెప్పడం జరిగింది. 40 గజాలు గాక 72 గజాలు ఇస్తామని కూడా చెప్పడం జరిగింది. తెల్లవారుఝామున నాలుగు గంటలకు బుల్‌డోజరు తీసుకువచ్చి పడగొట్టారు. సామాను బయటపెట్టుకుంటాము అని చెప్పినా వినలేదు. కిలో రెండు రూపాయలకు బియ్యం అమ్మే దుకాణందారు పది నిమిషాలు టైమ్ ఇస్తే బస్తాలు బయట పడవేసుకుంటాను అని చెప్పినా వినకుండా కూలగొట్టారు. ఒకప్పుడు ఇండ్లు కాలిపోయినప్పుడు సిమెంటు రేకులు సప్లయి చేస్తే ఇప్పుడు వాటిని తీసుకుంటాము కాస్త అవకాశం ఇవ్వండి అని అడిగినా సిమెంటు రేకులు ఊడదీసుకోటానికి కూడా అవకాశం ఇవ్వకుండా కూలగొట్టారు. బుల్‌డోజర్లు ఉపయోగిస్తామని ఆ నాటి సమావేశంలో తెలియపరచలేదు.

శ్రీ కె. కళావెంకటరావు. :- భవానిపురంలోని 27 ఎకరాల స్థలం విషయంలో అది కోర్టులో వున్నందువల్ల అది చేయలేకపోయారు. అది కోర్టు లిటిగేషన్‌లో వుండటం వల్ల తొందరగా చేయడం సాధ్యం కాదు. పాయికాపురంలో వారికి పునరావాసం కావాలంటే కమీషనర్ చేయగలరని మనవి చేస్తున్నాను.

భాస్కరరావుపేట యిప్పటికి 75 సంవత్సరాల నుండి అక్కడ వుంది. గత 38 సంవత్సరాలలో వివిధ ప్రభుత్వాలు అనేక ప్రకటనలు చేశాయి పెద్ద పెద్ద బిల్డింగ్సు కట్టడానికి కాని 1978 లో మాత్రము రాణితోటలో ప్రభుత్వం సైట్ యివ్వడానికి హౌసింగు స్కీం క్రింద వారికి రుణాలు యిచ్చి యిండ్లు కట్టుకోడానికి జరిగిన ఒప్పందం ఫలితంగా ఎవరూ బలప్రయోగం లేకుండానే వాలంటరీగా వెళ్ళి కేటాయించిన సైట్‌లో ఇండ్లు కట్టుకున్నారు. అదే రకంగా ప్రత్యామ్నాయ సైట్ భాస్కరరావుపేట కాకపోతే మరొక చోట భవానీపురములో యివ్వడానికి ఆమోదించిన తరువాత-ప్రజలందరు కూడా ఆమోదించిన తరువాత-బుల్‌డోజర్సును ప్రయోగించి మొత్తం కూల్చవలసిన అవసరం ఏమిటి? రెండవ విషయం. ఆరవ తేదీనాడు యీ కూల్చబడిన చర్యలు జరిగిన తరువాత, కలెక్టరు, సబ్ కలెక్టరు, మేయరు, నేను పాల్గొన్న సమావేశం యొక్క మినిట్సు వున్నది. వాటి ప్రకారం భవానీపురంలో 27 ఎకరాలకు ఎవిక్షను నోటిఫికేషను చేస్తున్నామన్నారు. దానికి ఏ రకమైనటువంటి స్టే రాకుండా, ఆ నోటిఫికేషను మీద ఎవరైనా స్టే కొరకు పిటిషను యిస్తే వితౌట్ నోటీస్ స్టే యివ్వడానికి వీలు లేదని కోర్టు దృష్టికి తీసుకువెళ్ళే జాగ్రత్త తీసుకుంటామని కలెక్టరుగారు చెప్పారు. కాని ఏమి జరిగింది ? చీకారెడ్డి మరి కొద్దిమంది స్టే తీసుకువచ్చారని-నోటిఫికేషను జరిగిన వెంటనే-కార్పొరేషను 12 లక్షలు కట్టాలని కలెక్టరు ఆదేశించారు. ఆ 12 లక్షలను కమీషనరు ప్రభుత్వానికి చెల్లించడం జరిగింది. అంతకు పూర్వం ఏదైతే పాయకపురం అంటున్నారో, మాచవరం డౌన్ అంటున్నారో యీ భవానీపురం సైట్...

మిస్టరు డిప్యూటీ స్పీకరు :- రాజుగారు మీరు ప్రశ్న వేయండి.

శ్రీ కె. కళావెంకట్రావు :- అధ్యక్షా, భవానీపురములో వున్న 23 ఎకరాలలో ఎంత మందికి వస్తే అంత మందికి యిచ్చి మిగతా వారికి పాయకాపురం, మాచవరంలలో ఎక్కడ కోరుకుంటే అక్కడ స్థల నిర్ణయం చేసి వారికి యివ్వడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ వి. మోహన రంగారావు :- అధ్యక్షా, నాకు అవకాశం యివ్వాలి...

మిస్టరు డిప్యూటీ స్పీకరు :- కూర్చోండి...

## GOVERNMENT BILL

## ANDHRA PRADESH CO-OPERATIVE SOCIETIES (AMENDMENT) BILL, 1985

Mr. Deputy Speaker : On the 14th August the Hon' ble Minister for Co-operation moved the motion for referring the Andhra Pradesh Co-opeative Societies (Amendment) Bill, 1985, to Select Committee.

The question is :

'The Andhra Pradesh Co-operative Societies (Amendment) Bill, 1985 be referred to a Select Committee consisting of —

1. Sri Y, Ramakrishnudu, Minister for Co-operation
2. Sri R. Sobhanadri Choudary
3. Sri D. Veeraiah Choudhary
4. Sri U, Venkateshwarulu
5. Sri C. Ananda Rao
6. Sri N. Raji Reddy
7. Sri B. Sanjiva Rao
8. Sri C. Ramachandraiah
9. Sri G. Appala Suryanarayana
10. Sri I. Thimma Reddy
11. Sri N. Amarnatha Reddy
12. Sri A. Dharma Rao
13. Sri Ch. Rajeswara Rao
14. Sri N. Raghava Reddy
15. Sri Ch. Vidyasagar Rro'.

The motion was adopted and the Bill was referred to the Select Committee.

Mr. Deputy Speaker : I nominate Sri Y. Ramakrishnudu, Minister for Co-operation as the Chairman of the Committee.

(The Bill was referred to the Select Committee)

## PAPERS LAID ON THE TABLE

### 24th Annual Report of the Thungabhadra Steel Products Ltd., for the Year 1983-84

Minister for Major and Mediuim Irrigetion (Sri K. E. Krishna Murthy) : Sir, I beg to lay : "A copy of the 24th Annual Report for the year 1983-84 of the Thungabhadra Steel Products Limited together with Auditor's Report thereon as required under section 619 A (2) of the India Companies Act, 1966.'

### G. O. Ms. No. 452, Revenue, Dated 4-5-1985

Minister for Commercial Taxes (Sri P. Ashoka Gajapathi Raju) : Sir, I beg to lay "A copy of G. O. Ms. No. 452, Revenue. dated 4-5-1985, annulling the order of the Andhra Pradesh Administrative Tribunal, as required under clause (6) of Article 371-D of the Constitution of India.

### G. O. Ms. No· 347, Revenue, Dated 3-4-1985

Sri P Ashoka Gajapathi Raju : Sir, I beg to Lay A copy of the notification containing the amendment to the Andhra Pradesh Entertainments Tax Rules, 1939 issued in G. O. Ms. No. 347, Revenue, dated 3-4-1985 and published in rules supplement to Part-II Extraordinary of the Andhra Pradesh Gazette dated 3-4-1985, as required under Sub-Section (6) of section 16 of the Andhra Pradesh Entertainments Tax Act, 1939.

Mr, Deputy Speaker : Papers laid on the Table.

## GOVERNMENT BILL

### ANDHRA PRADESH UNIVERSITY ACTS (SECOND AMENDMENT) BILL, 1985

శ్రీ జె. ఆర్. పుష్పరాజ్ :- (తాడికొండ) అధ్యక్షా, యూనివర్సిటీ చట్టాలకు సవరణలు చేస్తూ విద్యాశాఖా మంత్రిగారు ప్రవేశపెట్టినటువంటి ఈ బిల్లును పూర్తిగా

సమర్థిస్తున్నాను. దీని పూర్వాపరాలు లోతుగా వెళ్ళి చర్చించవలసిన అవసరం ఎంతైనా వుంది. 1976 కు ముందు......

శ్రీ వి. మోహనరంగారావు :— (విజయవాడ) అధ్యక్షా, ఇందాకటినుండి అడుగుతున్నాను. నాకు అవకాశం ఇవ్వండి. స్థానిక శాసనసభ్యులకు అవకాశం యివ్వరా? అక్కడ బుల్‌డోజర్సునుపెట్టి మొత్తం కూల్చారు. అయిదుగురు చనిపోయారు, సీరియస్ విషయం, ఆ సమస్యమీద మాట్లాడడానికి నాకు అవకాశం ఇవ్వాలి.

శ్రీ యం. బాగారెడ్డి :— నోటీసు ఇచ్చినవారికి అవకాశం ఇవ్వాలి.

మిస్టరు డిప్యూటీ స్పీకరు :— నోటీసు ఇచ్చిన వారికి అవకాశం యిచ్చాను.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :— వారు స్థానిక శాసనసభ్యులు. అవకాశం ఇవ్వండి.

మిస్టరు డిప్యూటీ స్పీకరు :— ఆ విషయం అయిపోయింది, మరో విషయానికి వెళ్ళిపోయాము, అవసరమయితే ఇంకొకసారి నోటీసు ఇవ్వండి. ఇంకొకరోజు పెడతాము.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :— వారు స్థానిక శాసనసభ్యులు, వారికి అవకాశం ఇవ్వండి.

మిస్టరు డిప్యూటీ స్పీకరు :— ఇది అయిపోయిన తరువాత.

శ్రీ జె. ఆర్. పుష్పరాజ్ :— 1976 కు ముందు యీ రాష్ట్రములో వున్నటువంటి యూనివర్సిటీలకు ఎన్నికలు జరిగాయి. అయితే ఎలక్షను ఎలిమెంటు ఎంత వస్తున్నదనేది గమనిస్తే 2/3 వ వంతు నామినేషను మీద ఆనాడు జరిగేది. కేవలం 1/3 వ వంతు మెంబర్సుకు ఎలక్షన్సు జరిగినవి. తద్వారా 1/3 వ వంతు మెంబర్సుగా ఎన్నిక అయ్యే సిండికేటు మెంబర్సు కేవలం యిద్దరు ముగ్గురు మాత్రమే. ఈ విషయాన్ని మనము గమనములో పెట్టుకోవలసిన అవసరం ఎంతైనా వుంది. 1976 వ సంవత్సరములో శ్రీ జలగం వెంగళరావు గారు ముఖ్యమంత్రిగా వున్నవారు, అప్పటి విద్యాశాఖా మంత్రిగారు శ్రీ యం.వి. కృష్ణారావు ఒక సవరణద్వారా ఈ ఎన్నికల విధానాన్ని 76లో రద్దుచేశారు. తరువాత నామినేషను పద్ధతిని ఆనాడు ప్రవేశపెట్టడం జరిగింది. తరువాత 1982ఫిబ్రవరి1 నాటికి అమలులోకి వచ్చే విధంగా యూనివర్సిటి చట్టాన్ని సవరించారు - ప్రజాస్వామ్య పద్ధతిలో సిండికేటు ఎన్నికలు జరగాలని- ఆ ఎన్నికలు 1982 ఫిబ్రవరి ఒకటవ తేదీ నాటికి అమలులోకి వచ్చే విధంగా వుండాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. అయితే తెలుగు దేశము ప్రభుత్వం అధికారములోకి వచ్చింది 83 వ సంవత్సరములో. నిజంగా ప్రజాస్వామ్యం పట్ల వారికి విశ్వాసం వున్నట్లయితే ఆ సంవత్సర కాలములో ఎన్నికలు జరిగి వుండవలసింది. కాని తరువాత వచ్చినటువంటి డెవలప్‌మెంట్సు 83 సంవత్సరములో అప్పుడు జరిగినటువంటి వైస్‌ఛాన్సలర్స్ కాన్ఫరెన్సు, ఆర్థిక భారం దృష్ట్యా, యితర కారణాల దృష్ట్యా, సిండికేటుకు ఎన్నికలు జరపడం చాలా వ్యయముతో కూడిన విషయమని, దానికి నామినేషన్సు సక్రమమైనటువంటి పద్ధతి అని చెప్పడం జరిగింది.

అలాగే శ్రీ గజేంద్ర గాడ్గర్ మొదలైనవారుకూడా సిండికేటుకు ఎన్నికలు అవసరం లేకుండా నామినేట్ చేస్తే బాగుంటుందని చెప్పారు. అందుచేత ప్రభుత్వం ఇటు వంటి బిల్లును తీసుకొని రావడం చాలా సముచితమని నేను భావిస్తున్నాను. ఎంతో అభి వృద్ధి చెందిన రష్యా, అమెరికాలాంటి దేశాలలోకూడా సిండికేట్లకు ఎలక్షను పద్ధతిలేదు. అలాగే మన సెంట్రల్ యూనివర్శిటీలలో కూడా ఎన్నికలద్వారా సెనేట్ కు ఎన్నుకో లేదు. అందుచేత నామినేషనుద్వారా చేయడాన్ని నేను సమర్ధిస్తున్నాను. చర్చ జరిగే టప్పుడు మొన్న గౌరవ సభ్యులు ఒక విషయం చెప్పారు. శ్రీ వెంకటేశ్వరా యూని వర్శిటీలో జరిగిన ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ సభ్యులు ఎవరూ గెలువలేదని చెప్పారు. ఈ సందర్భంలో గౌరవ సభ్యులు ఒక విషయం గుర్తించుకోవాలని మనవి చేస్తున్నాను. శ్రీ నాదెండ్ల భాస్కరరావు ప్రజాస్వామ్య పద్ధతులకు వ్యతిరేకంగా ముఖ్యమంత్రిగా కొన సాగిన రోజులలో దానికి ఎలక్షను కండక్టు చేయడం జరిగింది. మేము ఈ రాష్ట్రంలో లేనటువంటి సందర్భంలో దానికి ఎలక్షన్సు జరిపారని మనవి చేస్తున్నాను. అవి ప్రజా స్వామికంగా జరిపిన ఎలక్షన్సు కాదని మనవిచేస్తూ ఈ బిల్లును నేను పూర్తిగా సమర్ధిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఆర్. చెంగారెడ్డి :- అధ్యక్షా, విశ్వవిద్యాలయాల సవరణ చట్టాన్ని ఈ ప్రభుత్వం తీసుకొనిరావడంలో ఎటువంటి ఔచిత్యం కనిపించడంలేదు. ఈ సవరణ చట్టం తీసుకొని రావడంలో ఎంత గూడుపుఠాని ఉందో తమకందరికి తెలియనిది కాదు. ప్రజా స్వామ్య వ్యతిరేక విధానంలో రూపొందించిన ఈ చట్టమును మేము ఏ విధంగా సమ ర్ధించగలం ? శ్రీ వెంకటేశ్వరా యూనివర్శిటీలో ప్రజాస్వామ్య ధోరణిలో ఎకడమిక్ కౌన్సిల్ కు కాని సిండికేటుకు కాని ఎన్నికలు జరిగాయి. కొన్ని యూనివర్శిటీలలో జరుగ నంత మాత్రాన-శ్రీ వెంకటేశ్వరా యూనివర్శిటీలో వారికున్నటువంటి బాధను చూపించ డానికి మిగిలిన యూనివర్శిటీలలో కూడా ఎన్నికలు జరగలేదు. కనుక మొత్తం అన్ని యూనివర్శిటీలలో ప్రభుత్వం నామినేట్ చేస్తామని చెప్పడంలో సబబులేదని మనవి చేస్తున్నాను. శ్రీ వెంకటేశ్వరా యూనివర్శిటీ విషయం మీకందరికీ తెలుసు. యూని వర్శిటీలలో రాజకీయ నాయకుల జోక్యం కలుగజేసుకొనడంతో అక్కడ సిండికేట్ ఎటువంటి నిర్ణయాలు తీసుకోలేదని మనవి చేస్తున్నాను. అక్కడ అక్కడ ప్రజాస్వామ్య విధానంలో ఎన్నికలు జరిగినా ఈ ప్రభుత్వం ఒక్క వెంకటేశ్వరా యూనివర్శిటీ కోసం అన్ని యూనివర్శిటీలకు నామినేట్ చేస్తామనడం ప్రజాస్వామ్య వ్యతిరేక విధానం అని చెప్పక తప్పదు. ఇప్పుడు రూపొందించిన ఆర్డినెన్సులో నామినేట్ చేసే విధానం నిరం కుశంగా ఉంది. రొటేషను పద్ధతిలో వారిని నిర్ణయిస్తామని చెప్పారు. ప్రభుత్వం సిండి కేట్లకు నామినేట్ చేస్తే ఆ యూనివర్శిటీ రాజకీయాలకు దూరంగా ఎట్లాగ నడవగలదని ప్రశ్నిస్తున్నాను. ఇక్కడ ఆర్డినెన్సులో ఒక విషయం చెప్పారు. టి.టి.డి ఎగ్జిక్యూటివ్ ఆఫీసరును, టి.టి.డి చైర్మన్ ను పెట్టారు. ప్రభుత్వం నామినేట్ చేసే ప్రొఫెసరును

పెట్టారు. కాని ప్రజా ప్రతినిధులు లేకపోవడం విచారకరం. ప్రజా ప్రతినిధులపట్ల ప్రభుత్వం ఎందుకు చిన్నచూపు చూస్తున్నదో అర్థం కావడంలేదు. ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా స్థానికంగావున్న శాసన సభ్యునికి ఆ యూనివర్శిటీలో కొంత రిప్రజంటేషను ఇస్తేనే కాని అక్కడున్నటువంటి ఉపాధ్యాయుల సమస్యలను, విద్యార్థుల సమస్యలను చెప్పడానికి అవకాశం ఉండదు. ఈ విధంగా నామినేట్ చేసే పద్ధతి ఇది వరకు కూడా ఉన్నదని, ఇప్పుడు అది మళ్ళీ ప్రవేశ పెడుతున్నామని చెప్పారు. తెలుగు దేశం ప్రభుత్వం ఆదిశేషయ్య కమిటీని వేశారు. ఆ కమిటీవారు రిపోర్టు యిచ్చారు. ఆ కమిటీ రిపోర్టును సభ్యులకు తెలియజేయాలని మనవి వేస్తున్నాను. యూనివర్శిటీలో ఉన్నటువంటి అక్రమాలు, అన్యాయాలు ఈ విధంగా నామినేట్ చేస్తే పెరిగిపోతాయి కాని ప్రజాస్వామ్య పద్ధతిలో నడవదని మనవి చేస్తున్నాను. దీనిని ఆమోదించడంకన్నా వేరే ఆలోచనచేసి ప్రజాస్వామ్య విధానంగా ప్రవేశపెడితే బాగుంటుంది. లేకపోతే సెలక్టు కమిటీకి రిఫర్ చేసి ఆ సెలక్టు కమిటీ ఇచ్చిన రిపోర్టు ప్రకారంగాచేస్తే బాగుంటుందని మనవి చేస్తూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు అధ్యక్షులవారికి అభివందనములు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు:- అధ్యక్షా, పాయింటు ఆఫ్ ఆర్డరు, యూనివర్శిటీస్ బిల్లులో స్టేట్‌మెంట్ ఆఫ్ ఆబ్జెక్ట్సు అండ్ రీజన్సులో చెప్పారు. 1982 ఫిబ్రవరి నుంచి సెనేట్. సిండికేట్సుకు ప్రజాస్వామ్య పద్దతిలో ఎన్నికలు జరపాలని ఆనాటి చట్టం ఉద్దేశించింది. దానిని తరువాత అమలు చేయలేదు. సెనేట్, సిండికేటు కొనసాగుతున్నాయని చెప్పారు. అది వాస్తవం. ఇది డబ్బుతో కూడిన సమస్య. కొన్ని లక్షలు ఇన్‌వాల్వు అవుతుంది. సెంట్రల్ యూనివర్సిటీలకు ఎన్నికలు పెట్టడం లేదు. అందుచేత మేము కూడా కొత్త పద్ధతి పెడుతున్నాము-సిండికేటుకు ఎలక్షను లేకుండా నామినేషను పద్ధతిలో పెడుతున్నాము అని చెప్పారు, సిండి కేట్సుకు ఎలక్షన్సు లేకుండా చేస్తున్నారు. సెనేట్సుకు ఎలక్షన్సు పెట్టాలని ఇదివరకు చట్టంలో ఉంది. మీ స్కీము ప్రకారం సిండికేటుకు మాత్రమే ఎలక్షను తీసివేయడం అసంబద్ధం అవుతుంది. ఫిట్ కాదు, అందుచేత వైస్‌ఛాన్సలర్సు కమిటీ చెప్పినట్లు సెనేట్, సిండికేట్సును సంస్కరించే కొత్త పద్ధతి పెట్టండి. ఇప్పుడు అవసరానికి సిండికేటుకు ఈ అమెండుమెంటు తీసుకొని వస్తున్నట్లు ఉంది. కనుక ఇది కలర్‌ఫుల్ లెజిస్లేషను. ఇది ఉపయోగపడే శాసనం కాదు. అవసరాన్ని తీర్చుకొనడానికి ఇది తాత్కాలికమైనది. ఇటువంటి లెజిస్లేషన్స్ పనికి రావని హైకోర్టు. సుప్రీంకోర్టు జడ్జిమెంట్సు ఉన్నాయి. ఇటువంటి శాసనాలను తయారుచేసుకొనడం ఏ శాసనసభకు గౌరవం కాదు. దీనికి సెలక్టు కమిటీ అయినా వేసి పునర్విచారణ చేయండి. సెనేటు, సిండికేట్లకు ఈ ఎలక్షను విధానం తీసివేసి నామినేషన్ పద్ధతిలో వేసుకుంటే మాకు అభ్యంతరం ఉంటే మేము వ్యతిరేకిస్తాము.

ఇది ఏదో ఆషామాషీగా, అర్ధనారీశ్వరుడి పద్ధతిలో ఈ బిల్లు ప్రవేశ పెట్టడం

సరైనది కాదు. మేము ఆమోదించడం, వ్యతిరేకించడం అన్నది విషయం కాదు. ఈ బిల్లు న్యాయశాస్త్రరీత్యా ఎంతవరకు చెల్లుబాటు అవుతుంది పరిశీలించి రూలింగ్ ఇవ్వమని కోరుతున్నాను.

Sri Nallapureddy Srinivasul Reddy : It is not a point of order It is only a suggestion of the Hon. Member.

Sri CH. Rajeswara Rao : It is a point of order pertaining to the structure of Bill which is not a Law.

శ్రీ బి. వెంకటేశ్వరరావు (మధిర) :- ఈ బిల్లును - ప్రభుత్వం ప్రతిష్ఠకు ప్రాకులాడకుండా - ప్రజాస్వామ్యానికి కట్టుబడి ఉంటామని చెప్పిన ఈ ప్రభుత్వం- అన్ని ప్రతిపక్షాలు ఈ బిల్లు అప్రజాస్వామికమని చెపుతున్న దశలో - కనీసం సెలక్ట్ కమిటీకి పంపించాలి దీనిని మేము వ్యతిరేకిస్తున్నాం. కనీసం సెలక్ట్ కమిటీకి అయినా రిఫర్ చేయమని కోరుతున్నాను.

శ్రీ ఎమ్. బాగారెడ్డి :- ఇప్పుడు రాజేశ్వరరావుగారు ఒక ఇంపార్టెంట్ పాయింట్ రైజ్ చేశారు. ఇది ఏదో అవసరాన్నిబట్టి లా మార్చుకునే పద్ధతి మంచిదికాదు. దీని తరువాత ఇంకో బిల్లు ఆ తరువాత ఇంకో బిల్లు అంటే బాగుండదు. ఒకేసారి పూర్తి శాసనం చేసుకుంటే బాగుంటుంది. మనకుకూడా గౌరవంగా ఉంటుంది. కనుక దీనిని సమగ్రంగా పరిశీలించవలసిన అవసరం ఉంది. అన్ డెమాక్రటిక్ లెజిస్లేషన్ పెట్టేప్పుడు - ప్రజాస్వామ్యం గురించి మనం గొప్పగా మాట్లాడేప్పుడు - ప్రజాస్వామ్య విధానం పడిపోయేటప్పుడు - ఇక్కడ ఉన్న గౌరవసభ్యుల అభిప్రాయాలు పరిశీలించాలి. ఇటువంటి బిల్లు తీసుకురాకూడదని కాదు. ఏదిచేసినా డెమోక్రాటిక్‌గా చెయ్యాలి. ఫాల్స్ ప్రిస్టేజిగా తీసుకోకుండా ఈ బిల్లు విత్‌డ్రా చేసుకుంటే బాగుంటుంది. బయట ఉన్న మేధావులు, యూనివర్శిటీ విద్యావేత్తలు, విద్యార్థులు, ప్రజలు దానిని గౌరవిస్తారు, సంతోషిస్తారు. కనీసం దీనిని సెలక్ట్ కమిటీకి అయినా పంపితే బాగుంటుంది. ప్రభుత్వం ఇప్పుడైనా దీనిని వప్పుకుంటుందని భావిస్తున్నాను.

శ్రీ నాయని నరసింహారెడ్డి (ముషీరాబాద్) :- అధ్యక్షా, ఈ బిల్లును జనతాపార్టీ తరపున పూర్తిగా వ్యతిరేకిస్తున్నాము. ఈ బిల్లును ప్రతిపాదించిన ప్రభుత్వం ప్రజల నుంచి ఎన్నికైన ప్రజాస్వామ్య ప్రభుత్వం - ప్రజాస్వామ్య వ్యతిరేకమైన విధానాలు అవలంభించడం మంచిదికాదు. ఒక సాకు చెపుతున్నారు-కాంగ్రెసువారుకూడా ఇదివరకు ఇటువంటిది చేశారని. అందువల్లే వారు ప్రతిపక్షంలో కూర్చున్నారు - మీరు ప్రభుత్వపక్షంలో కూర్చున్నారు. ఇటువంటిది చేస్తే మీరుకూడా అక్కడికే వస్తారు.

(సభ్యులనుంచి నవ్వులు)

ఇటువంటి ప్రజాస్వామ్య వ్యతిరేకమైన బిల్లు ప్రతిపాదించవద్దని నేను మిత్రపక్షం సభ్యుడిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ బిల్లును నిపుణులు, అధ్యాపకులు, విద్యార్థులు ప్రతి ఒక్కరూ వ్యతిరేకిస్తున్నారు. ఇది నిజంగా ప్రజాస్వామ్యానికి వ్యతిరేకమైన బిల్లు. ప్రజలకు అవసరమైన బోధనాసంస్థలలో మీరు మీ నాయకులను నామినేట్ చేసుకోడానికి రాపత్రయపడటం మంచిదికాదు. ఇదివరకటి ప్రభుత్వం చేసిన తప్పులే మీరూ చేయకూడదు. తెలుగుదేశం ప్రభుత్వం నాలుగు కాలాలపాటు ఉండాలని ఆశిస్తున్నాను. మాకు సంఖ్యాబలం ఉంది, చేస్తాము అంటే సంఖ్యాబలం సరైన తూకం కాదు - ప్రజలు ఉన్నారు, వారు నిర్ణయం చేస్తారు. విద్యామంత్రి ఈ విషయంలో కూలంకషంగా ఆలోచించి - అవసరమైతే సెలక్ట్ కమిటీకి పంపి - దానిలో చర్చించిన తరువాత ఏమన్నా చేస్తే బాగుంటుంది అని ప్రతిపక్ష సభ్యులు కోరుతున్నారు. లేకపోతే మేముకూడా ఇది వ్యతిరేకించవలసిన అవసరం వస్తుంది. దయచేసి ఈ బిల్లు విత్‌డ్రా చేసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎస్. వేణుగోపాలాచారి (నిర్మల్) :-అధ్యక్షా. ఈ బిల్లు తెలుగుదేశంపార్టీ పక్షపాతంతోగానీ పార్టీ సభ్యులను వేసుకోవాలనిగానీ ప్రవేశపెట్టిందికాదు. ఈ బిల్లును నేను సమర్థిస్తున్నాను.ఈ బిల్లువల్ల రాజకీయ కాలుష్యం నివారించబడి, విశ్వవిద్యాలయాలు సమర్థవంతంగా నిర్వహించడానికి వీలుపడుతుంది. వర్గభేదాలు లేకుండా ఉంటుంది. సిండికేటులో విద్యావంతులను వేస్తున్నారు. రాజశేఖరరెడ్డిగారు తిరుపతి యూనివర్శిటీ విషయంలో చంద్రబాబునాయుడుగారి పేరు చెప్పి అనవసరంగా వ్యాఖ్యానించారు. అటువంటిది ఏమీలేదు. నేను ఒక చిన్న సవరణ కూడా చేస్తున్నాను. సిండికేటులు కనీసం ఆరు వారాలకు ఒకసారి సమావేశం పిలవాలి. అధిక సంఖ్యాక సభ్యులు కోరితే కూడా సమావేశం ఏర్పాటు చేయాలి. అధ్యక్షులు లేకపోతే - హాజరైన సిండికేటు సభ్యులే ఒకరిని అధ్యక్షులుగా ఎన్నుకుని సమావేశం జరపాలి.

శ్రీ కె. వెంకటేశ్వరరావు : పాయింట్ ఆఫ్ ఆర్డర్. కమ్యూనిస్టు నాయకులు పెద్దలు రాజేశ్వరరావుగారు ఒక లీగల్ పాయింట్. ఒక వేలిడ్ పాయింట్ లెజిస్లేషన్‌కు సంబంధించి లేవదీసిన సంగతి తమకు తెలిసినదే. ఆ పాయింట్ యీజ్ నాట్ ఏ పాయింట్ ఆఫ్ ఆర్డర్ అని పెద్దలు శ్రీనివాసుల్‌రెడ్డిగారు అభ్యంతరం చెబుతూ యిట్ కెన్ బి ఏ పాయింట్ ఆఫ్ క్లారిఫికేషన్ అని వారి భాషలో, చెప్పినారు. ఆ అనంతరం మా పార్టీ లీడర్‌గారు కూడా యీ లెజిస్లేషన్ గురించి వారి అభిప్రాయం చెప్పినారు. జనతాపార్టీ లీడరు నర్సింహారెడ్డిగారు కూడా చెప్పినారు. దీనిమీద ఒక ధర్మ సందేహం లెజిస్లేషన్‌కు సంబంధించి లేవదీసినప్పుడు మినిస్టరుగారు యీ బిల్లును మూవ్ చేసిన వ్యక్తి ప్రభుత్వం నుంచి వారి స్టేండ్ యీ విషయంలో యేమి ఉందో చెప్పకుండా వారికి అవకాశం యివ్వకుండా తమరు యీ డిస్కషన్‌ను కంటిన్యూచేయడం ప్రాపర్‌గా ఉండదని

నా అభిప్రాయం. ఇప్పుడు యీ రెయిజ్ చేసిన పాయింట్ మీద అంటే సిండికేటుకు, సెనేటుకు సంబంధించిన ఒక లెజిస్లేషన్ యింతకు ముందు అసలులో ఉండి పార్షియల్‌గా కేవలం సిండికేటు వరకు పరిమితం చేస్తూ ఒక ప్రతిపాదన లెజిస్లేషన్ రూపములో తీసుకు రావడం వల్ల యీ ఎమెండ్‌మెంటు యొక్క ప్రాధాన్యత పోతోంది. లీగల్‌గా కోర్టులో యిది స్టేండ్ అయ్యే అవకాశం లేదు. దీనిని సెలక్ట్ కమిటీకి రిఫర్‌చేసి ఒక కాంప్రెహెన్సివ్ వేవ్‌లో దీనిని తీసుకువస్తే బాగుంటుంది. వారి అభిప్రాయానికి అనుగుణంగా ప్రవేశపెట్టిన ఒక నామినేషన్ పద్ధతిని సిండికేటుకు కూడా వర్తింప చేస్తూ ప్రవేశపెడితే బాగుంటుందని పాయింటు రేయిజ్ చేయడం చాలా వేలిడ్ పాయింట్. దీనిమీద ప్రభుత్వం తమ అభిప్రాయం తెలపవలసిందిగా కోరుతున్నాను. దయచేసి దీనికి తమరు అవకాశం యివ్వాలి. ఇది నా పాయింట్ ఆఫ్ ఆర్డరు.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి : పాయింట్ ఆఫ్ ఆర్డర్ మీద మనము దుర్వినియోగం చేయడం న్యాయం కాదు. పాయింట్ ఆఫ్ ఆర్డరు అంటే రాజ్యాంగములో ఉన్నటువంటి అధికరణకు భిన్నంగా యిక్కడ జరుగుతున్న లేక రూల్స్ ఆఫ్ ప్రొసీజర్ అండ్ కాండక్ట్ ఆఫ్ బిజినెస్‌లో ఉన్నటువంటి అధికరణకు భిన్నంగా యిక్కడ ప్రొసీడింగ్స్ జరుగుతుంటే దీనికి పాయింటు ఆఫ్ ఆర్డరు రెయిజ్ చేయడం బాగుంటుంది. ప్రతి దానికి పాయింటు ఆఫ్ ఆర్డరు రెయిజ్ చేయడం బాగుండదు. ఇది పాయింటు ఆఫ్ ఆర్డరు కాదు. పాయింటు ఆఫ్ ఆర్డరు రెయిజు చేయదలుచుకుంటే రూలు కోట్ చేసి రెయిజ్ చేస్తే బాగుంటుంది.

శ్రీ కె. వెంకటేశ్వరరావు : మీ భాషలో పాయింట్ ఆఫ్ క్లారిఫికేషన్ అయినప్పటికీ దీనికి సమాధానం యేమిటి ?

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :- ఈనాడు మన చర్చలో వచ్చింది యిది రాజ్యాంగానికి మన హౌవుస్ యొక్క నిబంధనలకు లోబడి ఉండాలి తప్ప దీనిని ఉల్లంఘిస్తేనే పాయింట్ ఆఫ్ ఆర్డరు తప్ప మరి యేమి కాదు. ఇది రాజ్యాంగానికి విరుద్ధం. రాజ్యాంగంలో నిర్దిష్టంగా చెప్పబడింది. శాసనాలు చేసే సందర్భంలో సమగ్రంగా ప్రజా అవసరాలను దృష్టిలో పెట్టుకొని యెటువంటి తాత్కాలికమైన, అర్థవంతమైన పద్ధతిలో కాకుండా సమగ్రమైన దృక్పథంతో శాసనం చేయాలని ఈ శాసనసభను రాజ్యాంగం ఆదేశిస్తున్నది. దీనిని మనము ఉల్లంఘిస్తున్నామనేది నా సందేహం.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి :- రాజ్యాంగంలో యే అధికరణం ఉల్లంఘించినామో తెలిపితే బాగుంటుంది. దేనిని అధికరించడం లేదు. కొన్ని పోస్టులకు నామినేషన్స్ ఉంటాయి. కొన్ని పోస్టులకు ఎలక్షన్స్ ఉంటాయి. ఈ పోస్టుకు నామినేషను ఉంటే బాగుంటుందని నిర్ణయించి రాష్ట్ర ప్రభుత్వం ఈ బిల్లును ప్రతిపాదించింది. ఇందులో తప్పులేదు.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :- వారికి తెలియనిది కాదు. సెనేటుకు కూడా ఎలక్షన్స్ ఉన్నాయి. డబ్బుతో కూడిన పని అన్నారు. సెనేటు ఎలక్షన్స్‌కు డబ్బు ఖర్చు అవుతుంది. గౌరవ సభ్యులు చెప్పినట్లు సెనేటు నుండి సిండికేటుకు ఇద్దరిని ఎన్నుకోవడం యే మాత్రం డబ్బుతో కూడిన పని కాదు. కాబట్టి సెనేటుకు కూడా యెన్నిక పద్ధతి యేదైతే ఉందో దానిని మీరు తీసివేయాలి. అప్పుడు మీరు అనుకున్న కార్యక్రమం పూర్తి అవుతుంది. కాబట్టి సెనేటుకు కూడా నామినేషన్ పద్ధతి యేదైతో ఉందో దానిని తొలగించే సవరణ ఈ బిల్లులో లేదు. కాబట్టి డబ్బు సమస్య లేదు, ఈనాడు సిండికేటుకు సెనేటు నుంచి ఎన్నుకోవడానికి యే మాత్రం ఖర్చు అవసరం లేదు. సెనేటుకు కూడా ఎన్నుకోవాలంటే డబ్బు అవుతుంది కాబట్టి ఆ విషయం చెప్ప లేదు. ఇది అసంపూర్ణంగా ఉంది. ఇందులో సెనేట్‌కు ఎలక్షన్ పద్ధతి తీసివేస్తున్నామనే ప్రసక్తి లేదు. కేవలం సిండికేటు ప్రసక్తి తీసుకువచ్చినారు. ఖర్చు అయ్యేది సెనేట్ ఎలక్షన్ కొరకు. రేపు మరల సెనేట్‌కు ఎలక్షన్ పద్ధతి తొలగించామని సవరణ చట్టం తీసుకొని వస్తారు. ఇది అసమగ్రంగా ఉంది. దీనిని సమగ్రంగా చేయాలని కోరుతున్నాను.

శ్రీ డా॥ వై. ఎస్. రాజశేఖరరెడ్డి :- ఈ కాంప్రెహెన్సివ్ ఎడ్యుకేషన్ బిల్లు చాలా తర్కించి సెలక్ట్ కమిటీకి పోయి అన్ని వర్గాలు, అన్ని పార్టీల ప్రతినిధులు, టీచర్ ప్రతినిధులు, యూనివర్సిటీ ప్రతినిధులు అందరి ఒపీనియన్ తీసుకొని దాదాపు ఒకటిన్నర సంవత్సరం తర్వాత అది పాస్ చేయబడింది. ఈ తెలుగుదేశం ప్రభుత్వమే ఈ కాంప్రెహెన్సివ్ ఎడ్యుకేషన్ బిల్లును 1981-1982 లో పాస్ చేసింది. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తర్వాత మాలకోరం ఆదిశేషయ్య యింకొక యిద్దరిని ఒక కమిటీగా వేసి సిండికేట్ విషయం, సెనేట్ విషయం మరల స్టడీ చేయమని, స్టడీ చేసినది రిపోర్టు రాకముందే యిదేమి అంత కొంపమునిగిపోయిందనే ఉద్దేశ్యముతో యింత తొందరగా ఆర్డినెన్స్ బిల్లు, తీసుకు రావలసిన అవసరం యేమి వచ్చింది ? ఇది ప్రజాస్వామ్యాన్ని ఆర్బిట్రరీగా నొక్కివేయడం, గొంతు నులిమి వేయడం అవుతుంది కదా ?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- రూల్స్ ఆఫ్ ప్రొసీజర్ చూసినాను, ఇక్కడ ఎటువంటి వైలేషను లేదు. అందువల్ల నో పాయింట్ ఆఫ్ ఆర్డరు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- వాస్తవాలకు విరుద్ధంగా ఉండకూడదు కదా. దీనిలో ఫస్టు పేరా చూడండి...

డా॥ కొడాలి వీరయ్య :- (వేమూరు) నా స్పీచ్‌కు మాటి మాటికి అడ్డు తగులుతూ ఉంటే తమరు ఎల్లౌచేస్తే ఎట్లా ?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- పాయింట్ ఆఫ్ ఆర్డరు లేదు.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి :- స్పీకర్‌గారు రూలింగ్ ఇచ్చిన తర్వాత చర్చించడం న్యాయం కాదు.

డా॥ శ్రీ కొడాలి వీరయ్య :- రాష్ట్రంలో క్రమబద్ధంగా, రాజకీయాలకు అతీతంగా మేధావులను నియమించి సెనేట్ ఉండాలనేది మానుకుంటూ, సిండికేట్సు ఉండాలనేది ఈ బిల్లును సమర్థిస్తున్నాను. ప్రతివారుకూడా యూనివర్శిటీలలో ప్రజాస్వామ్యం హరించుకొని పోతోందని అన్నారు. ఈనాడు యే యూనివర్శిటీలలో ప్రజాస్వామ్యం ఉంది ? ఏ యూనివర్శిటీలో ప్రజాస్వామ్యంలేదు యూనివర్శిటీలకు వైస్‌ఛాన్సలర్స్‌ను నామినేషను పెట్టిన నాడే ప్రజాస్వామ్యం హరించుకొని పోతోంది. ఉదాహరణకు ఆంధ్రా యూనివర్శిటీలో 105 గురు సెనేటు సభ్యులు ఉండేవారు. అందులో కేవలం 15 మంది మాత్రం గ్రాడ్యుయేట్ నియోజకవర్గంనుంచి డైరెక్ట్‌గా ఎన్నుకోబడి మిగతా 90 మంది యిన్‌డైరెక్టుగా నామినేషన్‌ద్వారా రావడం జరిగేది. 105 మందిలో 15 మంది సభ్యులు ఎన్నికయితే ప్రజాస్వామ్యం అవుతుందా? 18 మంది సభ్యులువున్న సిండికేటులోకి నామినేషన్ ఎలిమెంట్ యెక్కువ ఉండేది. కేవలం ప్రజాప్రతినిధులు రిజిష్టర్డ్ గ్రాడ్యుయేట్సునుంచి ఒకరు ఎన్నిక కావడానికి అవకాశం ఉండేది. ఆ ఒక్కరుకూడా వైస్ చాన్సలర్‌గారి దయాదాక్షిణ్యంమీదవుంటే అది ప్రజాస్వామ్యం అవుతుందా? నామమాత్ర ప్రజాస్వామ్యం మాత్రమే అవుతుంది.

అవి 1975 వరకు సాగినవి. 1976 సెనేటు ఎలక్షను అయినవి. ఆ ఎలక్షన్సు అయిన మూడవ రోజున 1976 అప్పటి విద్యామంత్రిగారు శ్రీ యం. వి. కృష్ణారావుగారు ఆ ఎన్నికలను రద్దు చేస్తూ ఒక ఆర్డినెన్స్ ఇష్యూ చేశారు. 1976 నుంచి 1982 వరకు ఉన్నటువంటి ప్రభుత్వాలు సిండికేటుకు నామినేషన్స్ పద్ధతులు పెట్టి పూర్తిగా రాజకీయాలతో ముడిపెట్టి భ్రష్టు చేసినవి. నాగార్జున యూనివర్శిటీ పురిటిలోనే సంధి కొట్టింది. వెంకటేశ్వరా యూనివర్శిటీ కోర్టులో అప్పీల్ చేశారు. 1982 వరకు ఉన్నటువంటి ప్రభుత్వాలు ఎందుకు ఎలక్షన్సు పెట్టలేదు ? ఆనాడు ఎవరు ఎందుకు ఎలక్షన్సు పెట్టలేదని ప్రశ్నించకుండా కూర్చున్నారు ? ఈ బిల్లు ఉత్తమం అయిందని అనను కాని, రాజకీయాలకు అతీతంగా ఉంటుందన్నీ యూనివర్శిటీలలో మంచి వాతావరణం కల్పించడానికి వీలు పడుతుందని మాత్రము నేను చెప్పదలుచుకున్నాను. సిండికేటుకు నామినేటు చేస్తే కంపేక్టుగా ఉంటుంది. పాలిటిక్స్ ఎలిమినేటు అవుతాయి. ఎకడమిక్‌తో సంబంధము ఉన్నవారు, విద్యా రంగము పట్ల కాన్‌సెన్‌ట్రేటు చేయడానికి వీలు ఉంటుందని మనవి చేస్తున్నాను. ఇందులో ఏమీ గూడుపుఠాణీ లేదు. దీనిని ప్రభుత్వము ఓపెన్‌మైండుతో చేస్తున్నదని నేను అభిప్రాయపడుతున్నాను. ఇందులో శాసన సభ్యులు ఉండాలని అంటున్నారు. శాసన సభ్యులు ఎందుకు ఉండాలి ? శాసనసభ్యులు ఈ సభలో కూర్చుని సూచనలు చేయవచ్చును. వారు సిండికేటులో ఎందుకు ఉండాలి ? ప్రతి దాంట్లో శాసన సభ్యులు ఉండడము అనేది ప్రజాస్వామ్యము అనిపించదు. యూనివర్శిటీలలో ప్రజా

స్వామ్యం లేదు. ఏదో ఇప్పుడు ప్రజాస్వామ్యం పోయిందనేది ఉత్తిమాట. పెద్దలు, మేధావులు యిచ్చిన సలహా ప్రకారమే ఈనాడు ఈ బిల్లు మన ముందుకు వచ్చినది. సిండికేటుకు నియామకాలు జరిగినప్పుడు బిల్లులో ఉన్న ఉద్దేశ్యాలకు భంగము కలగకుండా రాజకీయాలకు అతీతంగా మేధావులను నియమించాలని కోరుతూ శలవు తీసుకొంటున్నాను.

శ్రీ మహ్మద్ జానీ (గుంటూరు-1) అధ్యక్షా, ఈ బిల్లు మీద అనేక పార్టీలకు చెందిన అనేక మంది పెద్దలు తమ అభిప్రాయాలను చెప్పడం జరిగింది. ఇప్పుడు మాట్లాడిన గౌరవ సభ్యులు చెప్పిన దానినిబట్టి నేను అర్థము చేసుకున్నదేమిటంటే యూనివర్సిటీలలో మొదట నుంచి ప్రజాస్వామ్యము లేదనేది. కాని ఆ మేరకు ఈ బిల్లులో కన్పించడం లేదు, 114 మంది ప్రొఫెసర్సు వివిధ యూనివర్సిటీలకు సంబంధించినవారు సంతకాలు చేసిన మెమొరాండము నా దగ్గర ఉంది. వారు అందులో ఈ బిల్లు ప్రజాస్వామ్యానికి విరుద్ధమైనది, దీని వల విద్యా రంగము బాగు పడడముమాట అటుంచి ఇంకా చెడిపోతుందనే భావనలో ఉన్నారు. వారు యిచ్చిన మెమొరాండము అవసరమైతే స్పీకరు గారికి అందచేయడానికి సిద్ధముగా ఉన్నాను, ఇది స్వంత లాభాలు కొరకు తేబడిన బిల్లు, ఈ విషయం సభ్యులకు, మేధావులకు, విద్యార్థులకు అందరికి అర్థము అవుతున్నది. ఎందుకు ఈ బిల్లును వారు ప్రవేశపెట్టినారో అర్థము కావడము లేదు. కాబట్టి ఈ బిల్లును ఉపసంహరించుకుని సంపూర్ణంగా, సమగ్రంగా, అవగాహనతో మేము ఇచ్చిన సజెషన్స్ యిందులో పొందుపరచి తిరిగి ఈ హౌస్‌లో ప్రవేశపెడితే బాగుంటుంది.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- ఇంతకుముందు రాజేశ్వరరావుగారు చెప్పినట్లు సెనేట్ ఎలక్షన్సుకు ఏమీ ఖర్చు ఉండదు. సెనేట్‌కు ఎలక్ట్ అయిన మెంబర్సు కలిసి సిండికేట్‌కు ఎన్నుకుంటారు. ఇందులోకూడా లిమిటెడ్ మెంబర్సు ఉంటారు. అసెంబ్లీ మెంబర్సు సిండికేట్‌కు ఎన్నుకుంటారు. ఏ రకమైన ఖర్చు ఉండదు. సెనేటు ఎలక్షన్స్ అయితే బాలెట్ పేపర్సు ప్రింటింగు, ఖర్చు ఉంటుంది. కాని మినిష్టరుగారు బిల్లు ఉద్దేశ్యాలలో ఇది ఖర్చుతో కూడినదని చెప్పారు. ఇది వాస్తవాలకు విరుద్ధమైనది. సరియైనది కాదు. కాబట్టి దీనిని సెలక్టు కమిటీకి రిఫరు చేయండి. మా పార్టీ దీనిని పూర్తిగా వ్యతిరేకిస్తున్నది.

శ్రీ జె. వెంకయ్య (అల్లూర్) :- అధ్యక్షా, ఈ బిల్లుమీద మా పార్టీ ఇది ప్రజాస్వామిక విరుద్ధమైన చర్య తీసుకున్నట్లుగా అభిప్రాయపడుతున్నది. తెలుగుదేశం ప్రభుత్వం యూనివర్సిటీలకు సంబంధించి సమగ్రమైన రిపోర్టు సబ్‌మిట్ చేయమని శ్రీ మాలకొండం ఆదిశేషయ్య గారి అధ్యక్షతన ఒక కమిటీని నియమించింది. ఆ కమిటీ పరిశీలనలో ఉంది. కమిటీ రిపోర్టు రాకపూర్వమే ఈ బిల్లును ఇక్కడ హఠాత్తుగా ఎందుకు ప్రవేశపెడుతున్నారో నాకు అర్థం కావడము లేదు. వెంకటేశ్వర యూనివర్సిటీలో చాలా సంవత్సరాల నుంచి సిండికేట్‌లు ఏర్పడి పని చేయడం లేదు. ప్రజాస్వామ్య పద్ధ

తులు పోయి ఇప్పుడు నియామక పద్ధతులు తీసుకుని వస్తున్నారు. దీనికి కారణము ఖర్చు అవుతుందని ఒక కుంటిసాకు చెబుతున్నారు. తెలుగుదేశం ప్రభుత్వం నియమించిన కమిటీ రిపోర్టు రాకుండానే హఠాత్తుగా ఈ బిల్లు తేవడం సబబుకాదని మనవి చేస్తున్నాను, దీనికి ప్రజాభిప్రాయసేకరణ విస్తృతంగా చేయించి, సెలక్టు కమిటీకి పంపించడం సబబుగా ఉంటుందని మనవి చేస్తున్నాను దీనిని సక్రమమైన పద్ధతిలో బిల్లు తీసుకుని రాకపోతే అపోజ్ చేస్తామని మనవి చేస్తూ శలవు తీసుకుంటున్నాను.

( Mr. Speaker in the chair )

శ్రీ మహమ్మద్ రజాబ్ ఆలి :- అధ్యక్షా, ఈ బిల్లును ఇచ్చుటకు హర్రీ బర్రీగా తీసుకుని రావడం, దీనిని మీరు వెంటనే ఆమోదింపచేయడం చూస్తూ వుంటే యూనివర్సి టీలలో ప్రజాస్వామ్యం లేకుండా సిండికేట్స్‌కు నామినేషను పద్ధతి కల్పించడం, అట్లాగే ప్రస్తుతం నామకః ఉన్నటువంటి ఆ ప్రజాస్వామ్యాన్ని కూడా తొలగించడం జరుగు తున్నదని నాకు అభిప్రాయం కలుగుతున్నది. సభ్యులందరూ కూడా దీనిని సెలక్టు కమీ టీకి రిఫరు చేసి దీనిమీద ధరోగా చర్చలు జరుపుకుని సంపూర్ణంగా దీనిని ఆమోదింప చేసుకుంటే బాగుంటుందనే సూచనలు యిచ్చారు. కాబట్టి దీనిని సెలక్టు కమిటీకి రిఫరు చేయాలని కోరుతున్నాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి :- తెలుగుదేశం ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని రక్షిస్తాము అనే మాటలు చెబుతున్నారు. కాని ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు. ఆర్డినెన్సు ద్వారా సిండికేట్ నామినేషను పద్ధతి తీసుకుని వస్తున్నారు. సిండికేట్‌కు ఎన్నికలు 1975 వరకు జరుగుతూ ఉండేవి. 1976 సంవత్సరములో శ్రీ జలగం వెంగళరావు గారి హయాం ములో సిండికేట్ ఎలక్షన్స్ రద్దు చేయడం జరిగింది. మేధావులు, విద్యార్థినాయకులు, అప్పట్లో జనతా పార్టీలో ఉన్న మేము, ఇప్పుడు భారతీయ జనతా పార్టీగా ఉన్న మేము సిండికేట్‌కు ఎన్నికలు ఉండాలని కోరుతూనే ఉన్నాము. మధ్యలో భాస్కరరావుగారు వచ్చి చేసినటువంటి పనులు దృష్టిలో పెట్టుకుని చేస్తున్నారా లేక ఎందుకు ఈ తెలుగు దేశం ప్రభుత్వం చేస్తున్నది నాకు అర్థము కావడము లేదు.

ప్రభుత్వానికి మెజారిటీ వున్నప్పటికీ, ఈనాడు ఎన్నికలు జరపడానికి ప్రభుత్వాని కున్న కష్టమేమి ? పైసా ఖర్చు లేకుండా సిండికేటుకు ఎన్నికలు జరపడానికి అర్హత వున్నాకూడా, కుంటిసాకుతో ఆర్డినెన్సును ప్రవేశపెట్టడంలో అర్థము లేదు. ఈ బిల్లును పూర్తిగా వ్యతిరేకిస్తూ, దీనిని వాపసు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పి. శ్రీరాములు :- అధ్యక్షా, సిండికేటుకు ఎన్నికలు జరపకుండా అప్రజా స్వామిక పద్ధతిని అవలంభిస్తున్నది ఈ ప్రభుత్వము. కాలేజి, హైస్కూల్ లెవల్‌నుండి మన పిల్లలకు ప్రజాస్వామిక పద్ధతులను నేర్పే ఈ విద్యాలయాల్లో అప్రజాస్వామికాన్ని ఈ ప్రభుత్వం అవలంభించడం విచారకరంగా వుంది. అన్నిచోట్ల ప్రజాస్వామ్య పద్ధతు

లను అవలంబిస్తామని అందరికి చాటి చెప్పిన ఈ ప్రభుత్వములోని పెద్దలు, ఈ విషయాన్నిపుడు మరచి పోవడం విచారకరం. ఈ బిల్లును సెలెక్టు కమిటీకి పంపాలెనని కోరుతూ వున్నాము. టూత్ ఎండ్ నెయిల్ అపోజ్ చేస్తున్నాము.

శ్రీ నాయని నరసింహారెడ్డి :- ఈ బిల్లును సెలెక్టు కమిటీకి పంపడం ఏమైంది అధ్యక్షా ?

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- సెలెక్టు కమిటీకి పంపడంలో వున్న కష్టమేమిటి ?

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు :- పద్మావతి, ఓపెన్ యూనివర్సిటీలలో సిండికేట్ కాలపరిమితి దాటినా కొనసాగుతున్నందున, వాటిని రద్దుచేసి, పునర్వ్యవస్థీకరించాలని. అదే విధంగా పద్మావతి, ఓపెన్ యూనివర్శిటీలకు యు.జి.సి. చేసిన సూచనల ప్రకారం కొన్ని మార్పులు చేయటానికి ఈ బిల్లును ప్రవేశపెట్టడం జరిగింది. చాలా మంది పెద్దలు నామినేషన్ సిస్టంలో ప్రజాస్వామ్యం వుందని చెబుతున్నారు. అందువల్ల సెలెక్టు కమిటీకి పంపవలసిన అవసరం కనబడలేదు. సదుద్దేశముతోనే ఈ అర్డినెన్సును తేవడం జరిగింది. మూడు యూనివర్శిటీలలో ఒకే యూనిఫారం పద్ధతిని పెట్టడానికి ఈ యాక్టుని పెట్టడం జరిగింది. మంచి ప్రొఫెసర్స్‌నే యూనివర్శిటీలలో నామినేట్ చేస్తాము. యూనివర్శిటీలను రాజకీయాలనుండి దూరం చెయ్యాలని విద్యాబోధనను సక్రమంగా చేయాలని ఈ అర్డినెన్సును తెచ్చాము. 1976 లో వెంగళరావుగారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు అప్పుడు సిండికేటుకు నామినేట్ చేయడం జరిగింది. 6-7 సంవత్సరాల నుండి సిండికేటు పనిచేస్తున్నది. రద్దుకాలేదు. ఇపుడు రిఫార్మ్ చేశాం అంతే. ఎస్. వి. యూనివర్శిటీకి 1974 వైస్ చాన్సలర్‌ను అపాయింట్ చేయడం జరిగింది.

పలువురు సభ్యులు :- అపుడు మీరు లేరా?

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు :- అపుడుకూడా మొదట యూనివర్శిటీలన్నిటిని ఒకే యూనిఫార్మ్ క్రిందకు తేవాలని అనుకొన్నారు. అయితే ఇపుడు ఈ అర్డినెన్స్‌ను పెట్టాం. ఇపుడు ఎక్కువమంది వుండడం అనవసరమని, యూనిఫార్మ్ తేవాలని అనుకొన్నాము. సెంట్రల్ యూనివర్శిటీలలోకూడా నామినేషన్ పద్ధతే వుంది. అమెరికాలో రష్యాలో ఇదే పద్ధతి కొనసాగుతున్నది. చాన్సలర్. వైస్ చాన్సలర్‌ను నామినేట్ చేస్తారు. ప్రభుత్వము అన్ని కోణాల్లో పరిశీలనచేసిన తరువాతనే దీనిని పెట్టడం జరిగింది. ఇప్పటి వరకు బాగానే చర్చ జరిగింది. సెలెక్ట్ కమిటీకి పంపవలసిన అవసరంలేదు, బిల్లును పాస్ చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- చాన్సలర్ వైస్ చాన్సలర్‌ను నామినేటు చేస్తున్నారని అంటున్నారు. సిండికేటుకు ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నిక వుండాలని మేము అంటున్నాము. అయితే ప్రభుత్వానికి నామినేషన్ పద్ధతి ప్రోత్సాహకరంగా వుందని అంటు

న్నారు. అధ్యాపకులను పెడతామని, పొలిటిషియన్స్‌ని పెట్టమని అంటున్నారు. వర్కింగ్ ప్రొఫెసర్స్‌నుండి, విద్యార్థి ప్రతినిధులను ప్రతి యూనివర్శిటీలో నియమించి, రిటైర్ అయిన వారిని కాకుండా ఆ విధంగానైనా చేయండి, నామినేషన్ డెమోక్రసీని దెబ్బ తీస్తుంది. 10 సంవత్సరాలలో కాంగ్రెసువారు చేసిందే మేము చేస్తున్నామని చెప్పి, అందరికీ శిక్ష వేయడం బాగులేదు.

శ్రీ ఎం. బాగారెడ్డి :- అధ్యక్షా, గౌరవ సభ్యులు చాల ఇంపార్టెంటు పాయింట్సు కొన్ని రైజు చేశారు. రాజేశ్వరరావుగారు కూడా తమరు సీట్‌లో లేనప్పుడు పాయింట్ ఆఫ్ ఆర్డరు రూపంలోకూడా రైజు చేశారు. వాటన్నిటికి మినిస్టరుగారు సమాధానాలు చెబుతారని ఆశించాము. సమాధానం చెప్పలేదు. ప్రభుత్వం అప్పాయింట్ చేసిన ఆది శేషయ్యగారి రిపోర్టు వున్నది. ఆ కమిటీమీద కూడా కొంత ఖర్చు అయింది. దానిని ఏమి చేస్తారు? తరువాత లెక్చరర్సు ఇష్టపడడం లేదు. ప్రొఫెసర్సు ఇష్టపడడంలేదు. ఇట్లా అన్నిటిలోను నామినేషనులుచేసే పద్ధతి కాకుండా ఇంకా ప్రోగ్రెసివ్‌గావుండేట్లు చేసేందుకు దీనిని సెలక్టుకమిటీ పరిశీలనకు పంపడం మంచిది. సెలక్టుకమిటీకి పంపమని కోరుతున్నాను.

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు :- దీన్ని సెలక్టు కమిటీకి పంపించవలసిన అవసరం లేదు. అన్ని విషయాలు అందరు క్షుణ్ణంగా పరిశీలించిన తరువాతనే దీన్ని తీసుకు రావడం జరిగింది. కాబట్టి ఈ బిల్లుని ఆమోదించవలసిందిగా కోరుతున్నాను:

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :- మంత్రిగారితో సవినయంగా చేసే విన్నపం ఏమిటంటే మీరు ఈ బిల్లుని క్షుణ్ణంగా పరిశీలిస్తే ఇప్పుడు మీ దృక్పథం ప్రకారంగా కూడా ఇది సమగ్రంగా లేదని మీకు తెలుసు. తరువాత మీరు సెనేటుకికూడా ఎలక్షన్సు తీసి పారవేయవలసిన అవసరం ఉంది అని అనవచ్చు. దానికికూడా నామినేషన్సు అనవచ్చు. ఇది మీ సిద్ధాంతం ప్రకారంకూడా సమగ్రంగాలేదు కాబట్టి మీరు కొద్దిగా టైము తీసుకుని ఒక సమగ్రమయిన బిల్లు తెండి. మాకు అభ్యంతరం లేదు. టెక్నికల్‌గా కూడా ఒక బిల్లు వచ్చినప్పుడు అది సమగ్రంగా ఉండాలి. తరువాత మీరు సెనేటుకికూడా తెస్తారు. ఇట్లా అసంపూర్ణంగా ఉన్న పరిస్థితి బాగాలేదు. దయచేసి మీరు విచారణ చేయండి. సెలెక్టు కమిటీకి పంపండి. మేము సహాయపడతాము. అసలు ఈ బిల్లు పాస్ కాకూడదని రాకూడదని మా ఉద్దేశం కాదు. మిత్రభేదానికి దీనిలో ఆస్కారం లేకుండా ఒక సమగ్రమయిన బిల్లు చేయండిఅని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. టి. రామారావు :- అధ్యక్షా, గౌరవనీయులైన సభ్యులు బాగారెడ్డిగారు రాజేశ్వరరావుగారు చేసిన వివరణలు విన్నాను. మీద్వారా వారికి మనవి చేస్తున్నాను. ఏదైనా అవసరమైన విషయాలు మిత్రభావముతో నిర్ణయించుకోవలసినప్పుడు తప్పకుండా వారి అభిప్రాయాన్ని తీసుకుని చేయడం జరుగుతుంది. ఇప్పుడు దీంట్లో వేరే నిర్ణయం

తీసుకోవలసిన అవసరం ఏమాత్రం లేదు. పూర్తిగా దీనిని మంత్రిమండలి చర్చించి సమగ్రంగా ఆలోచించి తెచ్చినది ఈ బిల్లు. దయచేసి ఈ బిల్లుని అంగీకరించమని కోరుతున్నాను.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు :- ఎకడమిషియన్సునే వేస్తాముగాని పొలిటీషియన్సుని వేయము అని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- మేము పర్మనెంటు ప్రొఫెసర్సుని వేయమని అడిగాము.

శ్రీ ఎన్. టి. రామారావు :- మేము సిండికేటుకి అక్కడ ఉన్నటువంటి ప్రొఫెసర్సునే మెంబర్సుగా వేయడం జరిగిందని మనవి చేస్తున్నాను. చాల ఘనమైనవారినే వేయడం జరిగిందని మనవి చేస్తున్నాను.

D. Md. Vizarat Rasool Khan :- Mr. Speaker, Sir, It is not fair that Government nominees should be on the syndicate. The senior professors and Academicians who have already worked for 15-20 years, would get frustrated and it is not fair to deprive them of the opportunity.

If the Government nominee is there, he would be subservient to Government's wishes, and would obediently follow whatever be the directions of the Government.

Is it fair that in addition to the Vice-Chancellor who is also an appointee, the members of syndicate should also be nominees? Then what would happen to the independent and autonomous character of the University? In an educational institution such as the University, the Vice-Chancellor, and the Syndicate should be independent. What purpose would be served if Government Servants, like, Education Secretary, Finance Secretary and Director Education are there. On these grounds I oppose the Bill and request the Government to restore the autonomy of the University by making the Syndicate an elective body.

శ్రీ ఎ. నరేంద్ర :- ఇంతమంది సభ్యులు దీనిని సెలెక్టు కమిటీకి పంపాలని అభిప్రాయ పడుతున్నారు. ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధముగా ఉన్న బిల్లు. వెంగళరావు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇట్లాగే సిండికేటును రద్దుచేస్తే చాల పెద్ద ఉద్యమం, ఆందోళన వచ్చింది ఇప్పుడు దీనిని మీరు ఆ పరిస్థితికి తీసుకువస్తున్నారు. సెలెక్టు కమిటీకి పంపమని ఇంతమంది కోరుతుండగా దీనిని పాస్ చేయమని మీరు అడగడం సమంజసం గాదు. ఇట్లాగే ఇది పాస్ అయినట్లయితే పెద్ద ఆందోళన లేచే ప్రమాదం ఉంది.

ఆ ప్రమాదాన్నుంచి ఆంధ్రరాష్ట్రాన్ని కాపాడాలని దీనిని సెలెక్టు కమిటీకి పంపాలని కోరుతున్నాను.

Mr. Speaker : I shall now put the Statutory Resolution to vote.

The question is :

"This House disapproves the Andhra Pradesh, University Acts (Amendment) Ordinance, 1985, (Andhra Pradesh Ordinance No. 11 of 1985) promulgated by the Governor on 10th June, 1985".

(At this stage Members pressed for Division).

The Resolution was put to vote and the House divided thus :

| Yes | Noes | Neutral |
|---|---|---|
| 59 | 114 | Nil |

Mr. Speaker : The motion was negatived.

Mr. Speaker :

The question is :

The Andhra Pradesh University Acts (Second Amendment) Bill, 1985, be taken into consideration.

(Pause)

The motion was as adopted, and the Bill was considered.

Sri H. B. Narase Gowd : Sir, I beg to move.

"In clause 2 add at the end of section 18 (2) in the Andhra University Act, 1925 the following :-

(i) The Syndicate shall meet once in every six weeks and may meet more often if necessary ;

(ii) A meeting of the Syndicate shall be convened if one third of the members give a requisition in writing for holding such a meeting with not less than one week's notice :

(iii) In the absence of the Vice-Chancellor either by sickness or leave or for any other reason any member elected by the members of the syndicate presentat the meeting shall preside over the Syndicate."

Sri G. Narayanappa : Sir, I move :

"In clause 3 add at the end of section 18 (2) in Sri Venkateswara University Act, 1956. the following :-

(i) The Syndicate shall meet once in every six weeks and may meet more often if necessary ;

(ii) A meeting of the Syndicate shall be convened if one third of the members give a requisition in writing for holding such a meeting with not less than one week's notice :

(iii) In the absence of the Vice-Chancellor either by sickness or leave or for any other reason any member elected by the members of the syndicate present at the meeting shall preside over the Syndicate."

Sri G. Narayanappa : Sir, I move.

"In clause 4 add at the end of section 20(2) in the Osmania University Act, 1959 the following :-

(i) The Syndicate shall meet once in every six weeks and may meet more often if necessary ;

(ii) A meeting of the Syndicate shall be convened if one third of the members give a requisition in writing for holding such a meeting with not less than one week's notice :

(iii) In the absence of the vice-Chancellor either by sickness or leave or for any other reason, any member elected by members of the Syndicate present at the meeting shall preside over the Syndicate."

Sir, I move :

"In clause 5 add at the end of statute 8 in the schedule of the Nagarjuna University Act, 1976 the following :-

(i) The Syndicate shall meet once in every six weeks and may meet more often if necessary ;

(ii) A meeting of the Syndicate shall be convened if one third of the members give a requisition in writing for holding such a meeting with not less than one week's notice ;

(iii) In the absence of the Vice-Chancellore either by sickness or leave for any other reason any member elected by

the members of the Syndicate present at the meeting shall preside over the Syndicate."

Sri G. Narayanappa : Sir, I move :

"In clause 6 add at the end of statute 8 in the schedule to the Kakatiya University Act. 1976 the following :-

(i) The Syndicate shall meet once in every six weeks and may meet more often if necessary ;

(ii) A meeting of the Syndicate shall be convened if one third of the members give a requisition in writing for holding such a meeting with not less than one week's notice ;

(iii) In the absence of the Vice-Chancellor either by sickness or leave or for any other reason any member elected by the members of the Syndicate present at the meeting shall preside over the Syndicate."

Sri S. Venugopal a Chary : Sir, I move

"In clause 7 add at the end of statute 9 in the schedule to Sri Krishnadevaraya University Act, 1981, the following :-

(i) The Syndicate shall meet once in every six weeks and may meet more often if necessary ;

(ii) A meeting of the Syndicate shall be convened if one third of the members give a requisition in writing for holding such a meeting with not less than one week's notice ;

iii) In the absence of the Vice-Chancellor either by sickness or leave or for any other reason any member elected by the members of the Syndicate present at the meeting shall preside over the Syndicate."

Mr. Speaker : Amendments moved.

Sri G. Muddu Krishnama Naidu : Sir, I accept the amendment with modifications. I may be permitted to move

Sri G. Narayanappa : Sir, If that is the fact, I am not pressing my amendment.

Mr. Speaker : Now, the Minister for Education will move his amendment.

CLAUSE - 2

Sri G. muddu Krishnama Naidu : I move the following amendment to Clause 2.

"In sub-Clause (a), for sub-section (2) of section 18, substitute :

" (2) The Syndicate shall meet at least once in every six weeks and may meet more often if necessary.

(3) Upon a requisition in writing signed by not less than one - third of the total number of members of the Syndicate; the Vice - Chancellor convene a meeting of the Syndicate on a date appointed by him which shall not be later than seven days from the date of receipt of requisition aforesaid.

(4) In the absence of the Vice - Chancellor from any meeting of the Syndicate, the members present at the meeting shall choose one among themselves to preside over the meeting.

(5) The quorum for a meeting of the Syndicate shall be one-third of the total number of members of four persons, which ever is higher."

Mr. Speaker ; Amendment Moved. The Question is :

"that in sub - clause (a), for sub - section (2) of section 18 substitute ;-

" (2) The Syndicate shall meet at least once in every six weeks and may meet more often if necessary.

(3) Upon a requisition in writing signed by not last than one - third of the total number of members of the Syndicate, the Vice - Chancellor shall convene a meeting of the Syndicate on a date appointed by him which shall not be later than seven days from the date of receipt of requisition aforesaid.

(4) In the absence of the Vice - Chancellor from any meeting of the Syndicate, the members present of the meeting shall choose one among themselves to preside over the meeting.

(5) The Quorum for a meeting of the Syndicate shall be one - third of the total number of members or four persons, whichever is higher," do stand part of the Bill.

(Pause)

The amendment was carried.

The question is :

"that clause 2 as amended do stand part of the Bill"

(Pause)

The motion was adopted and Clause 2 as amended was added to the Bill.

Sri G. Muddu Krishnama Naidu :- Sir, I beg to move the following amendments :

(Clause 3) : "That in Sub-clause (2) for sub-section (2) of section 18, substitute :-

[2] The Syndicate shall meet at least once in every six weeks and may meet more often if necessary.

[3] Upon a requisition in writing signed by not less than one-third of the total number of members of the Syndicate, the Vice-Chancellor shall convene a meeting of the Syndicate on on a date appointed by him which shall not be later than seven days from the date of receipt of requisition aforesaid.

[4] In the absence of the Vice-Chancellor from any meeting of the Syndicate, the members present at the meeting shall choose one among themselves to preside over the meeting.

[5] The quorum for a meeting of the Syndicate shall be one-third of the total number of members or four persons, whichever is higher.

(Clause 4) "That in sub-clause (a) for sub-section (2) of Section 20, substitute :-

[2] The Syndicate shall meet at least once in every six weeks and may meet more often if necessary.

[3] Upon a requisition in writing signed by not less than one-third of the total number of members of the Syndicate, the Vice-Chancellor shall convene a meeting of the Syndicate on a date appointed by him which shall not be later than seven days from the date of receipt of requisition aforesaid.

[4] In the absence of the Vice-Chancellor from any meeting of the Syndicate, the members present at the meeting shall choose one among them selves to preside over the meeting.

[5] The quorum for a meeting of the Syndicate shall be one-third of the total number of members or four persons, whichever is higher.

(Clause 5) "That in sub-clause (2) after clause (3) of the Statute 5, add :-

[4] The Syndicate shall meet at least once in every six weeks and may meet more oftenif necessary.

[5] Upon a requisition in writing signed by not less that one-third of the total number of members of the Syndicate, the Vice-Chancellor shall convene a meeting of the Syndicate on a date appointed by him which shall not be later than seven days from the date of receipt of requisition aforesaid.

[6] In the absence of the Vice-Chancellor from any meeting of the Syndicate, the members present at the meeting shall choose one among themselves to preside over the meeting."

(Clause 6) "That in sub-clause (2) after clause (3) of the Statute 5 add :

"[4] the Syndicate shall meet at least once in every six weeks and may meet more often if necessary.

(5) Upon a requisition in writing signed by not less than one - third of the total number of Members of the Syndicate, the Vice-Chancellor shall convene a meeting of the Syndicate on a date appointed by him which shall not be later than seven days from the date of receipt of requisition aforesaid.

(6) In the absence of the Vice-Chancellor from any meeting of the Syndicate, the Members present at the meeting shall choose one among themselves to preside over the meeting."

Clause (7) "That in sub-clause (2) statute 5 shall be renumbered as clause (1) of that Statute, and after it is so renumbered; add :-

(2) The Syndicate shall meet at least once in every six weeks and may meet more often if necessary.

(3) Upon a requisition in writing signed by not less than one-third of the total number of members of the Syndicate, the Vice-Chancellor shall convene a meeting of the Syndicate on a date appointed by him which shall not be later than seven days from the date of receipt of riquisition aforesaid.

(4) In the absence of the Vice-Chancellor from any meetings of the Syndicate, the members present at the meeting shall choose one among themselves to preside over the meeting."

Mr. Speaker : Amendments Moved.

Mr. Speaker : There is one amendment to Clause 3, already moved.

The Question is :

"That in sub-clause (2) for sub-section (2) of section 18, substitute :-

(2) The Syndicate shall meet at least once in every six weeks and may meet more often if necessary.

(3) Upon a requisition in writing signed by not less than one-third of the total number of members of the Syndicate, the Vice-Chancellor shall convene a meeting of the Syndicate on a date appointed by him which shall not be later than seven days from the date of receipt of requisition aforesaid.

(4) In the absence of the Vice-Chancellor from any meeting of the Syndicate, the Members present at the meeting shall choose one among themselves to preside over the meeting,

(5) The quorum for a meeting of the Syndicate shall be one-third of the total number of members or four persons, whichever is higher."

(pause)

The amendment was carried,

Mr. Speaker : The Question :—

"That clause 4, as amended do stand part of the Bill"

(pause)

Motion was adopted and Clause 4, as amended was added to the Bill.

Mr. Speaker : There is one amendment for Clause 5, already moved.

The Question is :

"That in Sub-clause (2) after clause (3) of the Statute 5, add :-

(4) The Syndicate shall meet at least once in every six weeks and may meet more often if necessary.

(5) Upon a requisition in writing signed by not less than one-third of the total number of members of the Syndicate, the Vice-Chancellor shall convene a meeting of the Syndicate on a date appointed by him which shall not be later than seven days from the date of receipt of requisition aforesaid.

(6) In the absence of the Vice-Chancellor from any meeting of the Syndicate, the members present at the meeting shall choose one among themselves to preside overthe meeting.

(Pause)

The Amendment was carried.

Mr. Speaker :- The Question is :-

"That clause 5, as amended, do stand part of the Bill."

(Pause)

Motion was adopted and Clause 5, as amended, was added to the Bill.

Mr. Speaker :- There is one amendment to clause 6, already moved.

The Question is ;-

"That in Sub-Clause (2) after clause (3) of the Statute 5, add :-

(4) The Syndicate shall meet at least once in every six weeks and may meet more often if necessary.

(5) Upon a requisition in writing signed by not less than one-third of the total number of Members of the Syndicate, the Vice-Chancellor shall convene a meeting of the Syndicate on a date appointed by him which shall not be later than seven days from the date of receipt of requisition aforesaid.

(6) In the absence of the Vice-Chancellor from any meeting of the Syndicate, the Members present at the meeting shall choose one among themselves to preside over the meeting.

(pause)

The Amendment was carried.

Mr. Speaker :- The Question is :-

"That Clause 6, as amended, do stand/part of the Bill."

(pause)

Motion was adopted and Clause 6, as amended, was added to the Bill.

Mr. Speaker :- There is one amendment to clause 7, already moved.

The Question is :-

"That in sub-clause (2) statute 5 shall be renumbered as clause (1) of that statute, and after it is so renumbered, add :-

(2) The Syndicate shall meet at least once in every six weeks and may meet more often if necessary.

(3) Upon a requisition in writing signed by not less than one-third of the total number of members of the Syndicate the Vice-Chancellor shall convene a meeting of the Syndicate on a date appointed by him which shall not be later than seven days from the date of receipt of requisition aforesaid.

(4) In the absence of the Vice-Chancellor from any meetings of the Syndicate, the members present at the meeting shall choose one among themselves to preside over the meeting."

(pause)

The Amendment was carried.

Mr. Speaker: :- The Question is :-

"That clause 7, as amended, do stand part of the Bill."

(pause)

Motion was adopted and clause 7, as amended, was added to the Bill.

Mr. Speaker : There are no amendments to Clauses 8 to 10.

The Question is :

"That Clauses 8 to 10, Clause 1, enacting formula and long title" do stand part of the Bill.

(pause)

Motion was adopted and clauses 8 to 10. Clause 1, Enacting formula and long title were added to the Bill.

Mr. Speaker : Now the Minister for Education will move the motion for passing the Bill.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- అధ్యక్షా మూడవసారి రీడింగులో బిల్లు పాస్ చేసుకునేముందు సభ్యులకు మాట్లాడే అవకాశం యివ్వాలని కోరుతున్నాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ బి. పుష్పరాజు :- దాదాపు రెండుసార్లు యీ బిల్లుమీద డిస్కషన్ జరిగింది కదా ?

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- ఇంత చెప్పిన తరువాత కూడా మాకు మెజారిటీ ఉంది కదా అని ఈ బిల్లును సెలక్టు కమిటీకి రిఫర్ చేయకుండా, మూడవ రీడింగులకు కనీసం సభ్యులకు మాట్లాడకుండాచేస్తూ, అన్ డెమోక్రెటిక్‌గా ఈ తెలుగుదేశం ప్రభుత్వం పాలసీలకే వ్యతిరేకంగా చేస్తున్నారు కాబట్టి దీనికి వ్యతిరేకంగా మేము మా భారతీయ జనతాపార్టీ తరఫు వారందరమూ వాకౌట్ చేస్తున్నాము.

: బి. జె. పి. సభ్యులందరూ వాకౌట్ చేసినారు :

శ్రీ నాయని నరశింహారెడ్డి :- అధ్యక్షా యీ బిల్లును అప్రజాస్వామ్యంగా ప్రజలకు, విద్యావేత్తల అభిప్రాయాలకు వ్యతిరేకంగా ఉన్నా కూడా ఏమీ లక్ష్యపెట్టకుండా పాస్ చేసుకుంటున్నారు కాబట్టి మా జనతాపార్టీ తరఫున వాకౌట్ చేస్తున్నాము.

: జనతాపార్టీ తరఫున సభ్యులు అందరూ సభనుండి వాకౌట్ చేసారు :

శ్రీ ఎం. బాగారెడ్డి :- లెక్చరర్స్‌కు, ప్రొఫెసర్స్‌కు వ్యతిరేకంగా ఈ బిల్లు ఉంది కాబట్టి అదే విధంగా పాస్ చేసుకోవాలని ప్రభుత్వం అనుకున్నది కాబట్టి దానిని అపోజ్ చేస్తూ మా కాంగ్రెసు పార్టీ తరఫున మేమందరము సభనుండి వాకౌట్ చేస్తున్నాము.

: కాంగ్రెసు పార్టీ తరఫున ఉన్న సభ్యులు అందరూ సభనుండి వాకౌట్ చేసినారు :

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :- అధ్యక్షా ఈ బిల్లు పాస్ అయినట్లేనా ?

మిస్టర్ స్పీకరు :- బిల్లు పాస్ అయింది.

Sri G. Muddu Krishnama Naidu :- Sir, I beg to move :

"That the Andhra Pradesh University Acts (Second amendment) Bill, 1985" be passed.

Mr. Speaker :- Motion moved. The Question is :-

"That the Andhra Pradesh University Acts (Second Amendment) Bill, 1985 be passed."

(Pause)

Motion was adopted and the Bill was passed.

Mr. Speaker :- Now the Minister for Finance will present the Budget for the year 1985-86.

## ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) 1985 - 86

(శ్రీ పి. మహేంద్రనాథ్)

అధ్యక్ష మహాశయా ,

1985–86 సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ బడ్జెట్‌ను సభవారికి సమర్పిస్తున్నాను. ఈ ఏడాది మార్చి నెలలో జరిగిన విధాన మండలి సమావేశాల్లో-ఆరు మాసాలకోసం, అంటే సెప్టెంబరు నెలాఖరువరకూ, వోట్-ఆన్-అకౌంట్ బడ్జెట్‌ను సమర్పించిన సంగతి గౌరవనీయులయిన సభ్యులకు గుర్తుండే వుంటుంది.

వివిధ రంగాలకు సంబంధించిన కార్యక్రమాల్లో, ఆ కార్యక్రమాలకిచ్చే ప్రాధాన్యంలో 1983 నుంచీ స్పష్టమైన. గణనీయమైన మార్పు వచ్చిన సంగతి నేను మనవి చేస్తున్నాను. 1983-84 సంవత్సరపు బడ్జెటులో-సంక్షేమ కార్యక్రమాలకు ప్రాధాన్యమిచ్చే మార్పులు జరిగాయి. అయితే గతాన్ని పూర్తిగా విస్మరించలేం. గ్రామాధికారుల పదవులు రద్దు చెయ్యటం ; రాజకీయ సంక్షోభాలనధిగమించటం ; వ్యవస్థలనూ, ప్రాధాన్యతలనూ సమైక్య దృక్పథంతో చూడగల వాతావరణాన్ని సృష్టించటం-ఇలాంటి వ్యవస్థాపరమైన మార్పులు తేవడానికి రెండేళ్ళు పట్టింది. ఏడవ పంచవర్ష ప్రణాళికా ప్రారంభం; ప్రస్తుత ప్రభుత్వానికి లభించిన మహత్తర ప్రజామోదం - పరిస్థితులన్నిటినీ పరిశీలించడానికీ, సత్వర ప్రగతికీ, బీద ప్రజల సంక్షేమానికీ, మమ్మల్ని మేము పునరంకితం చేసుకునే అవకాశం కలిగించాయి.

ఇంతకు మునుపెన్నడూ లేనంత పెరుగుదలను సాధించటం; అదే సమయంలో కుల, మత విచక్షణ లేకుండా బీద ప్రజలందరి సంక్షేమానికి అధిక కేటాయింపులు జరపడం-ఇవి మన ఏడవ పంచవర్ష ప్రణాళిక ప్రధాన లక్ష్యాలు. బీద ప్రజలకు చౌకగా తిండి (కిలో రెండు రూపాయలు బియ్యం); బట్ట (జనతా చీరెలు; ధోవతులు); తలదాచుకునే వసతి (బలహీన వర్గాలకోసం ఇళ్ళ నిర్మాణం); సాంఘిక భద్రత (వితంతువులకూ, వ్యవసాయ కార్మికులకూ పింఛన్లు) మొదలైనవన్నీ సమకూర్చాలన్న మా ప్రాథమిక విధానాలకు ఈ ప్రణాళికా లక్ష్యాలు చేయూతనివ్వగలవని చెప్పనవసరం లేదు.

ప్రణాళికను రూపొందించడంలో మనకెన్నో అవరోధాలూ, రాష్ట్రాలమధ్య వనర్ల పంపిణీ వంటి అనిశ్చిత పరిస్థితులూ అడ్డం వస్తున్నాయి. వాస్తవానికి, జాతీయాభివృద్ధి సమితి ఇంకా నిర్దిష్టమైన జాతీయాభివృద్ధి విధానాన్ని రూపొందించలేదు. ఇలాంటి ఇబ్బందు లున్నప్పటికీ, మన రాష్ట్రపు ఏడవ పంచవర్ష ప్రణాళికలో మొదటి సంవత్సరం - ఒక అభ్యుదయ శకానికి నాంది పలుకుతోంది. ఈ అభివృద్ధి నిరర్థకం కాదు - బీద ప్రజల సంక్షేమం అన్న నిర్దిష్ట ప్రయోజనంగం ప్రగతి ఇది.

వోటు-ఆన్-అకౌంటు బడ్జెటు సమర్పిస్తున్న సందర్భంలో నేను ప్రస్తావించి నట్టుగా-ఏడవ పంచవర్ష ప్రణాళికా కాలంలో-వివిధ విధానాల పునశ్చరణకూ, ప్రాధాన్యతల సవరణకూ ఈ వార్షిక ప్రణాళిక శ్రీకారంచుట్టోంది. మెట్టసాగు; పండ్లతోటల పెంపకం; పట్టు పరిశ్రమ; సేద్యపు నీరు-ముఖ్యంగా చిన్నతరహా సేద్యపు నీటి పథకాలు; గ్రామీణ విద్యుద్దీకరణ; వృత్తి విద్య; మహిళా యువజన సంక్షేమంవంటి పథకాలకు ఈ ప్రణాళికలో ప్రాధాన్యం లభిస్తోంది.

ఇంతేకాకుండా, మీకిప్పుడు సమర్పిస్తున్న ఈ బడ్జెటు ప్రతిపాదనలు రూపొందించటంలో-ఆర్థిక విచారణా సంఘం చేసిన సూచనల మేరకు పరిపాలనా ప్రమాణాలను పెంచడం గురించీ, ఏడవ ప్రణాళికా ప్రారంభంలో-ఆరవ ప్రణాళికకు చెందిన కొంత ఖర్చును ప్రణాళికేతర ఖర్చుగా మార్చడం గురించి పరిగణించాం. గత సంవత్సరానికి చెందిన కొన్ని ప్రణాళికా కార్యకలాపాలను-వంద కోట్ల రూపాయలకు ఖర్చుకాగల వాటిని ప్రణాళికేతరంగా చూపడంతో-ఈ ప్రణాళికా పెట్టుబడి 1044 కోట్ల రూపాయలుగా నిర్దేశిస్తున్నప్పటికీ, నిజానికి అభివృద్ధి కార్యక్రమాలపై పెట్టుబడి అంతకంటే ఎక్కువగానే వుండగలదన్న విషయాన్ని గౌరవనీయులైన సభ్యులు గుర్తించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

మొత్తంమ్మీద చూసినట్టయితే అన్ని రంగాలలో సమగ్రాభివృద్ధి వుండేటట్లుగా కార్యక్రమాలను రూపొందించడం జరిగింది.

ఏడవ ప్రణాళిక ప్రధాన లక్ష్యాలనూ, ముఖ్యంగా మండల వ్యవస్థ ఏర్పాటునూ

దృష్టిలో వుంచుకుని-ప్రతి శాఖ కార్యకలాపాలనూ మంత్రుల స్థాయిలో క్షుణ్ణంగా సమీక్షించిన తర్వాత-అనేక పథకాలను చేపట్టడం జరిగింది. ప్రస్తుత ఆర్థిక ధోరణులనూ, ఈ బడ్జెటులో పొందుపరిచిన కొన్ని ప్రధానమైన విధానాలనూ మీకు సంగ్రహంగా వివరిస్తాను.

### ఆర్థిక ధోరణుల సమీక్ష

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆదాయం 1983-84 సంవత్సరంలో—ప్రస్తుత ధరల ప్రకారం 10,264.54 కోట్ల రూపాయలూ, స్థిరీకరణ (1970-71) ధరల ప్రకారం 4,212.37 కోట్ల రూపాయలూ వుంది. కాగా 1982-83 లో ఆదాయం ప్రస్తుత ధరల ప్రకారం 8,898.68 కోట్ల రూపాయలూ, స్థిరీకరణ ధరం ప్రకారం 3,924.38 కోట్ల రూపాయలూ వుంది. 1983-84 సంవత్సరంలో వాతావరణ పరిస్థితులు అనుకూలించటంతో ఆహార ధాన్యాల ఉత్పత్తి అపూర్వమైన రీతిలో 118.82 లక్షల టన్నుల రికార్డు స్థాయినందుకొంది. అయితే 1984-85 లో, విస్తృతమైన అనావృష్టి పరిస్థితులవల్లా, వరదలవల్లా, ఆహార ధాన్యాల ఉప్పత్తిలో కొంత తగ్గుదల కన్పిస్తున్నది.

1985 మే నెలలోనూ, జూన్ మొదటివారంలోనూ రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలలో తొలకరి జల్లులు పడ్డాయి, దీంతో ఖరీఫ్ వ్యవసాయ కార్యక్రమాలు చురుగ్గానూ, ముందుగానూ ప్రారంభమైనాయి.

ఇక పారిశ్రామిక రంగంలో—1984 సంవత్సరంలో—ఎంపికచేసిన 48 పరిశ్రమల్లోనూ 25 పరిశ్రమల్లో—అంతకుముందు సంవత్సరంకంటే ఉత్పత్తి పెరిగింది. భారీ విద్యుత్పరికరాల పరిశ్రమ; హౌస్ సర్వీస్ మీటర్లు; కోళ్ళ పరిశ్రమ; గాజు; ఎలక్ట్రానిక్ పరికరాల పరిశ్రమ మొదలైన వాటిలో ఉత్పత్తి గణనీయంగా పెరిగింది.

1985 సంవత్సరంలో జనవరినుంచి మే నెలవరకూ-అంతకుముందు సంవత్సరం అదేకాలంలోకంటే,—ఎంపిక చేసిన 43 పరిశ్రమల్లోనూ 30 పరిశ్రమల్లో ఉత్పత్తి పెరిగింది.

రాష్ట్రంలో 1984-85 సంవ్సరంలో—అంతకు ముందు సంవత్సరంకంటే విద్యుచ్ఛక్తి ఉత్పాదన 8.3 శాతం పెరిగింది. 1985 జనవరి - మే మాసాల మధ్యకాలంలో-అంతకుముందు ఏడాది అదే కాలంలోకంటే, విద్యుదుత్పాదన 16.6 శాతం పెరిగింది.

1984 మే నెలతో పోల్చితే-1985 మే లో వ్యవసాయ వస్తువుల టోకు ధరల సూచికలో 9.8 శాతం పెరుగుదల కనిపించింది.

1985 సంవత్సరంలో (జనవరి-ఏప్రిల్) రాష్ట్రంలో ఎంపిక చేసిన 8 కేంద్రా

లలో—పారిశ్రామిక కార్మికుల వాడకందార్ల సగటు ధరల సూచిక 565 వరకూ వుంది. గత సంవత్సరం ఇదే కాలంలో ఈ సూచిక 532 వద్ద వుంది; అంటే ఈ ధరలు 6.2 శాతం పెరిగాయి. అఖిల భారత స్థాయిలో - గత సంవత్సరం సగటు ధరల సూచిక 560 కాగా, ఈ ఏడాది ఈ సూచిక 588 కి పెరిగింది.

## విధాన చర్యలు

ఇప్పుడీ బడ్జెట్‌లో పొందుపరిచిన కొన్ని ప్రధానమైన, విధాన చర్యలను విన్నవిస్తాను. ముందుగా, వివిధ బడ్జెట్ ప్రతిపాదనల రూపకల్పనలో ఈ ప్రభుత్వ దృక్పథాన్ని, అనుసరించిన సిద్ధాంతాలనూ, విధానాలనూ వివరిస్తాను. విశిష్టమైన, విభిన్నమైన ఒక అభివృద్ధి విధానాన్ని అమలుపర్చడానికి మేముచేస్తున్న కృషిగురించి, ఈ ప్రసంగ ప్రారంభంలో నేను ప్రస్తావించాను. ఇప్పుడా విధానాన్ని వివరిస్తాను.

బలహీనవర్గాల అభ్యుదయానికీ, బీద ప్రజలందరి సంక్షేమానికీ, మహిళలవంటి నిర్లక్ష్యం చేయబడ్డ వర్గాల పురోభివృద్ధికీ తోడ్పడని అభివృద్ధి విధానం ఏదీకూడా సార్థకం కాలేదు. ఈ విషయాన్ని దృష్టిలో వుంచుకునే, ప్రజలకు తక్షణ సహాయ మందించగల పలు కార్యక్రమాలను మా ప్రభుత్వం ప్రారంభించింది, ప్రణాళికా బద్ధంగానో, ప్రణాళికేతరంగానో ఈ కార్యక్రమాలన్నీ ఈ ఏడాదికూడా ఇదే ప్రాధాన్యంతో కొనసాగుతాయి. ప్రజా పంపిణీ విధానానికి—ముఖ్యంగా కిలో రెండు రూపాయల బియ్యం పథకం; వ్యవసాయ కార్మికులకు పించన్లు; వితంతువులకు పించన్లు; మొదలైన వాటికి కేటాయింపులు కూడా ఇందులో వున్నాయి. ఇవికాక - వ్యవసాయ కార్మికులుగా పనిచేసే మహిళలకు ప్రసూతి అలవెన్సు; హస్త కళాకారులకు స్థిరమైన ఆదాయం; చేనేతకారులకు అదనపు సౌకర్యాలు; భవనాలను అభివృద్ధి పరచడం; షెడ్యూల్డు కులాలు; షెడ్యూల్డు జాతులు; వెనకబడిన తరగతులవారికి ఇతోధికమైన సదుపాయాలు; బీద కుటుంబాలకు చెందిన బాలలకు ఉచితంగా పాఠ్యగ్రంథాలు; దుస్తుల పంపిణీ; బడికి వెళ్ళే పిల్లలందరికి ఆరోగ్య సంరక్షణ మొదలయిన పథకాలుకూడా అమలు పర్చాలని సంకల్పించాం.

రెండో విషయం : వ్యవస్థాపరంగా మౌలికమైన మార్పులు జరిగితే తప్ప, అభివృద్ధిగాని, సంక్షేమంగాని సాధ్యంకాదు. ఇందు కనుగుణంగానే—గ్రామాధికారుల వ్యవస్థను రద్దుచేసి, మండల రెవెన్యూ విధానాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. మండల స్థాయిలోనే అభివృద్ధి సంస్థలు నెలకొల్పాలనికూడా ఇప్పుడు సంకల్పిస్తున్నాం. తీర ప్రాంతాల ప్రజల వృత్తి నైపుణ్యాభివృద్ధితోబాటు ఆ ప్రాంతాల సమగ్రాభివృద్ధికి చెందిన ప్రధాన విషయాలలో ప్రభుత్వానికి సలహా యిచ్చేందుకుగాను—తీరప్రాంతాల అభివృద్ధి సంస్థ నేర్పాటు చెయ్యడం జరిగింది. అవినీతి నిర్మూలనాకృషి అవిచ్ఛిన్నంగా

సాగవలసిందే. అందుకే—లోకాయుక్త వ్యవస్థతోపాటు, సలహామండలితో సహా నిఘా కోసం ఒక ప్రత్యేకశాఖనేర్పాటు చెయ్యడం జరిగింది.

మూడో విషయం :- ప్రజల చరిత్ర, సంస్కృతులను దృష్టిలో వుంచుకుని వారి ప్రగతిని పరిగణించాలి. మన విషయంలో—మన సంస్కృతిని కాపాడుకుంటూ, సాంస్కృతిక చైతన్యాన్ని పెంపొందించు కుంటూ, అదే సమయంలో వీటిని మిగతా ప్రపంచానికి చాటి చెప్పవలసి వుంది. ఈ లక్ష్య సాధనకోసం తెలుగు విజ్ఞాన పీఠాన్ని నెలకొల్పడం జరిగింది. మన చరిత్రకూ సంస్కృతికీ ప్రాధాన్యమిచ్చే బృహత్తరమైన వినోద పర్యటనాభివృద్ధి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది.

నాలుగో విషయం :- మనకున్న ఉత్పాదన శక్తులన్నిటినీ తక్షణమే పెంపొందించుకోవలసి వుంది. సేద్యపు నీటి సరఫరావున్న ప్రాంతాల్లోనే మన వ్యవసాయిక ప్రగతి ప్రధానంగా వుందన్న విషయాన్ని గమనించడం జరిగింది. ఈ అసమానతను తొలగించేందుకే-వెనుకబడిన ప్రాంతాలు; అనావృష్టి పీడిత ప్రాంతాలు; గిరిజన ప్రాంతాల్లో-మెట్ట సేద్యానికీ, తోటల పెంపకానికీ, పట్టు పరిశ్రమకీ ప్రాధాన్య మివ్వడం జరుగుతోంది. సుదృఢమూ, విస్తృతమూ అయిన అభివృద్ధి కార్యక్రమాలకు సుస్థిరమైన పునాదులు పడాలంటే-సువిశాలమైన మన రాష్ట్రంలోగల ఉత్పాదక శక్తులన్నిటినీ పూర్తిగా వినియోగంలోకి తేవలసి వుంటుంది. అలాగే - పారిశ్రామిక రంగంలో - తగు సౌకర్యాలు కల్పించడం; రుణసదుపాయాలు; ప్రభుత్వం కల్పించే ప్రోత్సాహం-ఇవన్నీ అవసరమౌతాయి.

అయిదో విషయం :- ఆర్థిక రంగములో తగినంతగా పెట్టు బడులు పెట్టగల బాధ్యత, ప్రభుత్వం తానుగా స్వీకరిస్తే తప్ప పెరుగుదల అన్నది సాధ్యం కాదు. ఈ విషయాన్ని దృష్టిలో వుంచుకునే-భారీ, మధ్య తరహా పథకాల ద్వారా సేద్యపు నీటి సరఫరా జరిగేట్టు చూడటం; రాష్ట్రంలోని ప్రధాన ప్రాజెక్టుల విషయంలో నూతన కృషి; ఎంతో కాలంగా పడివున్న మధ్య తరహా సేద్యపు నీటి ప్రాజెక్టులు పూర్తి చేసే కృషి; చిన్న తరహా సేద్యపు నీటి పథకాల తక్షణ వినియోగం మొదలైన వాటికి సంబంధించి అనేక కార్యక్రమాలను రూపొందించడం జరిగింది. ఇదే సమయంలో-విద్యుచ్ఛక్తి ఉత్పాదన విషయంలో రాష్ట్రం ఇటీవల కాలంలో సాధించిన సత్ఫలితాలను సమీకరించడానికి వెనక బడిన ప్రాంతాలకు ఈ సౌకర్యాలను విస్తరించడానికీ కూడా కృషి జరుగుతోంది. విద్యుచ్ఛక్తి సరఫరా సక్రమంగా జరపడానికీ, పంపుసెట్ల విద్యుదీకరణ కార్యక్రమాలకు కూడా ప్రాధాన్యం లభిస్తోంది. రోడ్డు, రవాణా సౌకర్యాలు; పశు గణాభివృద్ధి; మత్స్య పరిశ్రమ; ఆఖరికి అటవీ కార్యక్రమాలు-ఇలాంటి వన్నీ కూడా ఆర్థిక ప్రగతికవసరమైన పెట్టుబడులుగానే పరిగణించాలి. ఇలాంటి కార్యక్రమాలపట్ల అత్యంత శ్రద్ధవహించాల్సిన అవసరం కూడా వుంది. ఆర్థిక పరమైన ఇలాంటి ప్రాథమిక సదుపాయ కల్పనా కార్య

క్రమాలకు మా ప్రణాళికా పెట్టుబడిలో సగానికి పైగానే కేటాయించామని మనవి చేస్తున్నాను.

చివరి విషయం :- మానవ వనర్ల అభివృద్ధికి పెట్టుబడిగా, సాంఘిక పరమైన ప్రాథమిక సదుపాయాలు కూడా ముఖ్యమైనవే భవనాలూ, పరికరాలూ మొదలయిన వాటి ద్వారా సక్రమమైన వాతావరణం కల్పించడం; వ్యాయామ విద్యకు ప్రాధాన్యం; వృత్తి విద్యను ప్రవేశ పెట్టడం ద్వారా, విద్యను మరింత ప్రయోజన కరం చెయ్యడం - ఇవి విద్యా ప్రణాళికలో కొన్ని ముఖ్యాంశాలు. ఆధునిక కాలానికి అనుగుణంగా సాంకేతిక విద్యనూ, వృత్తి పనివారి శిక్షణా కార్యక్రమాలనూ సవరించవలసి వుంటుంది. అలాగే మహిళలకు ప్రత్యేక సౌకర్యాలు విస్తరించడం జరుగుతోంది. వీటన్నిటికీ మించి-విద్యకు ప్రాధాన్య మివ్వటమంటే, ప్రతిభకు గుర్తింపు కూడా వుండాలి. బలహీన వర్గాలకు ఇచ్చే రాయితీలతోపాటు ఇందుకు, సంబంధించి కూడా కృషి జరుగుతోంది. అన్ని ప్రాంతాల్లోనూ, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సౌకర్యాలకు ప్రాధాన్యమివ్వటం జరుగుతోంది. అలాగే-భారతీయ వైద్య-విధానానికి కూడా ప్రాధాన్యం లభిస్తోంది. ఇంతే కాకుండా, నీటి సరఫరా; పారిశుధ్యం మొదలైన కార్యక్రమాలపట్ల శ్రద్ధవహించడం జరుగుతోంది.

అధ్యక్షమహాశయా, ఇంతవరకు ఈ బడ్జెట్ ప్రధాన ధోరణిని సూచించే కొన్ని పథకాల గురించి ప్రస్తావించాను. ఇప్పుడు వివిధ రంగాల్లో కేటాయింపుల గురించి వివరిస్తాను.

## వ్య వ సా య ం

1985-86 సంవత్సరంలో - పరిశోధన, విద్యతోకూడా కలిపి, పంటల అభివృద్ధి కోసం 14 కోట్ల 72 లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది.

రైతులకు ఆధునిక వ్యవసాయ విధానాల గురించి తెలియ చెప్పడంతోపాటు, వారికి ఎరువులూ. విత్తనాలూ, తెగుళ్ళ మందులూ మొదలైనవి సకాలంలో తగినంతగా సరఫరా చేయడానికి వీలుగా వ్యవసాయ శాఖను సమాయత్తం చేయడం జరిగింది. రైతులకు ఈ ఏడాది 40 వేల టన్నుల అధిక దిగుబడి విత్తనాలూ, 12 లక్షల 20 వేల టన్నుల ఎరువులూ పంపిణీ చెయ్యాలని సంకల్పించాం. నూనెగింజలూ, పప్పుధాన్యాల అభివృద్ధికి సంబంధించిన జాతీయ పథకాల్లోకూడా రాష్ట్రం పాల్గొంటోంది. రాష్ట్రంలోని సేద్య యోగ్యమైన భూమిలో అధికభాగం మెట్ట సాగులో వున్నందువల్లా చిన్న, సన్నకారు రైతుల ఆధీనంలో వున్నందువల్లా మెట్ట సేద్యాన్ని అభివృద్ధి పర్చే కృషిని ముమ్మరం చేసే పథకాలు చేపట్టడం జరిగింది. మెట్టసాగు సామర్థ్యాన్ని ప్రదర్శించే విధంగా సుమారు 295 వాటర్ షెడ్లు అభివృద్ధి చెయ్యాలని సంకల్పించాం. అదే విధంగా, ప్రతిజిల్లాలోనూ

ప్రయోగాత్మకంగా, రెండు వేల హెక్టార్ల భూమికిగాను-22 వాటర్ షెడ్లు అభివృద్ధిపర్చడము జరుగుతుంది. ఈ వాటర్ షెడ్ల కింద భూమి అభివృద్ధి పంటల అభివృద్ధి పచ్చిక బీళ్ళ అభివృద్ధి, చెట్ల పెంపకం; పట్టుపరిశ్రమ; చేపల పెంపకం; చిన్నతరహా సేద్యపు నీటివనర్ల అభివృద్ధి మొదలయిన కార్యక్రమాలన్నీ చేపడ్తారు. ఒక సమగ్రమైన పంటల భీమా పథకాన్ని ప్రవేశపెట్టి, అందుకోసం బడ్జెటులో 3 కోట్ల రూపాయలు కేటాయించడ జరిగింది. కొత్తగా మూడు వ్యవసాయ కళాశాలలూ లేక పశువైద్య కళాశాలలూ ప్రారంభించడానికవసరమైన సన్నాహ కృషికికూడా నిధులు కేటాయించడం జరుగుతోంది.

## తోటల పెంపకం

మేలుజాతికి చెందిన వృక్షసంపదను పెంపొందించటమే, తోటల పెంపకం పథకాల్లో గల ప్రధాన ఉద్దేశ్యం. వెనుకబడిన ప్రాంతాలు, గిరిజన ప్రాంతాల్లో ఈ పథకాలు ఎక్కువగా అమలుపర్చడం జరుగుతుంది. 1985-86 సంవత్సరంలో 5 వేల హెక్టార్ల ప్రాంతంలో, వివిధ పద్ధతులద్వారా 10 లక్షల మొక్కలు ఉత్పత్తి చెయ్యాలని సంకల్పించడం జరిగింది. పళ్ళు, కూరగాయలూ ఉత్పత్తి చేసేవారికి గిట్టుబాటు ధరలు లభింపజేసి, ప్రోత్సహించేదుగ్గాను-సక్రమమైన విక్రయ సదుపాయాలు కల్పించే ఒక పథకాన్ని సుమారు 9 లక్షల రూపాయల ఖర్చుతో చేపట్టాలని సంకల్పించాం.

తోటల పెంపకానికి చెందిన వివిధ పథకాలకుగాను-1984-85 సంవత్సరంలో 47 లక్షల 20 వేల రూపాయలు కేటాయించగా, 1985-86 ఈలో కేటాయింపు 90 లక్షల రూపాయలకు పెంచుతున్నాం.

## పశు గణాభివృద్ధి

గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో-పశు, పక్ష్యాదులకుగల ప్రాధాన్యాన్ని గుర్తించి, పశువుల ఆస్పత్రుల సంఖ్య పెంచాలనీ, రాష్ట్ర వ్యాప్తంగా వీటిని నెలకొల్పాలనీ, వీటిలో సౌకర్యాలను పెంపొందించాలనీ ప్రభుత్వం సంకల్పించింది. 1104 రెవెన్యూ మండలాల్లోనూ కూడా మండలానికొకటి చొప్పున-ఆయా మండల కేంద్రాల్లో వెటిరినరీ పట్టభద్రుల ఆధీనంలో చికిత్సా కేంద్రాలు నెలకొల్పాలని సంకల్పిస్తున్నాం. ఇందుగ్గాను - ఇంతకుముందు ఇలాంటి ఆస్పత్రులులేని మండల కేంద్రాల్లో - కొత్తగా 173 సంస్థలు ఏర్పాటు చెయ్యడం జరుగుతుంది, అలాగే ప్రస్తుతం దిగువ స్థాయిలోవున్న 262 చికిత్సా కేంద్రాలను - పట్టభద్రుల నిర్వహణలో వుండే ఆస్పత్రులుగా అభివృద్ధి పర్చడం జరుగుతుంది. మేలిరకం ఒంగోలు జాతి పశు సంతతిని పెంపొందించేదుగ్గాను, ఒంగోలు ఎద్దులకు ప్రసిద్ధమైన చింతలదేవిలో ఒక పశుక్షేత్రాన్ని ప్రారంభించాలనికూడా ప్రతిపాదించటం జరిగింది. చింతలదేవిలోనే-నెల్లూరు జాతి గొర్రెల సంతతిని వైజ్ఞానిక పద్ధతుల ద్వారా అభివృద్ధి పర్చే మరో క్షేత్రాన్నికూడా నెలకొల్పడం జరుగుతోంది. కృత్రిమ

గర్భోత్పత్తి కార్యక్రమాలను పెంపొందించే ఉద్దేశ్యంతో-కర్నూలు జిల్లా బనవాసిపద్ద పశు వీర్యాన్ని ఘనీభవింపజేసి నిల్వచేసే నాలుగవ కేంద్రాన్ని ప్రారంభించడం జరుగుతోంది. దీంతో-ఏటా సుమారు 18 లక్షల డోసుల ఘనీభవించిన పశు వీర్యాన్ని ఉత్పత్తి చెయ్యడానికి వీలు కలుగుతుంది.

మాంసం ఉత్పత్తిని పెంచేందుకూ, కోట్లు, టోపీలూ మొదలైన వాటి తయారీకి ఉపయోగ పడేందుకుగాను,—కుందేళ్ళు పెంచడానికి రైతులకు ప్రోత్సాహమివ్వాలని సంకల్పించాం. 1985-86 సంవత్సరంలో పశుగణాభివృద్ధి కార్యక్రమాలకుగాను 3 కోట్ల 90 లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది.

## మత్స్య పరిశ్రమ

సుదీర్ఘమయిన సముద్ర తీరం వున్నప్పటికీ, సముద్ర సంబంధమైన వనర్ల వినియోగం. మన రాష్ట్రంలో ఇంకా పూర్తిగా జరగటం లేదన్న సంగతి గౌరవనీయులయిన సభ్యులకు తెలుసు. చేపల రేవులు ఎంతో కాలంగా నిర్మాణంలో వున్నాయి. ఈ రేవుల నిర్మాణం త్వరగా పూర్తి కావడానికి వీలుగా-ఇందుకోసం 2 కోట్ల 52 లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది. నిజామాబాద్ జిల్లాలో శ్రీరామసాగర్ వద్ద, నెల్లూరు జిల్లాలో సోమశిల వద్దా రెండు జాతీయ చేపపిల్లల క్షేత్రాలు పూర్తి కావస్తున్నాయి. తూర్పు గోదావరి జిల్లా పోలెక్కుర్రువద్ద. ఉప్పుకయ్యలలో రొయ్యలు పెంచడానికి చెందిన ప్రయోగాత్మక పథకం ఒకటి పూర్తయింది; అక్కడే మరో ప్రాజెక్టు నిర్మాణంలో వుంది. బంగాళాఖాతం కార్యక్రమం కింద - సబ్సిడితోనూ, బ్యాంకు రుణాలలోనూ తీరం వరకు రాగల మర పడవలు ప్రవేశపెట్టే పథకం ప్రభుత్వ పరిశీలనలో వుంది. చేప పిల్లల ఉత్పత్తిని అధికం చెయ్యడానికీ, బెస్తవారి సహకార సంఘాలను ప్రోత్సహించడం ద్వారా దళారీలను తొలగించడానికీ ప్రయత్నాలు జరుగుతున్నాయి. బెస్తవారి సంక్షేమం కోసం 'మత్స్యోదయ' కార్యక్రమాన్ని చేపట్టాలని ప్రభుత్వం సంకల్పించింది. ఈ కార్యక్రమం క్రింద-బెస్తవారికి ఇళ్ళు, మంచినీటి సరఫరా, విద్యుచ్ఛక్తి, విద్య, వైద్యం, శిక్షణ, చేపపిల్లల సరఫరా, వలలూ మొదలయిన సౌకర్యాలన్నీ లభిస్తాయి. 1985-86 బడ్జెట్‌లో మత్స్య పరిశ్రమాభివృద్ధికి చెందిన పథకాల కోసం 6 కోట్ల 51 లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది.

## అడవులు

అటవీ రంగంలో - సాంఘిక అటవీ పథకాలను ముమ్మరంగా అమలు పర్చడం జరుగుతుంది, కేంద్ర సహాయ పథకాల ద్వారానూ సి. ఐ. డి. ఎ. ద్వారా విదేశీ సహాయంతోనూ ఈ కార్యక్రమాలు అమలు జరుగుతాయి.

1985-86 సంవత్సరములో వివిధ సాంఘిక అటవీ పథకాల కింద-నిరుపయోగంగా పడివున్న 18 వేల హెక్టార్ల భూమిలో ఆ ప్రాంతానికి అనువైన చెట్లను పెంచడం జరుగుతుంది. ప్రజలకు, ముఖ్యంగా రైతులు తమ భూముల్లో నాటుకునేందుకుగాను వారికి పంపిణీ చెయ్యడం కోసం 1.600 లక్షల మొక్కలు పెంచడం జరుగుతున్నది. ఇది గాక, అటవీశాఖ, అడవుల అభివృద్ధి సంస్థ, 7,400 హెక్టార్ల భూమిలో టేకు, వెదురు, యూకలిప్టస్ వంటి వ్యాపార ప్రయోజనం గల చెట్లు పెంచాలని సంకల్పించాయి.

1985-86లో అటవీ రంగానికి మొత్తం 12 కోట్ల 5 లక్షల రూపాయలు కేటాయించాలని సంకల్పించడం జరిగింది.

గత సంవత్సరం కంటే దాదాపు రెట్టింపుగా వున్న ఈ సంవత్సరపు సాంఘిక అటవీ కార్యక్రమ లక్ష్యాలు నెరవేర్చడానికి వీలుగా కేటాయింపు పెంచడము జరిగింది.

## గ్రా మీ ణా భి వృ ద్ధి

అతి విస్తృతమైన గ్రామీణాభివృద్ధి రంగములో - కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ఐ.ఆర్.డి.పి., డి.పి.ఎ.పి., ఎన్.ఆర్.ఇ.పి. వంటి కార్యక్రమాలు, గ్రామీణ మహిళలు, బాలల సంక్షేమ కార్యక్రమాలు, వ్యవసాయోత్పత్తి పెంచడానికి వీలుగా చిన్న సన్నకారు రైతుల సహాయ కార్యక్రమాలు అమలుపర్చడానికవసరమైన ఏర్పాట్లు చేశాయి. కేంద్ర ప్రభుత్వ సహాయాన్ని పూర్తిగా వినియోగించుకోడానికి వీలుగా-దానితో సరిసమానమైన రాష్ట్ర వాటాగా 1985-86 బడ్జెట్‌లో 50 కోట్ల 40 లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది. బావులు త్రవ్విన చోట నీరు పడని సందర్భాలలో నష్టపరిహారంగా ఇవ్వడానికిగాను - రెండు కోట్ల రూపాయలు కేటాయించాము.

## తుఫాను షెల్టర్లు - ప్రమాద జాగ్రత్తలు

ఈ కార్యక్రమాలకుగాను 1985-86 సంవత్సరానికి 2 కోట్ల 16 లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది. ఇందులో కోటి 81 లక్షల రూపాయలు తుఫాను షెల్టర్ల నిర్మాణానికి వినియోగిస్తారు మిగతా 35 లక్షల రూపాయలు - పోలీసు స్టేషన్లలో వైర్‌లెస్ కమ్యూనికేషన్ల ఏర్పాటు, ఔత్సాహిక రేడియో సర్వీసులు, బెయిలీ బ్రిడ్జిలు. పడవల కొనుగోలు, కీలక ప్రాంతాల్లో వైద్య పరికరాల ఏర్పాట్లు మొదలయిన వాటికి ఖర్చు చెయ్యడం జరుగుతుంది.

## సే ద్య పు నీ రు

సేద్యపు నీటి రంగంలో- వెనుక బడిన ప్రాంతాలకూ అనావృష్టి పీడిత ప్రాంతాలకూ ముఖ్యంగా రాయలసీమ, తెలంగాణా ప్రాంతాలకూ కోస్తాజిల్లాల్లోని ఎగువ ప్రాంతా

లకూ ఉపయోగపడగల ప్రాజెక్టులు త్వరగా పూర్తి చెయ్యడానికి ప్రాధాన్యం యిస్తున్నాం. ఇంతే కాకుండా, ప్రధాన నదీ జలాలను సంపూర్ణంగానూ సమగ్రంగానూ వినియోగించుకోడానికి వీలు కలిగించే ప్రధాన ప్రాజెక్టుల విషయంలో కూడా ఇతోధికమైన కృషి జరపాలని సంకల్పించాం. ఈ లక్ష్యసాధన కోసం- తెలుగు గంగ; శ్రీశైలం కుడి గట్టుకాలువ; శ్రీశైలం ఎడమ గట్టుకాలువ; శ్రీరామసాగర్ ప్రాజెక్టుకింద కాకతీయ కాలువ విస్తరణ, మొదలయిన పథకాలకు తగు విధంగా కేటాయింపులు జరిగాయి. పోలవరం మొదలగు ప్రాజెక్టులకు సంబంధించి కూడా పరిశీలనలు జరుగుతున్నాయి. ఇంతకు ముందే చేపట్టిన భారీ, మధ్యతరహా, చిన్నతరహా సేద్యపునీటి ప్రాజెక్టులన్నీ త్వరగా పూర్తిచేసి, సత్వర ఫలితాలు సాధించే సంకల్పంతో-చిన్నతరహా పథకాలతో కూడా కలిపి 1985-86 సంవత్సరంలో సేద్యపు నీటిరంగానికి మొత్తం 289 కోట్ల 27 లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది. 1984-85 లో ఈ రంగానికి 261 కోట్ల 40 లక్షల రూపాయలు మాత్రమే కేటాయించాం.

తెలుగు గంగ ప్రాజెక్టు కోసం 1984-85 సంవత్సరంలో 60 కోట్ల రూపాయలు కేటాయించగా, 1985-86 లో ఇందుకోసం 75 కోట్ల రూపాయలు కేటాస్తున్నాం. పోచంపాడు ప్రధాన ఆనకట్ట నిర్మాణం పూర్తయింది; దిగువ మానేరు ఆనకట్ట నిర్మాణం పూర్తి కావస్తోంది. కాకతీయ కాలువ తవ్వకం 234 కిలో మీటర్ల వరకూ పూర్తయింది. సరస్వతీ కాలువ తవ్వకం పూర్తి కావస్తోంది. ఈ ప్రాజెక్టు కోసం 1985-86 సంవత్సరంలో 40 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది.

శ్రీశైలం కుడి గట్టు కాలువ కోసం 1984-85 లో 5 కోట్ల రూపాయలు కేటాయించగా, 1985-86 లో 20 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. నల్గొండ జిల్లాలోని అనావృష్టి పీడిత ప్రాంతాల్లో 3 లక్షల ఎకరాలకు సేద్యపు నీరు సరఫరా చెయ్యగలిగే విధంగా శ్రీశైలం ఎడమ గట్టు కాలువ పథకాన్ని రూపొందించడం జరిగింది. ప్రధాన కాలువ తవ్వకం సాగుతోంది. ఇందుకోసం 1984-85 లో 3 కోట్ల 50 లక్షల రూపాయలు కేటాయించగా, 1985-86 సంవత్సరంలో 15 కోట్ల రూపాయలు కేటాయిస్తున్నాం.

ఏలేరు రిజర్వాయరు ప్రాజెక్టు కోసం 10 కోట్ల 50 లక్షల రూపాయలు కేటాయింపు జరిగింది. విశాఖపట్టణం ఉక్కు కర్మాగారానికి నీరు సరఫరా చెయ్యగల ఈ ప్రాజెక్టును సకాలంలో పూర్తి చెయ్యడానికిగ్గాను- కేంద్ర ప్రభుత్వం నుంచి ఋణ సహాయం సంపాదించే ప్రయత్నాలు జరుగుతున్నాయి.

నిర్మాణంలో వున్న మధ్యతరహా సేద్యపు నీటి ప్రాజెక్టులను సాధ్యమైనంత త్వరగా పూర్తిచేసే కృషితోపాటు-వరదరాజస్వామి గుడి; కౌలాస్‌నాలా; బుగ్గవంక ప్రాజె

ష్టులకు కూడా ప్రత్యేక ప్రాధాన్య మివ్వడం జరుగుతోంది. 1985-86 లో మధ్యతరహా సేద్యపు నీటి పథకాల కోసం 20 కోట్ల 51 లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది.

1985-86 బడ్జెట్‌లో-చిన్న తరహా సేద్యపు నీటి పథకాల కోసం 33 కోట్ల 70 లక్షల రూపాయలు కేటాయిస్తున్నాం. గత సంవత్సరంలాగే, ఈ ఏడాది కూడా ఇందులో 15 కోట్ల రూపాయలు, అనావృష్టి పీడిత ప్రాంతాలకోసం ప్రత్యేకిస్తున్నాం. అనావృష్టి పీడిత ప్రాంతాలు, గిరిజన ప్రాంతాల్లో చేపట్టే పథకాల కోసం ఐరోపా ఉమ్మడి ఆర్థిక సంస్థనుంచి 30 కోట్ల రూపాయల రుణం లభిస్తోంది.

సేద్యపు నీటి వినియోగం - ఆయకట్టు అభివృద్ధి

సేద్యపు నీటి వనర్ల ఏర్పాటుకూ, వినియోగానికీ మధ్యగల వ్యత్యాసాన్ని తగ్గించే మా కృషి ఈ ఏడాది కూడా కొనసాగుతుంది. ఆయకట్టు ప్రాంతాల అభివృద్ధి సంస్థ (సిఎడిఎ) జరిపిన కృషి ఫలితంగా 1985 మార్చి నెలాఖరు వరకూ 4.55 లక్షల హెక్టార్ల భూమికి నియమబద్ధమైన కాలువ నీటి సరఫరా ఏర్పాటు జరిగింది. 1.90 లక్షల హెక్టార్ల భూమి వరాబంది విధానం కిందకీ 3.58 లక్షల హెక్టార్ల భూపరిశీలన కిందకీ, 4.71 లక్షల హెక్టార్లు పరిసర ప్రదేశాల సర్వేకిందకీ, వచ్చాయి. 936 కిలో మీటర్ల పొడవుగల ఆయకట్టు రోడ్లు పూర్తయినాయి. నాలుగు ప్రధాన ఆయకట్టు ప్రాంతాల్లోనూ భూమి అభివృద్ధికోసం, రైతులకు దీర్ఘకాలిక రుణాలుగా 28 కోట్ల 60 లక్షల రూపాయలూ అల్పకాలిక రుణాలుగా 125 కోట్ల రూపాయలు లభించాయి, వంశధార ప్రాజెక్టు కింద కూడా ఆయకట్టు అభివృద్ధ కార్యక్రమాలను ముమ్మరంగా అమలు జరపాలని నిర్ణయించడం జరిగింది. ఈ రంగానికి 10 కోట్ల 3 లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది.

విద్యుచ్ఛక్తి

1985-86 సంవత్సరములో విద్యుచ్ఛక్తి రంగానికి మొత్తం 180 కోట్ల 25 లక్షల రూపాయలు కేటాయిస్తున్నాము. ఇందులో ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి మండలి అమలుపర్చే కార్యక్రమాలకు 170 కోట్ల రూపాయలూ శ్రీశైలం జల విద్యుచ్ఛక్తి ప్రాజెక్టుకు 10 కోట్ల రూపాయలూ నూతన విద్యుచ్ఛక్తి వనర్ల కోసము 25 లక్షల రూపాయలూ, కేటాయించడం జరిగింది.

1984-85 సంవత్సరములో - శ్రీశైలం వద్ద 110 మెగావాట్ల శక్తిగల నాలుగో విభాగం, నాగార్జునసాగర్ పంప్‌డ్ స్టోరేజి జల విద్యుత్పథకపు రెండో దశ కింద-వందేసి మెగావాట్ల శక్తిగల మొదటి రెండు విభాగాలూ ప్రారంభించడం ద్వారా అదనంగా 310 మెగావాట్ల ఉత్పాదక శక్తిని సాధించడం జరిగింది. దీంతో కలిపి, 1985 మార్చి 31 వ

తేదీ నాటికి రాష్ట్రంలో మొత్తము విద్యుత్పాదక శక్తి 3,156 మెగావాట్లకు పెరిగింది. 1985-86 సంవత్సరములో మరో 210 మెగావాట్ల ఉత్పాదక శక్తిని పెంచాలని సంకల్పించాము. నాగార్జునసాగర్ పంప్డ్ స్టోరేజి పథకపు రెండోదశ క్రింద 100 మెగావాట్ల శక్తిగల మూడో విభాగాన్ని, శ్రీశైలం జల విద్యుచ్ఛక్తి పథకపు రెండో దశ క్రింద 110 మెగావాట్ల శక్తిగల మొదటి విభాగాన్ని ప్రారంభించడం ద్వారా ఇది సాధ్యమౌతుంది. దీనితో కలిపి, 1986 మార్చి నాటికి-మొత్తము ఉత్పాదకశక్తి 3,366 మెగావాట్లకు పెరుగుతుంది. వోల్టేజి హెచ్చుతగ్గులు లేకుండా చూసేందుకూ, సరఫరా సక్రమంగానూ, నమ్మకముగానూ జరిగేందుకుగాను - విద్యుచ్ఛక్తి పంపిణీ అభివృద్ధికి చెందిన కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపట్టాలని సంకల్పించడం జరిగింది. ఈ పథకాలకు-1984-85లో 25 కోట్ల రూపాయలు కేటాయించగా, ఇప్పుడా కేటాయింపు 32 కోట్ల 26 లక్షల రూపాయలకు పెంచడం జరిగింది. ఈ ఏడాది 800 గ్రామాలకు, 68 వేల నుంచి 78 వేల వరకు వ్యవసాయ పంపు సెట్లకూ విద్యుచ్ఛక్తి సరఫరా చెయ్యాలని సంకల్పించాము.

బలహీన వర్గాల ప్రయోజనం కోసము-1674 హరిజన వాడలకూ 600 గిరిజన గ్రామాలకూ షెడ్యూల్డు కులాల వారికి 5 వేల వ్యవసాయ సర్వీసులకు, షెడ్యూల్డుజాతుల వారికి రెండు వేల వ్యవసాయ, ఇతర సర్వీసులకూ కూడా విద్యుచ్ఛక్తి సరఫరా చెయ్యడానికి ప్రత్యేక కృషి జరుగుతుంది.

## పరిశ్రమలు - ఖనిజాలు

1985-86 సంవత్సరములో ఈ రంగానికి 52 కోట్ల 27 లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది. ఇందులో 17 కోట్ల 62 లక్షల రూపాయలు గ్రామీణ, చిన్న పరిశ్రమలకూ 28 కోట్ల 39 లక్షల రూపాయలు మధ్య తరహా, భారీ పరిశ్రమలకూ, 6 కోట్ల 26 లక్షల రూపాయలు గనులకూ వినియోగించడం జరుగుతుంది. పారిశ్రామిక రంగములో-ప్రయివేటు పెట్టుబడులను సమీకరించి, ప్రోత్సహించి, పెంపొందించే కార్యక్రమాలకూ ప్రభుత్వ రంగములో వున్న పరిశ్రమల్లో నిర్వహణ మెరుగుపరచి, వనర్లు పెంచే కార్యక్రమాలకూ ప్రాధాన్య మివ్వడము జరుగుతోంది. రాష్ట్ర ఆర్థిక సహాయసంస్థ జరిపిన ఉత్తమ కృషి దృష్ట్యా-మధ్యతరహా, చిన్న తరహా పరిశ్రమలన్నిటికీ సకాలంలో తగినంత పెట్టుబడులు సమకూర్చగలిగే విధంగా, ఈ సంస్థకు కేటాయింపు బాగా పెంచడం జరిగింది. ఎలక్ట్రానిక్స్ అభివృద్ధి అన్నది మా పారిశ్రామిక విధానములో ఒక ప్రధానాంశము, అందువల్ల ఈ రంగానికి కూడా తగు నిధులు కేటాయించాం.

చేనేత, జౌళి రంగాల్లో కొన్ని కొత్త పథకాలు అమలు పర్చాలని సంకల్పించాము. ఇవి చేనేత కారులకు శిక్షణ యివ్వడానికి రాష్ట్ర స్థాయిలో ఒక సంస్థ నేర్పాటుచెయ్యటం, డిజైన్లకు సంబంధించిన పరిశోధనా- సేవా సౌకర్యాలు కల్పించడము వంటివి. ప్రాథ

మిక సహకార సంఘాలకు చేయూతనిచ్చే కార్యక్రమాన్ని ఉధృతం చెయ్యాలనీ పూర్తి చెయ్యాలనీ కూడా సంకల్పించాము. చేనేత కారులకు వర్క్-షెడ్లూ వాటితోపాటే ఇళ్ళు నిర్మించే కార్యక్రమాన్ని ఈ ఏడాది మరింత విస్తరించడం జరుగుతుంది.

చేతి కళల రంగములో కూడా-పని వారికి నిరంతరాయంగానూ స్థిరంగానూ ఆదాయం లభించేటట్టు చూడ్డానికీ, వారికి వర్క్-షెడ్లతో పాటు ఇళ్ళు నిర్మించి యివ్వ డానికి సంబంధించిన నూతన పథకాలు ప్రారంభిస్తున్నాము, ఇంతే కాకుండా, మన రాష్ట్రములో గల హస్త కళల్లూ, కళాకారుల అపూర్వ ప్రతిభను చాటే ప్రచార సామాగ్రి తయారు చెయ్యాలని కూడా సంకల్పించాము. ఇక పట్టు పరిశ్రమ విషయ ములో - అనావృష్టి పీడిత ప్రాంతాలూ, గిరిజన ప్రాంతాల్లోని వారికి వ్యవస్థా పరమైన సదుపాయాలు కల్పించడము జరుగుతోంది. ఇందుకు సంబంధించిన కేటాయింపు 1984-85లో కోటి 30 లక్షల రూపాయలుండగా, 1985-86లో 2 కోట్ల 50 లక్షల రూపాయ లకు పెంచడము జరిగింది.

## రవాణా - కమ్యూనికేషన్లు

రవాణా, కమ్యూనికేషన్లకు 1984-85 సంవత్సరంలో 51 కోట్ల 84 లక్షల రూపాయలు కేటాయించగా, 1985-86 లో 60 కోట్ల 74 లక్షల రూపాయలు కేటా యిస్తున్నాం. రాష్ట్రంలో రోడ్డు సౌకర్యాల విషయంలో వున్న లోటు భర్తీచేసే కృషికి ప్రారంభసూచకంగా, రోడ్లకు కేటాయింపు సుమారు 20 శాతం పెంచడం జరిగింది. 596 అదనపు వాహనాలు కొనడానికీ, 1,000 పాత బస్సులు స్థానే కొత్త బస్సులు ప్రవేశపెట్టడానికి వీలుగా - రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు ప్రణాళికలో 40 కోట్ల 52 లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది. చిన్న తరహా రేవులకు కోటి 10 లక్షల రూపాయలు కేటాయిస్తున్నాం. కాకినాడ రేవును ప్రధాన రేవుగా మార్చాలని సంకల్పించి, ఈ విషయంలో కేంద్రప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతున్నాం.

## వినోద పర్యటన

మన చరిత్రమూ, చారిత్రక ప్రాధాన్యం గల కట్టడాలనూ ప్రపంచానికి బహిర్గతం చేసి, వినోద పర్యటన విషయంలో, దేశంలో మన రాష్ట్రం ఒక ప్రధాన కేంద్రంగా రూపొందగలిగే విధంగా - వినోద పర్యటన రంగానికి ప్రత్యేక ప్రాముఖ్యత నిస్తున్నాం. ఈ లక్ష్య సాధనకోసం ప్రణాళికేతర ఖర్చుగా కోటి 54 లక్షల రూపాయలు కేటాయిం చడమే కాకుండా, ప్రణాళికలో భాగంగా - ప్రయాణం; వినోద పర్యటనాభివృద్ధి సంస్థ కార్యక్రమాలకోసం 1984-85లో కేవలం 8 లక్షల రూపాయలున్న కేటాయింపును 1985-86లో 3 కోట్ల రూపాయలకు పెంచడం జరుగుతోంది.

## విద్య

విద్యారంగంలో—సక్రమమైన వాతావరణం; బీద విద్యార్థులకు సౌకర్యాలు; ప్రయోజనకరమైన విద్య; కుల, మత విచక్షణ లేకుండా ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం మొదలయిన కార్యక్రమాలకు ప్రాధాన్యమివ్వడం జరుగుతోంది.

గ్రామీణ ప్రాంతాల్లో వివిధ ఉపాధి పథకాల కింద-పాఠశాల భవనాల నిర్మాణం కోసం బృహత్తరమైన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. దీనికితోడు, కేవలం పట్టణ ప్రాంతాల్లో పాఠశాల భవనాల నిర్మాణంకోసం కోటి 30 లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది.

వ్యాయామ విద్యకు ఇప్పుడెంతో ప్రాధాన్యం లభిస్తోంది. ఫుల్‌టైమ్‌గాని, పార్ట్‌టైమ్‌గాని పనిచేసే ఉపాధ్యాయుల్ని నియమించి, తగు పరికరాలు సమకూర్చి-ప్రతి తరగతికీకూడా వ్యాయామ శిక్షణ తప్పనిసరిగా జరిగేట్టు చూడాలని నిర్ణయించాం. పై తరగతుల్లో యోగవిద్యనుకూడా ప్రవేశపెట్టడం జరుగుతుంది.

ఇక బీద విద్యార్థులకు కల్పించే సౌకర్యాల మాటకొస్తే-ఒకటి, రెండు తరగతులు చదివే పిల్లల్లో ఆకుపచ్చ రేషన్ కార్డులున్నవారి పిల్లలందరికీ రెండు జతల బట్టలూ, పాఠ్యగ్రంథాలూ ఉచితంగా ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం ఆరు కోట్ల రూపాయలు కేటాయించాం.

ఎనిమిదో తరగతి చదివేవారికి ప్రభుత్వం ఇప్పటికే వృత్తి విద్యను ప్రవేశపెట్టింది. ప్రారంభదశలో—ఏడు జిల్లాలలో-105 పాఠశాలల్లో తొమ్మిది రకాల వృత్తుల్లో శిక్షణ యివ్వడం జరుగుతోంది. ఈ ఏడాది ఈ పథకాన్ని మిగతా జిల్లాల్లోని మరో 240 పాఠశాలలకు విస్తరించాలని సంకల్పించాం.

7వ తరగతి, 10వ తరగతి, ఇంటర్మీడియేట్ పబ్లిక్ పరీక్షల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు నగదు బహుమతులిచ్చే ఒక నూతన పథకాన్ని కూడా ప్రభుత్వం ప్రవేశపెట్టింది. వారికి ఇతరత్రా లభించే స్కాలర్‌షిప్పులూ సహాయాలకు అదనంగా ఈ బహుమతులు లభిస్తాయి. ప్రతి జిల్లానుంచి మూడువందలమంది ప్రతిభావంతులయిన విద్యార్థుల్ని ఎంపికచేసి, వారికి సంవత్సరానికి 5 వందలనుంచి వెయ్యి రూపాయలవరకూ బహుమతిగా ఇవ్వడం జరుగుతుంది. తర్వాత పబ్లిక్ పరీక్ష రాసేవరకూ వారికి పారితోషికం లభిస్తూనే వుంటుంది. ప్రారంభంలో 6,900 మంది విద్యార్థులకు పారితోషికాలివ్వడానికి వీలుగా-1985-86 బడ్జెట్‌లో ఇందుకోసం 48 లక్షల రూపాయలు కేటాయించాం.

ప్రతి మండల కేంద్రంలోనూ ఒక ఉన్నత పాఠశాల ప్రారంభించాలని కూడా

ప్రభుత్వం సంకల్పించింది. మండల కేంద్రాల్లో ఇప్పుడు ఎనిమిదో తరగతి లేనిచోట ఈ ఏడాది ఆ తరగతి ప్రారంభించడానికి గాను 50 లక్షల రూపాయలు కేటాయించాం.

## తెలుగు విజ్ఞాన పీఠం

తెలుగు విజ్ఞాన పీఠానికి తుది రూపాన్నివ్వడం జరుగుతోంది. ఇంతకుముందున్న నాటక అకాడమీ; నృత్య అకాడమీ; సాహిత్య అకాడమీవంటి సంస్థలన్నింటినీ ఇప్పుడు విజ్ఞాన పీఠంలో విలీనం చెయ్యడం జరిగింది. దేశంలో తెలుగు ప్రజల పాత్ర గురించి సదవగాహన కలిగించే విధంగా-తెలుగు విజ్ఞాన పీఠం - తెలుగు భాషా, సాహితీ చరిత్రనూ నృత్య, నాటక, సంగీత, శిల్ప, చిత్రకళలవంటి లలిత కళల చరిత్రనూ అధ్యయనం చేస్తుంది. 1985-86 లో తెలుగు విజ్ఞాన పీఠ కార్యకలాపాలకుగాను నాలుగుకోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. ఈ కేటాయింపువల్ల-ఈ పీఠానికి విశ్వవిద్యాలయాల గ్రాంట్ల సంఘపు గుర్తింపు లభించే అర్హతకూడా కలుగుతుంది.

## వైద్యం - ప్రజారోగ్యం

వైద్య, ఆరోగ్య సర్వీసులకు 1984-85లో 17 కోట్ల 63 లక్షల రూపాయలున్న కేటాయింపును 1985-86 లో, 24 కోట్ల 76 లక్షల రూపాయలకు పెంచడం జరిగింది. ప్రజలకు వైద్య, ఆరోగ్య సౌకర్యాలు కల్పించే విషయంలో గ్రామీణ ప్రాంతాలకు ప్రాధాన్యం ఇవ్వాలని ఈ ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకుగాను ప్రతి మండలంలోనూ ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంగాని, డిస్పెన్సరిగాని ప్రారంభించాలని ప్రభుత్వం సంకల్పించింది. ప్రస్తుతం వైద్య సౌకర్యాలులేని 384 మండలాల్లో ఈ విధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలుగాని, డిస్పెన్సరీలుగాని, ప్రారంభించడం జరుగుతుంది. ఇదే విధంగా మూడు సంవత్సరాల్లోగా-ప్రతి మండల కేంద్రంలోనూ ఆయుర్వేదం; యునానీ లేక హోమియో చికిత్సా కేంద్రాలు ప్రారంభించాలనికూడా సంకల్పించాం. ఈ యేడాది ఇలాంటివి 252 డిస్పెన్సరీలు కొత్తగా ప్రారంభించడం జరుగుతుంది.

రాష్ట్రంలో పాఠశాల ఆరోగ్యసేవా కార్యక్రమాలను పటిష్టం చెయ్యాలని కూడా ప్రభుత్వం నిర్ణయించింది. 6-11 సంవత్సరాల మధ్య వయసుగల 60 లక్షల మంది లక్షలమంది బడిపిల్లలకు వైద్య పరీక్షలు జరిపే పథకాన్ని ప్రవేశ పెట్టాలని సంకల్పించాం. ఇందుకు సుమారు 3 కోట్ల రూపాయలు ఖర్చవుతుంది.

గ్రామీణ ఆరోగ్యసేవా కార్యక్రమాల సామర్థ్యం పెంచడానికీ, గ్రామ ప్రాంతాల్లో ఇప్పుడున్న వైద్య, ఆరోగ్య సౌకర్యాలను దశలవారీగా పెంపొందించడానికి గల అవ

కాశాలు పరిశీలించి, ఇందుకొక కార్యాచరణ ప్రణాళిక రూపొందించే నిమిత్తం ఒక రాష్ట్ర స్థాయి పరిశీలక సంఘాన్ని ఏర్పాటు చెయ్యడం జరిగింది.

కనీసావసరాల కార్యక్రమానికి 1985-86 లో 7 కోట్ల రూపాయలు కేటాయిస్తున్నాం. ఈ కార్యక్రమం కింద - రెండువందల ఉపకేంద్రాలకు భవనాలు నిర్మించాలనీ వంద ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ప్రారంభించాలని సంకల్పించడం జరిగింది. దేశంలో - మూత్రపిండాల మార్పిడి సౌకర్యాలుగల అయిదు ఆస్పత్రుల్లోనూ మన ఉస్మానియా ఆస్పత్రి ఒకటని గౌరవనీయులయిన సభ్యులకు సగర్వంగా తెలియపరుస్తున్నాం. ఉస్మానియా ఆస్పత్రిలో మూత్రపిండాల మార్పిడి ఉచితంగా జరుగుతుంది ఈ ఆస్పత్రిలో ఇప్పటికే ఇలాంటి ఆపరేషన్లు 25 కి పైగా జరిగాయి. నిజాం ఆర్థోపెడిక్ ఆస్పత్రిలోని వైద్య నిపుణులు-గుండె వాల్వ్ మార్పిడి; ట్యూమర్ల నిర్మూలన; మొదలయిన ఆపరేషన్లతోపాటు-హృదయ రోగ నివారణకు ఉపకరించే "కరోనరీ ఏంజియోప్లాస్టీ" (Coronary Angio Plasty) అనే అతి సున్నితమైన శస్త్ర చికిత్సనుకూడా విజయవంతంగా నిర్వహించారు.

## గ్రామీణ నీటి సరఫరా - పారిశుధ్యం

1440 గ్రామాల్లో గ్రామీణ నీటి సరఫరా కార్యక్రమాలు నిర్వహించడానిగ్గాను 1985-86 సంవత్సరానికి 17 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. ఈ 17 కోట్ల రూపాయలకు అదనంగా-సత్వర గ్రామీణ నీటి సరఫరా కార్యక్రమం కింద - గ్రామీణ నీటి సరఫరా పథకాలకోసం కేంద్ర ప్రభుత్వమునుంచి మరో 5 కోట్ల రూపాయలు లభించవలసి వుంది.

గ్రామీణ పారిశుధ్య పథకాల్లో భాగంగా - పాకీ పనివారికి ఆర్థికంగా నష్టం కలగకుండా, వారికి విముక్తి కలిగించేందుకూ, మహిళలకు మరుగు కల్పించి, వారి గౌరవాన్ని కాపాడేందుకుగాను-విడిగానూ, ఉమ్మడిగానూ లెట్రిన్లు నిర్మించేందుకై 1983-84 లో "విముక్తి" కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. 1985-86 సంవత్సరంలో - పంచాయతీలుగాని, మహిళా మండలులుగాని, సౌకర్యాల నిర్వహణకు అంగీకరించిన అన్ని ప్రాంతాలకూ ఈ పథకాన్ని విస్తరించాలని సంకల్పించాం.

## పట్టణ ప్రాంతాల్లో విముక్తి కార్యక్రమం

పట్టణ ప్రాంతాల్లోకూడా కొత్త లెట్రిన్లు నిర్మించడానికీ, పాతరకం లెట్రిన్లను నీరుపోసి శుభ్రంచేసే ఫ్లష్ లెట్రిన్లుగా మార్చడానికీ- ఈ కార్యక్రమం అమల్లో వుంది. ఈ కార్యక్రమాన్ని మరింత ఉధృతంగా అమలుపర్చడంకోసం - 1985-86 సంవత్సరానికి 5 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది.

## హైదరాబాద్ పాతనగరం అభివృద్ధి

కులీకుతుబ్‌షా పట్టణాభివృద్ధి సంస్థను ఒక సంఘంగా పునర్వ్యవస్థీకరించడం ద్వారా హైదరాబాద్ పాతనగరం అభివృద్ధికోసం ఒక సమగ్ర కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమం ప్రకారం రోడ్లు; మురుగు కాలవలు; సిటీ కాలేజి ఆవరణలో మినీ స్టేడియం నిర్మాణం; ఆడిటోరియం నిర్మాణం; వైద్యకేంద్రం; పాలిటెక్నిక్ స్థాపన మొదలయిన అనేక పథకాలను సంకల్పించడం జరిగింది. 10 కోట్ల రు॥లు ఖర్చు కాగల పథకాలు చేపట్టడానికి మంజూరు లభించింది. ఈ పథకాలకయ్యే ఖర్చుకుగాను ఈ ఏడాది నాలుగు కోట్ల రు॥లు కేటాయించడం జరిగింది.

## సాంకేతిక విద్య

సాంకేతిక అర్హతలు గల సిబ్బంది కొరత తీర్చడం కోసము - సాంకేతిక విద్యా సౌకర్యాలు విస్తరించాలనీ, పెంపొందించాలనీ సంకల్పించడము జరిగింది. ఈ ఏడాది - చిత్తూరు జిల్లా పలమనేరులోనూ, నిజామాబాద్. కడప పట్టణాలలోనూ, అనంతపురము జిల్లా హిందూపూరులోనూ మహిళల కోసము క్రొత్తగా నాలుగు పాలిటెక్నిక్‌లు ప్రారంభించాలని సంకల్పించాము. ఇంజనీరింగ్‌లో పోస్టు డిప్లొమా కోర్సులుగల మూడు సంస్థలు హైదరాబాద్, విశాఖపట్నం, తిరపతుల్లోనూ, విశాఖపట్నము జిల్లా నర్సీపట్నములో ఒక ప్రభుత్వ పాలిటెక్నిక్‌నూ, హైదరాబాద్ పాత నగరములో కులీకుతుబ్‌షా పట్టణాభివృద్ధి సంస్థ సహకారంతో మరో పాలిటెక్నిక్ కూడా ప్రారంభించాలని సంకల్పించాము. ఇప్పుడున్న సాంకేతిక విద్యా సంస్థల్లో అదనంగా డిప్లొమా కోర్సులు ప్రారంభించాలని కూడా సంకల్పించడం జరిగింది. డిప్లొమా హోల్డర్ల కోసం నాలుగు సంవత్సరాల పార్టుటైమ్ డిగ్రీ కోర్సులూ, ఇంజనీరింగ్, డిప్లొమా హోల్డర్ల కోసం మూడు సంవత్సరముల పగటి పూట డిగ్రీ కోర్సులూ ప్రవేశపెట్టడము జరుగుతుంది.

పాలిటెక్నిక్ సంస్థల్లోనూ ఇతర సాంకేతిక విద్యా సంస్థల్లోనూ, ప్రయోగశాలలు, వర్క్ షాపులను ఆధునికము చేసే ఉద్దేశ్యముతో పాత పరికరాలు, పనికిరాని పరికరాల స్థానే క్రొత్త వాటిని ఏర్పాటు చెయ్యడము కోసము - నాలుగు కోట్ల రూపాయలు కేటాయిస్తున్నాము.

## వృత్తిపని శిక్షణా పథకం

1985-86 పటన్ చెరువులో ఒకటీ, నల్గొండ, విశాఖపట్నాల్లో బాలికల కోసము రెండు పారిశ్రామిక శిక్షణా సంస్థలు నెలకొల్పాలని సంకల్పించడము జరిగింది. వివిధ పారిశ్రామిక శిక్షణా సంస్థల్లో - కంప్యూటరైజేషన్, ఎలక్ట్రానిక్స్ ఇన్‌స్ట్రుమెంటేషన్ మొదలయిన ఆధునిక వృత్తుల్లో శిక్షణ యివ్వడం జరుగుతోంది. జమ్మలమడుగులోని

ఐ.టి.ఐ.లో అదనపు సీట్లు ఏర్పాటు చెయ్యాలని కూడా సంకల్పించడము జరిగింది. విశాఖ పట్టణం ఉక్కు కర్మాగారానికి స్థలసేకరణ చేసినందువల్ల నిర్వాసితులయిన 5 వందల మందికి శిక్షణ యివ్వాలన్న ఉద్దేశ్యం కూడా వుంది.

ఈ పథకాల అమలు కోసం 1984-85 సంవత్సరములో 64 లక్షల 35 వేల రూపాయలు కేటాయించగా 1985-86లో 92 లక్షల 50 వేల రు॥లు కేటాయించడము జరిగింది. ఇందుకు అదనంగా - ప్రభుత్వము పారిశ్రామిక శిక్షణా సంస్థలో పాత పరికరాల స్థానే ఆధునిక పరికరాల ఏర్పాటు కోసం 2 కోట్ల 10 లక్షల రూపాయలు ప్రత్యేకంగా కేటాయించడము జరిగింది.

## షెడ్యూల్డు కులాల సంక్షేమం

షెడ్యూల్డు కులాలవారి పురోభివృద్ధికి ప్రభుత్వము అత్యంత ప్రాధాన్యము యిస్తోంది. షెడ్యూల్డు కులాలవారి సమగ్ర సాంఘిక, ఆర్థిక అభివృద్ధి కోసము షెడ్యూల్డు కులాల ప్రత్యేక ప్రణాళికను సమర్థవంతముగా అమలుపర్చడము జరుగుతోంది. ప్రభుత్వ కార్యకలాపాలకు చెందిన ప్రతి రంగములోను ఈ ప్రత్యేక ప్రణాళిక అమలు జరుగుతుంది. ఇందుకు తగిన కేటాయింపులు జరిగేట్టు చూడ్డానికీ, ఈ కార్యక్రమాల అమలును పరిశీలించడానికీ, సమీక్షించడానికి కూడా తగు ఏర్పాట్లు జరిగాయి. షెడ్యూల్డు కులాలవారి ఆర్థికాభివృద్ధి కార్యక్రమాల అమలులో ప్రధాన పాత్ర వహించడానికి ఉద్దేశించిన షెడ్యూల్డు కులాల సహకార ఆర్థిక సంస్థకు ప్రభుత్వము తగినంతగా పెట్టుబడులు సమకూరుస్తోంది. ఈ సంస్థకు వాటా మూలధనంగా 1985-86 బడ్జెట్‌లో 7 కోట్ల 14 లక్షల రూపాయలు కేటాయిస్తున్నాం. షెడ్యూల్డుకులాల ఆర్థికాభివృద్ధి కోసము కేంద్రము నుంచి లభించే ప్రత్యేక సహాయం కూడా ఫలవంతముగా ఉపయోగించడము, అవసర ప్రాతిపదిక గల కార్యక్రమాలు అమలు పర్చడమూ జరిగింది. ఈ ప్రత్యేక సహాయాన్ని 1985-86 సంవత్సరములో అధికం చెయ్యవలసిందిగా కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చెయ్యడము కూడా జరిగింది.

వేర్వేరు ప్రణాళికా పథకాల ద్వారా షెడ్యూల్డు కులాలు; షెడ్యూల్డు జాతులవారి అభివృద్ధికి కృషి జరపడమే కాకుండా- సాంఘిక అశక్తతనూ వివక్షతలనూ తొలగించాలనీ, వారిపై జరిగే అత్యాచారాలను అరికట్టడానికి గట్టి చర్యలు తీసుకోవాలని కూడా రాష్ట్ర ప్రభుత్వానికి తెలుసు. షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డుజాతుల వారికి పూర్తి రక్షణ కల్పించవలసిందనీ వారిపై జరిగే అత్యాచారాలను అరికట్టడానికి కఠిన చర్యలు తీసుకోవలసిందనీ జిల్లా కలెక్టర్లకూ ఇతర సంస్థలకూ వివరంగా ఆదేశాలివ్వడం జరిగింది. అత్యాచారాలకు గురయినవారి సహాయానికి, పునరావాసానికీ ఒక సమగ్ర పథకాన్ని రూపొందించి, దాన్ని అమలు పర్చడం కూడా జరుగుతోంది. షెడ్యూల్డు కులాలవారి

ప్రత్యేక ప్రణాళికా కోసం-రాష్ట్ర ప్రణాళికలో భాగంగా, 1985-86 సంవత్సరానికిగాను 129 కోట్ల 28 లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది. వివిధ ఆర్థికాభివృద్ధి పథకాల ద్వారా సుమారు రెండు లక్షల షెడ్యూల్డు కులాల కుటుంబాల పేదరికాన్ని తొలగించాలని కూడా సంకల్పించడం జరిగింది.

షెడ్యూల్డు కులాలవారి పిల్లలకు మంచి చదువు చెప్పించే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ప్రతి జిల్లాలోనూ బాలురకొకటి బాలికలకొకటి చొప్పున రెసిడెన్షియల్ పాఠశాలలు నెలకొల్పింది. ఒక్కొక్క పాఠశాలలో రెండు వందల మంది విద్యార్థులకు ప్రవేశము లభిస్తుంది. అన్ని జిల్లాలోనూ ఈ పాఠశాలలు నడుస్తున్నాయి; అయితే-భవనాలు; ఇతర సౌకర్యాలూ కల్పించే కార్యక్రమాలు యింకా అమలు జరుగుతున్నాయి. ఇందుకోసం- 1985-86 సంవత్సరానికి 11 కోట్ల 50 లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది.

మెట్రిక్‌లోపు చదివే షెడ్యూల్డు కులాల విద్యార్థుల కోసం ప్రస్తుతం రాష్ట్రంలో 1,929 సాంఘిక సంక్షేమ హాస్టళ్ళున్నాయి. వీటిలో మొత్తం 2 లక్షల 10 వేల మంది విద్యార్థులుంటున్నారు. 1985-86 సంవత్సరములో ఈ హాస్టళ్ళ నిర్వాహణలు మెరుగు పరిచి, పరిపాలనా సౌలభ్యం కోసం వీటిని విభజించాలని సంకల్పించడము జరిగింది. ఇంతే కాకుండా, ఒక్కొక్కటీ వందేసి మందికి వసతి కల్పించగల 66 కొత్త హాస్టళ్ళు ప్రారంభించాలని కూడా సంకల్పించడము జరిగింది. 828 హాస్టల్ భవనాలు మంజూరయినాయి; ఇవి వివిధ నిర్మాణ దశల్లో వున్నాయి. ఇప్పుడున్న హాస్టళ్ళకు అదనపు భవనాలు నిర్మించటముతోపాటు కొత్త భవనాలు నిరికించడానికీ, ముఖ్యంగా బాలికల హాస్టళ్ళకు అదనపు సౌకర్యాలు కల్పించడానికిగాను ఒక కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది.

ఇందు కోసము 1985-86 సంవత్సరానికి 6 కోట్ల 50 లక్షల రూపాయలు కేటాయిస్తున్నాము.

బలహీనవర్గాలకు ఇళ్ళస్థలాలు

షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు జాతుల వారితోసహా బలహీన వర్గాల వారికందరికీ ఇళ్ళస్థలాలు యివ్వడం కోసము భూమి సేకరించడమన్నది రాష్ట్ర ప్రభుత్వము చేపట్టిన ప్రధాన కార్యక్రమాల్లో ఒకటి. 1985-86 సంవత్సరములో ఇందుకోసం 12 కోట్ల 50 లక్షల రూపాయలు కేటాయించి, సుమారు 1,25,000 కుటుంబాలకు ఇళ్ళస్థలాలు కేటాయించాలని సంకల్పించాము.

బలహీన వర్గాల గృహనిర్మాణ కార్యక్రమం

బలహీనవర్గాలకోసము ప్రభుత్వము చేపట్టిన గృహనిర్మాణ కార్యక్రమము ఈ ఏడాది మరింత గణనీయమైన ప్రగతిని సాధించింది, బీద ప్రజలకు పక్కాయిళ్ళు కట్టివ్వ

లని, 1983 లో ప్రభుత్వము విధాన పరమైన నిర్ణయము తీసుకున్న సంగతి గౌరవనీయు లయిన సభ్యులకు గుర్తుండే వుంటుంది.

గత రెండేళ్ళలోనూ, అంటే 1983-84; 1984-85 సంవత్సరాల్లో 1.80,000కి పైగా యిళ్ళు పూర్తయినాయి. సుమారు మరో 90,000 ఇళ్ళు నిర్మాణంలో వున్నాయి. 1985-86 సంవత్సరానికి గాను 1,40,000 ఇళ్ళు నిర్మించే కార్యక్రమాన్ని ఆమోదించడం జరిగింది. ఈ కార్యక్రమం ఈ మధ్యనే ప్రారంభమైంది కూడా. బలహీనవర్గాల గృహనిర్మాణ కార్యక్రమము కోసం ఈ బడ్జెట్‌లో 40 కోట్ల రూపాయయి కేటాయించాం.

బలహీనవర్గాలకు ఇళ్ళ స్థలాలు కేటాయించడంలోనూ, ఇళ్ళు కట్టివ్వడంలోనూ కూడా, మన రాష్ట్రం, దేశంలోని మిగతా అన్ని రాష్ట్రాలకంటే చాలా ముందువుందని, ఈ సందర్భంలో నేను మనవి చేస్తున్నాను.

సాంఘిక సంక్షేమ పింఛన్లు

60 సంవత్సరాలు అంతకుమించిన వయసుగల, భూమిలేని వ్యవసాయ కార్మికులకు పింఛన్లిచ్చే పథకాన్ని 1984 నవంబర్ ఒకటో తేదీన ప్రభుత్వం ప్రారంభించిన సంగతి గౌరవనీయులయిన సభ్యులకు తెలుసు. అతి స్వల్పకాలంలోనే ఈ పథకం రాష్ట్రమంతటా అమలు జరిగిందని తెలియపర్చడానికి సంతోషిస్తున్నాను. 1984-85 సంవత్సరంలోనే సుమారు 5 లక్షలమంది వ్యవసాయ కార్మికులకు ఈ పథకాన్ని వర్తింప జెయ్యడానికి కృషిచేశాము. ఈ పథకానికిగాను 1985-86 లో, ప్రణాళికేతరముగా 18 కోట్ల రు॥లు ప్రణాళికలో భాగంగా 3 కోట్ల రు॥లు కేటాయించడం జరిగింది. వితంతువులకు పింఛన్లిచ్చే పథకంకూడా అమలు జరుగుతోంది. ఇందుకోసం 2 కోట్ల 94 లక్షల రు॥లు కేటాయించాం.

వ్యవసాయ కార్మికులకు పింఛన్లు ఇవ్వడమే కాకుండా; ప్రస్తుతం అమల్లోవున్న వృద్ధాప్య పింఛన్ల పథకాన్ని సుమారు 8 కోట్ల రు॥ల ఖర్చుతో కొనసాగిస్తున్నాం.

వెనుకబడిన తరగతుల సంక్షేమము

వెనుకబడిన తరగతుల సంక్షేమంకోసం 1985-86 సంవత్సరములో 17 కోట్ల 70 లక్షల రు॥ల కేటాయించడం జరిగింది. 6 కోట్ల 19 లక్షల రు॥ల ఖర్చుతో వెనుకబడిన తరగతుల విద్యార్థులకోసం 50 ప్రభుత్వ హాస్టళ్ళు ప్రారంభించాలనీ 57 బాలుర హాస్టల్ భవనాలూ 58 బాలికల హాస్టల్ భవనాలూ నిర్మించాలని సంకల్పించాం. ఏడో తరగతి, పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ఫీజు తిరిగి చెల్లించడానికి 22 లక్షల రు॥లు ఖర్చవుతుంది. హాస్టళ్ళలో పడకకు 50 రు॥ల చొప్పున మొత్తం 80 లక్షల రూపాయల

ఖర్చుతో పడక సామగ్రి ఏర్పాటు చెయ్యాలనీ, ఒక్కొక్కటి 50 వేల రూ॥ల ఖర్చుతో 110 దోభీఘాట్‌లు నిర్మించాలనీ కూడా సంకల్పించడము జరిగింది.

### షెడ్యూల్డు జాతుల సంక్షేమం

1985-86 సంవత్సరముతో గిరిజన సంక్షేమ కార్యక్రమాలకోసము 14 కోట్ల రూ॥లు కేటాయించడం జరిగింది. ఇందులో 8 కోట్ల 9 లక్షల రూ॥లు విద్యా పథకాలకూ, 4 కోట్ల 21 లక్షల రూ॥లు ఆర్థిక పురోభివృద్ధి పథకాలకూ, కోటి 70 లక్షల రూ॥లు మిగతా అభివృద్ధి పథకాలకూ ఖర్చు పెట్టాలని సంకల్పించాము. విద్యా సంస్థల భవనాలు నిర్మయించడానికిగాను 6 కోట్ల 95 లక్షల రూ॥లు కేటాయించడం జరిగింది. ఇది 1984-85 లో ఇందుకోసం ఖర్చుచేసిన దానికంటే అరురెట్లు ఎక్కువ.

16 వందల మందికి పైగా గిరిజన బాలలను సమీపంలోగల మంచి పాఠశాలల్లో చేర్పించేందుగ్గాను ఒక నూతన పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. సుమారు 25,600 మంది విద్యార్థులకు ప్రీ-మెట్రిక్ స్కాలర్ షిప్పులు లభిస్తాయి. ఇప్పుడున్న హాస్టళ్ళలోనూ, ఆశ్రమ పాఠశాలల్లోనూ నాలుగు వేల సీట్లు పెంచాలనికూడా సంకల్పించడము జరిగింది. ఆర్థిక పురోభివృద్ధి పథకాల కింద-ఒక్కొక్క కుటుంబమూ 10 వేల రూపాయల వరకు ఖర్చు కాగల కార్యక్రమాలు చేపట్టడానికి వీలుగా, కుటుంబానికి రెండువేల రూ॥ల చొప్పున మార్జిన్ మనీ లభిస్తుంది.

కుటుంబానికి 10 వేల రూ॥ల వరకూ సహాయమందించడము ద్వారా, 1985-86 లో 47 వేలకు పైగా కుటుంబాలకు దారిద్ర్య విముక్తి కలిగించాలని సంకల్పించడము జరిగింది.

గిరిజనులకోసము ప్రత్యేక కాఫీ తోటల సహకార అభివృద్ధి సంస్థను స్థాపించడం ద్వారా, 5 వేల ఎకరాల్లో కాఫీతోటలు పెంచడము జరుగుతుంది. 1984-85 సంవత్సరములో-ఇంతకు ముందున్న నాలుగు తోటల పెంపకం క్షేత్రాలను-మొక్కల పెంపకం-శిక్షణా కేంద్రాలుగా మార్చడంతోపాటు కొత్తగా అయిదు శిక్షణా కేంద్రాలు ప్రారంభించడము జరిగింది. 1985-86 లో **PODU: RIEGP: ITDA** కార్యక్రమాల కింద చేపట్టిన అనేక తోటల పెంపకము పథకాలకు అనుగుణముగా ఈ కేంద్రాలను పటిష్టము చెయ్యాలని సంకల్పించాము. 1985-86 ఇప్పుడున్న పట్టు పరిశ్రమకుచెందిన విత్తనక్షేత్రాలూ, పెంపకము విభాగాలూ, సాంకేతిక సేవా కేంద్రాలు మొదలయిన వాటిలో అవసరమయిన సిబ్బందిని నియమించి వాటిని పటిష్టము చెయ్యడం జరుగుతోంది.

### మహిళా, శిశు సంక్షేమం

మహిళలు, బాలల సంక్షేమం కోసము ఈ ప్రభుత్వము చేపట్టిన కార్యక్రమాల

గురించి గౌరవనీయులయిన సభ్యులకు తెలుసు. వ్యవసాయ కార్మిక మహిళల్లో గర్భిణు లకు ప్రసూతి అలవెన్సు యివ్వడము, ప్రతి జిల్లాలోను మహిళల కోసము శిక్షణ-ఉత్పత్తి విభాగాలు నెలకొల్పడము, శాఖను పునర్వ్యవస్థీకరించడము, దాన్ని మండల వ్యవస్థతో సమైక్య పరచడము మొదలయిన చర్యల ద్వారా ఈ ఏడాది ఈ కార్యక్రమాలను మరింత ముమ్మరం చెయ్యడము జరుగుతుంది. ఇందుకోసము 1985-86లో 5 కోట్ల 8 లక్షల రు॥లు కేటాయిస్తున్నాము. ఇది గత సంవత్సరపు కేటాయింపు కంటే రెట్టింపుకి పైగా ఎక్కువ.

రాష్ట్రములోని బీద మహిళలు, బాలల కడగళ్ళు తీర్చే ఉద్దేశ్యముతో గర్భిణు లయిన వ్యవసాయ కార్మిక మహిళలకు – ప్రసవానికి ముందు, ప్రసవించిన తర్వాత ఒక మాసం పాటూ ప్రసూతి భత్యము ఇవ్వాలని ప్రభుత్వము సంకల్పించింది. ఈ పథకము ప్రకారము - 79 ఐ.సి.డి.ఎస్. పథకాల కిందకి వచ్చే వ్యవసాయ కార్మిక మహిళలకు నిండు గర్భం ధరించిన తరువాత మూడు మాసాల పాటు నెలకు 20 రు॥లు చొప్పునా ఐ.సి.డి.ఎస్. పథకాల కిందికి రాని బ్లాకుల్లో నెలకి 40 రు॥లు చొప్పునా ఈ సహాయము లభిస్తుంది. మొదటి రెండు ప్రసవాలకు మాత్రమే ఈ సహాయము లభిస్తుంది. ఇందు కోసము 1985-86 సంవత్సరానికి 2 కోట్ల రు॥లు కేటాయించడము జరిగింది.

రాతి పనులు, సేద్యపు నీటి నిర్మాణ పనులు, పొలం పనులూ మొదలయినవి జరిగే చోట్ల అక్కడ పనిచేసే మహిళల పిల్లలు కనీసము 25 మంది గనుక వున్నట్టయితే వారి సంరక్షణ కోసము 16 సంచార కేంద్రాలు ప్రారంభించాలన్నది కూడా ప్రభుత్వము చేపట్ట దలచిన మరో ప్రధాన పథకము. ఈ కేంద్రాల్లో పిల్లలకుపోషకాహారము ఇవ్వడము, ప్రీ-బేసిక్ విద్య నేర్పడము, వారికి తగు రక్షణ కల్పించడము జరుగుతుంది.

డిప్లొమా ఇన్ కమర్షియల్ ప్రాక్టీస్; సేల్స్-కమ్-మార్కెటింగ్ మేనేజర్ కోర్సు; డిప్లొమా ఇన్ ఫార్మసీ, ఫుడ్ టెక్నిషియన్ కోర్సు, ఎలక్ట్రానిక్ టైప్‌రైటింగ్, ప్రింటింగ్ డైయింగ్, డ్రెస్ మేకింగ్, రిసెప్షనిస్టు కోర్సు, టైప్ రైటింగ్, షార్టు హ్యాండు మొద లయిన కోర్సులకు సంబంధించిన సౌకర్యాలు విస్తరించాలని సంకల్పించాము. బాలల సదనాలూ, కాలేజియేట్ హోమ్‌లూ, సర్వీస్ హోములూ మొదలయిన సంస్థలలో వుండే వారికి ఈ కోర్సుల విషయములో ప్రాధాన్యము లభిస్తుంది.

ప్రతి జిల్లాలోనూ కూడా మహిళల కోసము ప్రత్యేకముగా-ఒక శిక్షణ-ఉత్పత్తి కేంద్రాన్ని నెలకొల్పడము జరుగుతుంది. ఇందుకు సంబంధించిన సన్నాహ కార్యక్రమా లకు గాను 50 లక్షల రు॥లు కేటాయించడము జరిగింది.

1985-86 సంవత్సరములో అన్ని జిల్లాల్లోనూ కూడా 46 మహిళా శిశుసంరక్షణ

కేంద్రాలు ప్రారంభించాలని సంకల్పించడము జరిగింది. ఈ కేంద్రాల్లో-పిల్లలకు ప్రీ-స్కూల్ విద్య నేర్పడము; ఆర్థికముగా వెనకబడిన వర్గాలకు చెంది, పనుల కోసము వెళ్ళే మహిళల పిల్లలకు సంరక్షణ కల్పించడము జరుగుతుంది; మహిళలకు పోషకాహారం; ఆరోగ్యము, శిశు సంరక్షణ, చేతి పనులు మొదలైన వాటిలో శిక్షణా సౌకర్యాలు లభిస్తాయి.

## వికలాంగుల సంక్షేమం

వికలాంగుల సంక్షేమము కోసము ఈ ఏడాది అనేక కొత్త పథకాలు ప్రారంభించాలని సంకల్పించడము జరిగింది. వికలాంగుల కోసము అదనపు హాస్టళ్ళు, సదనాలూ ప్రారంభించడము జరుగుతుంది. విద్యార్థులకు స్కాలర్ షిప్పులివ్వడము, పాఠ్యగ్రంథాలూ, నోట్ పుస్తకాలూ సరఫరా చెయ్యటము, న్యాయశాస్త్ర పట్టభద్రులూ, రీసెర్చి స్కాలర్లకు ప్రత్యేక సహాయము చెయ్యడము. ఆర్థిక సహాయ పథకాలు ప్రారంభించడమూ జరుగుతుంది. వికలాంగులకు అవసరమయిన రకరకాల పరికరాలు సరఫరా చెయ్యడానికీ, విద్యా పరికరాలు సమకూర్చడానికీ, వారి ప్రావీణ్యాన్ని పెంచడానికీ వృత్తి పరమైన సలహాలివ్వడానికీ సంబంధించి, ఆంధ్రప్రదేశ్ వికలాంగుల సహకార సంస్థ అనేక పథకాలను చేపడుతోంది. అంధుల కోసము బ్రెయిలీ లిపిలో పుస్తకాలు ముద్రించడానికిగాను-రాష్ట్రములో ప్రప్రథమముగా ఒక బ్రెయిలీ ప్రెస్ నెలకొల్పడము జరుగుతోంది. ఈ పథకాలు అమలు పర్చడానికీగాను 1985-85 సంవత్సరానికి 2 కోట్ల రు॥లు కేటాయించడము జరిగింది.

## ఖైదీల సంక్షేమం

1985-86 సంవత్సరపు ప్రణాళికలో - ఖైదీల సంక్షేమము కోసము 61 లక్షల 50 వేల రు॥లు కేటాయించడం జరిగింది.

ఖైదీలకు విద్యావకాశాలు మెరుగుపర్చడానికీ, ముఖ్యంగా వృత్తి విద్యలునేర్పి; జైల్లో వుండగా వారికి సంపాదనావకాశాలు కల్పించడానికీ కొన్ని పథకాలు ప్రవేశపెట్టడం జరిగింది, ఇంతేకాకుండా, దీర్ఘకాలం జైలు శిక్ష ననుభవించే వారి కుటుంబాల గురించి శ్రద్ధ తీసుకోడానికూడా తగు పథకాలు రూపొందించడం జరుగుతోంది. 1985-86 లో, వరంగల్లు సెంట్రల్ జైల్లో ఒక ప్రింటింగ్ ప్రెస్ నెలకొల్పాలని కూడా సంకల్పించడం జరిగింది.

## ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంతాల అభివృద్ధి సంస్థ

సముద్ర తీర ప్రాంతాల్లో భూమి వినియోగానికి, ఆ ప్రాంతాలు; అక్కడ నివ

సించే బలహీన వర్గాల అభివృద్ధికి సంబంధించి ఒక సమగ్ర విధానాన్ని అనుసరించే విషయంలో సలహా యిచ్చేందుగ్గాను ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ తీరప్రాంతాల అభివృద్ధి సంస్థను ఏర్పాటు చేసింది.

ఈ ప్రాంతాలకు సంబంధించి వివిధ రంగాలలో జరిగే కార్యక్రమాలను సమన్వయ పరచి, ఎంచుకుని అమలు పర్చడానికి వీలుగా సమగ్ర, వైజ్ఞానికాభివృద్ధికి అవసరమైన విధానాన్ని ఈ సంస్థ రూపొందిస్తుంది.

## మండలాలు

ప్రజాస్వామ్యమంటే ప్రజలచే నడపబడే ప్రభుత్వము; ప్రజల కోసము నడిచే ప్రభుత్వం అన్నమాట. ప్రభుత్వము ఆమోదించే పథకాలన్నీ ప్రజల అభివృద్ధికీ సంక్షేమానికీ ఉద్దేశించినవే. అదే విధముగా ప్రభుత్వము చేపట్టే కార్యాక్రమాలన్నింటిలోను ప్రజలుకూడా పాల్గొనవలసి వుంటుంది. ఈ లక్ష్యాల సాధనకోసం-సాంఘిక రంగంలోనూ ఆర్థిక రంగంలోనూకూడా ప్రభుత్వపాలనా యంత్రాంగాన్నీ, కార్యకలాపాలనూ ప్రజలకు మరింత చేరువ చెయ్యవలసిన అవసరము వుంది. ఈ లక్ష్యాలను దృష్టిలో వుంచుకునే, మండల వ్యవస్థ నేర్పాటు చెయ్యడము జరిగింది. ఈ మండలాలకు అనుగుణముగా-అనేక శాఖల్లో అనేక మార్పులు జరుగుతున్నాయి, సిబ్బంది నియామకానికీ, గ్రేడ్ల సర్దుబాటుకూ సంబంధించి ఎక్కువగా మార్పులు జరుగుతున్నాయి. మండలాల కోసం-పశుపోషణ, విద్య; వైద్యం; భారతీయ వైద్యం: మార్కెటింగ్, మహిళా సంక్షేమం; మొదలయిన రంగాల్లో ఆయా ప్రణాళికల్లో భాగముగా-కేటాయింపులు జరిగాయి. ఇంతే గాకుండా, ఉపాధికల్పనా పథకాల నిధులతో మండలాల భవనాలు నిర్మించాలని కూడా సంకల్పించడము జరిగింది. ఇది గాక, అవసరమైన చోట్ల భవనాల నిర్మాణం కోసం విడిగా 10 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. ఫర్నిచర్; అద్దెలు; స్టేషనరీ; గజెట్ ప్రకటనల ముద్రణ మొదలయిన ఖర్చుల కోసం 1985-86 బడ్జెట్‌లో ప్రణాళికేతరంగా మరో 10 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. ప్రస్తుతం పోలీసు స్టేషన్లులేని మండల కేంద్రాల్లో పోలీసు స్టేషన్లు నెలకొల్పడానికిగాను - మరో 5 కోట్ల 24 లక్షల రూపాయలు కేటాయించాం.

## ప్రజా పంపిణీ విధానం

పేద ప్రజలకు కిలో రెండు రూపాయల చొప్పున బియ్యం సరఫరా చేస్తున్న మన ప్రజా పంపిణీ విధానము ఇప్పుడు సువ్యవస్థీకృతంగా వుందని తెలియ జెయ్యడానికి సంతోషిస్తున్నాను. 1984-85 లో భారత ఆహార సంస్థవారూ, రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ వారూ కలిసి-మున్నెన్నడూ లేనంత ఎక్కువగా-26.04 లక్షల టన్నుల ధాన్యం సేక

రించారు. రాష్ట్రంలో 27,221 గ్రామాల్లో 32,698 చౌక ధరల దుకాణాల ద్వారా బియ్యం పంపిణీ జరుగుతోంది. పౌరసరఫరాల శాఖకు చెందిన విజిలెన్స్ విభాగం ద్వారా నల్లబజారు వ్యాపారం; అక్రమ నిల్వలు; దొంగ రవాణా; లెవీ చెల్లించవలసినంత చెల్లించక పోవడం మొదలయిన అక్రమాలను అరికట్టడం జరుగుతోంది. చౌకధరల దుకాణాలు కేవలం బియ్యమే కాకుండా గోధుమ; గోధుమ ఉత్పత్తులు; పంచదార; వంటనూనె; పప్పులు; జొన్న; కిరోసిన్ మొదలైనవి కూడా ప్రజలకు పంపిణీ చేస్తున్నాయి. బ్లేడ్లు; సబ్బులు; సైకిల్ టైర్లు; ట్యూబులు, బ్యాటరీసెల్స్; కొన్నిరకాల బట్టలూ కూడా ప్రజలకు మిల్లు ధరలకు సరఫరా చెయ్యడానికిగాను వివిధ ఉత్పాదక సంస్థల వారితో సంప్రదింపులు జరుగుతున్నాయి.

## అనావృష్టి

1984-85 సంవత్సరంలో వర్షాలు పడక పోవటంతో ఆంధ్రప్రదేశ్ అంతటా తీవ్రమైన అనావృష్టి పరిస్థితులు ఏర్పడినాయి. 23 జిల్లాలకు, 22 జిల్లాలను అనావృష్టి పీడిత ప్రాంతాలుగా ప్రకటించి సహాయ కార్యక్రమాలు అమలు పర్చడం జరిగింది. సహాయ చర్యలకు మొత్తం 416 కోట్ల 58 లక్షల రూపాయలు అవసరమని అంచనా వెయ్యగా-కేంద్ర ప్రభుత్వం 54 కోట్ల 42 లక్షల రూపాయల గరిష్ఠ పరిమితి సూచించింది. ఇందులో 7 కోట్ల 84 లక్షల రూ॥లు రుణంగా కేటాయించారు. సహాయ చర్యల కోసం-రాష్ట్ర ప్రభుత్వం 1984-85 లో మొత్తం 56 కోట్ల 74 లక్షల రూ॥లు ఖర్చు పెట్టింది.

అనావృష్టి పరిస్థితుల తీవ్రత 1985 జూన్ వరకూ కొనసాగటంతో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం 1985-86 సంవత్సరంలోకూడా సహాయ చర్యలను మరింత ఉధృతముగా అమలు పర్చింది. రాష్ట్ర ప్రభుత్వం పదే పదే విజ్ఞప్తులు చేసిన మీదట, కేంద్ర ప్రభుత్వము 1985-86 లో సహాయ చర్యలకయ్యే ఖర్చులకు 30 కోట్ల 80 లక్షల రూ॥లు పరిమితిని సూచించింది. సహాయ కార్యక్రమాలు నిర్వహించే వివిధ శాఖలకు-ఈ డబ్బంతా విడుదల చెయ్యటం జరిగింది. పనులు జరుగుతున్నాయి.

## తుఫాను

1984 నవంబరులో వచ్చిన తుఫానువల్ల నెల్లూరు, చిత్తూరు జిల్లాలకు అపారమైన నష్టము జరిగింది, సహాయ చర్యలకూ, పునరావాస కార్యక్రమాలకూ, మరమ్మత్తు, పునరుద్ధరణ పనులకూ 124 కోట్ల 86 లక్షల రూ॥లు అవసరమని అంచనావెయ్యగా కేంద్ర ప్రభుత్వం 37 కోట్ల 80 లక్షల రూ॥ల పరిమితి నిర్దేశించింది, అయితే ఈ కార్యక్రమాల కోసము రాష్ట్ర ప్రభుత్వము 1984-85, 1985-86 సంవత్సరాల్లో మొత్తము 42 కోట్ల 80 లక్షల రూపాయలు విడుదల చేసింది.

## స్వచ్ఛమైన పాలన

స్వచ్ఛమయిన పరిపాలన జరుపుతామని ఈ ప్రభుత్వము ప్రజలకు వాగ్దానము చేసింది. ఈ లక్ష్యసాధనకోసము-అవినీతి నిరోధక శాఖను పటిష్టం చెయ్యటముతోపాటు, 1983 నవంబరు ఒకటో తేదీన లోకాయుక్త, ఉప లోకాయుక్త వ్యవస్థలను ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఇటీవల 'విజిలెన్స్-ఎన్‌ఫోర్స్‌మెంట్' శాఖ అనే పేరుతో ఒక క్రొత్త శాఖను ఏర్పాటు చెయ్యటమూ, ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన రాష్ట్ర నిఘా సలహా మండలి నేర్పాటు చెయ్యడమూ జరిగింది.

## ఉద్యోగుల సంక్షేమం

ప్రభుత్వ విధానాలనూ చట్టాలనూ నిజాయితీతో విశ్వాసంతో అమలు పర్చుతూ, తద్వారా ప్రజలకు సేవచెయ్యడమే ప్రధాన బాధ్యతగాగల ఉద్యోగుల సంక్షేమము గురించి తగు శ్రద్ధవహించవలసిన అవసరముందన్న సంగతి ప్రభుత్వానికి బాగా తెలుసు. ఇందు కనుగుణముగానే కేంద్ర ప్రభుత్వము తన ఉద్యోగులకు కరువు భత్యం పెంచినప్పుడల్లా, రాష్ట్ర ప్రభుత్వముకూడా తన ఉద్యోగులకు కరువు భత్యం పెంచుతోంది.

ఇంతే గాకుండా-ఉద్యోగుల వేతనాల స్కేళ్ళలోగల అవకతవకలు సవరించ డానికీ, వేతనాల స్కేళ్ళను పునర్ వర్గీకరించడానికిగల అవకాశాన్ని పరిశీలించడానికీ, ప్రస్తుతమువున్న కరువుభత్యం ఎంతవరకు మూలవేతనంతో కలపడానికి అవకాశం వుందో పరిశీలించడానికీ, క్రొత్త వేతన స్కేళ్ళు రూపొందించడానికిగాను-ప్రభుత్వం ఒక ఉన్నత అధికారితో వేతన సవరణ సంఘాన్ని నియమించింది. వేతన సవరణ సంఘం నివేదిక అందేలోగా-410-625 స్కేల్‌లోగాని అంతకు తక్కువ స్కేలులోగాని వున్నవారికి నెలకు 35 రూపాయల చొప్పునా, అంతకంటే పై స్కేలులోవున్న వారికి నెలకు 75 రూపాయల చొప్పునా 1985 ఫిబ్రవరి నుంచి ప్రభుత్వం, ఉద్యోగులకు తాత్కాలిక సహాయం మంజూరు చేసింది. ఇందుకోసం 1985-86 బడ్జెట్‌లో 22 కోట్ల 81 లక్షల రూపాయలు కేటాయిస్తున్నాము.

ఇంతేగాకుండా-పంచాయతీ రాజ్ సంస్థల్లో పనిచేసే ఉపాధ్యాయులకు వారి పిల్లల విద్యకయ్యే ఖర్చులు తిరిగి ఇవ్వటం, ఇంటి నిర్మాణానికి రుణం; సెలవు బదులు డబ్బు తీసుకోవటం; ఎల్. టి. సి. మొదలయిన అనేక రాయితీలు విస్తరించడం జరిగింది. ఇందుకోసం 1985-86 బడ్జెట్‌లో 18 కోట్ల 43 లక్షల రు॥లు కేటాయిస్తున్నాం.

## వార్షిక ప్రణాళిక

1984-85 సంవత్సరానికిగాను, తెలుగుగంగ ప్రాజెక్టు కేటాయింపు కాకుండా-988 కోట్ల 11 లక్షల రూపాయల ప్రణాళికను ప్రణాళికా సంఘం ఆమోదించింది. తెలుగు

గంగ ప్రాజెక్టుకు కేటాయించిన 60 కోట్ల రూ॥లతో కలిపి, 1984-85 వార్షిక ప్రణాళిక కోసం 978 కోట్ల 31 లక్షల రూ॥లు కేటాయించడం జరిగింది. అయితే, ఆ తర్వాత మారిన పరిస్థితుల దృష్ట్యా 1984-85 వార్షిక ప్రణాళికా పెట్టుబడిని 1,021 కోట్ల 39 లక్షల రూ॥లకు పెంచటం జరిగింది. ఇందులో వివిధ శాఖలు పెట్టిన అసలు ఖర్చు 923 కోట్ల 2 లక్షల రూ॥లుగా తేలింది. ప్రణాళికా సంఘం సూచించిన మేరకు పెట్టుబడి తగ్గించడానికి, ప్రభుత్వ వనరులను దృష్టిలో వుంచుకుని ఈ విధంగా ఖర్చు తగ్గించడము జరిగింది.

ఏడవ ప్రణాళికకు 7,500 కోట్ల రూపాయల ముసాయిదానూ, 1985 - 86 సంవత్సరానికి 1,170 కోట్ల రూపాయల ప్రణాళికనూ రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికా సంఘానికి సమర్పించింది. క్రొత్త ఢిల్లీలో 28-1-1985 తేదీన జరిగిన సమావేశాల్లో-ప్రణాళికా సంఘము ఏర్పాటు చేసిన వర్కింగ్ గ్రూపులు ఈ ప్రతిపాదనల గురించి చర్చించాయి. ప్రణాళికా సంఘము ఉపాధ్యక్షుడికీ ముఖ్యమంత్రికీ మధ్య చర్చలు జరిగి ప్రణాళికా ఖరారయ్యేలోగా వోట్-ఆన్-అకౌంట్ బడ్జెటులో 1985-86 వార్షిక ప్రణాళికకు 1,044 కోట్ల రూ॥ల పెట్టుబడిని కేటాయించడము జరిగింది. ఆ తర్వాత 1985 ఏప్రిల్ 18 వ తేదీన ఢిల్లీలో-ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడికీ ముఖ్యమంత్రికీ మధ్య చర్చలు జరిగాయి. ఈ వార్షిక ప్రణాళికకుగల వనరులను తెలుగుగంగ ప్రాజెక్టుకోసం తమిళనాడు ఇచ్చేదికాక 810 కోట్ల రూ॥లుగా ప్రణాళికా సంఘం ఈ చర్చల్లో అంచనా వేసింది.

అయితే-వనరుల సమీకరణకు ఇటీవల జరుగుతున్న కృషినీ, జాతీయాభివృద్ధి సమితి చర్చలవల్ల లభించగల అవకాశాలనూ దృష్టిలో వుంచుకొని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు 1,044 కోట్ల రూపాయల పెట్టుబడిగల ప్రణాళికలు రూపొందించింది. ప్రభుత్వ కార్య క్రమాల గురించి విన్నవిధంగా-వనరులు, అవసరాల దృష్ట్యా ఈ ప్రణాళికను సముచితమైన రీతిలోనే రూపొందించినట్లు గౌరవనీయులయిన సభ్యులు అంగీకరించగలరని విశ్వ సిస్తున్నాను.

## 1983-84 సంవత్సరపు ఎకౌంట్లు

1983-84 సంవత్సరానికి 35 కోట్ల 10 లక్షల రూపాయలు రెవిన్యూ మిగులు వుండగలదని అంచనా వెయ్యగా, వాస్తవానికి ఆ సంవత్సరములో 88 కోట్ల 57 లక్షల రూపాయల లోటు తేలింది. రిజర్వ్ బ్యాంక్ నుంచి తీసుకున్న 59 కోట్ల 81 లక్షల రూపాయల తాత్కాలిక ఋణం జమలోకి తీసుకుంటే - ఆ సంవత్సరము 16 కోట్ల రూపాయలు లోటుతో ముగిసింది. 1983-84 సంవత్సరంలో 73 కోట్ల 21 లక్షల రూపాయలు లోటు వుండగలదని అంచనా వెయ్యగా; రిజర్వ్ బ్యాంక్ నుండి తీసుకున్న

తాత్కాలిక ఋణాన్ని పరిగణనలోకి తీసుకుంటే ఆ సంవత్సరం వాస్తవానికి 75 కోట్ల 81 లక్షల రూపాయలు లోటుతో ముగిసింది.

### 1984-85 సంవత్సరపు సవరించిన అంచనాలు

1984-85 వ సంవత్సరంలో 67 కోట్ల 65 లక్షల రూపాయల మిగులు వుండ గలదని మొదట్లో అంచనా వెయ్యగా-సవరించిన అంచనాల ప్రకారము 133 కోట్ల 14 లక్షల రూపాయలు రెవెన్యూ లోటు తేలింది. 1984-85 వ సంవత్సరానికి అంచనావేసిన లోటు తీర్చడానికి గాను- కేంద్ర ప్రభుత్వం నుంచి 314 కోట్ల 65 లక్షల రూపాయల మధ్యకాలిక రుణ సహాయము లభించగలదని భావించిన దృష్ట్యా- ఆ సంవత్సరము కోటి 3 లక్షల రూపాయలు మిగులుతో ముగియగలదని ఆశించడం జరిగింది.

### 1985-86 బడ్జెట్ అంచనాలు

కేంద్ర ప్రభుత్వం నుంచి లభించ గలదని ఆశించిన మధ్యకాలిక రుణ సహాయం, 1984-85 సంవత్సరంలో అందక పోవటం చేత-కోటీ 3 లక్షల రూపాయలు మిగులుతో ప్రారంభమౌతుందనుకున్న 1985-86 సంవత్సరం, 231 కోట్ల 79 లక్షల రూపాయల లోటుతో ప్రారంభమైంది. వోట్ - ఆన్-అకౌంట్ బడ్జెట్ సమర్పించిన దరిమిలా - రాబడి వైపున - అదనపు వనర్ల సమీకరణం కోసం తగు చర్యలు తీసుకోవడం; కేంద్ర ప్రభుత్వం మధ్యకాలిక రుణ సహాయం ప్రకటించడం; రాష్ట్ర ప్రణాళికకు అదనపు కేంద్రసహాయం, మొదలగునవి; ఖర్చుల విషయంలో - ఉద్యోగులకు తాత్కాలిక సహాయం మంజూరు చెయ్యటం; చెరుకుకు రాష్ట్రం మద్దతు ధర ప్రకటించటం; పంచాయితీరాజ్ సంస్థల ఉపాధ్యాయులకు కొన్ని రాయితీ లివ్వటము, మండలాల ఏర్పాటు మొదలయిన ఎన్నో పరిమాణాలు జరిగాయి. ఈ పరిణామాలన్నిటి ఫలితంగా-వోట్-ఆన్-అకౌంట్ బడ్జెట్‌లో 149 కోట్ల 17 లక్షల రూపాయలుగా అంచనా వేసిన రెవెన్యూ లోటు 65 కోట్ల 50 లక్షల రూ॥లకు తగ్గింది. వోట్-ఆన్-అకౌంట్ బడ్జెట్‌లో 1985-86 సంవత్సరం 257 కోట్ల 74 రూపాయల లోటుతో ముగుస్తుందని అంచనా వెయ్యగా, ఇప్పుడీ లోటు 119 కోట్ల 31 లక్షల రూ॥లుగా అంచనా వెయ్యటం జరిగింది. అయితే కేంద్ర పన్నుల రాబడిలో రాష్ట్రాలకు రావలసిన వాటాలు; రాష్ట్ర ప్రణాళికలకు కేంద్ర సహాయం మొదలయిన విషయాలకు చెందిన సమస్యలు ప్రస్తుత సంవత్సరంలోనే పరిష్కారం కాగలవు గనక, ఈ లోటు వుండక పోవచ్చుననే ఆశిస్తున్నాం. అనేక నిపుణుల సంఘాలు సూచించిన ప్రకారం "కన్‌సైన్‌మెంట్" (Consignment) పన్ను ప్రవేశ పెట్టవలసిందనీ, పదేళ్ళకు పైగా నాలుగు శాతం వద్దనే వుండిపోయిన కేంద్ర అమ్మకం పన్ను రేటును పెంచవలసిందనీ మా ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని గట్టిగా కోరుతూవుంది. ఇంతేకాకుండా, కాలక్రమేణా

మార్కెట్ ఋణాలలో (Market borrowing) రాష్ట్ర ప్రభుత్వాల వాటాలు బాగా తగ్గించి కేంద్రప్రభుత్వ వాటా పెంచడం జరిగింది.

ఈ పరిస్థితిని పూర్తిగా మార్చి, ఈ విషయంలో రాష్ట్రాలన్నిటికీ, ముఖ్యంగా మన రాష్ట్రానికి న్యాయమైన వాటా యివ్వాల్సిన అవసరం వుంది. మారిన పరిస్థితులకు అనుగుణంగా - ఏ రాష్ట్రానికెంత కేంద్ర సహాయం ఇవ్వాలీ అన్న విషయాన్ని జాతీయాభివృద్ధి సమితి ఇంకా పరిశీలించవలసి వుంది. మిగతా అనేక రాష్ట్రాలతోపాటు మన రాష్ట్రంకూడా కేంద్రాన్ని కోరుతున్న ఈ న్యాయమైన కోరికలనూ, విజ్ఞప్తులనూ - జాతీయాభివృద్ధి సమితి తదుపరి సమావేశంలో - చర్చించగలరనీ, ఈ సమస్యలకు హేతుబద్ధమయిన, సమంజసమైన పరిష్కారం లభించగలదనీ మేము ఆశిస్తున్నాం. ఈ చర్యల ఫలితంగా మన రాష్ట్రానికి ఏమాత్రం వనర్లు లభించగలవన్నది అంచనా వెయ్యడం ఈ దశలో సాధ్యం కాకపోయినా, ఈ సంవత్సరం లోటుతో ముగియదని భావించడం మాత్రం న్యాయమే.

అధ్యక్ష మహాశయా, ఇంతటితో నా యీ ప్రసంగాన్ని ముగించి, సభవారి ఆమోదం కోసం బడ్జెటును సమర్పిస్తున్నాను.

Mr. Speaker :- Now, the House stands adjourned till 8-30 a. m. on 19th August 1985.

1-50 p.m. (The House then adjourned to meet again at 8-30 a.m., on monday, the 19th August 1985).